ప్రస్తుతము వెలువడనున్న గ్రంథములు:

శతకమంజరి (భక్తిసంపుటము)

వృషాధిప, సర్వేశ్వర, దేవకీనందన, నారాయణ, దాశ
రామతారక, రంగశాయి, రఘువీర, కాళహస్తి, రామచంద్ర శతకము
పది యైదు గలవు. ఒక్కొక్క శతకమునకు విపులమగు పీఠిక
పాఠభేదములునుగలవు. (ఈశతకములు విడిగను దొరకును.) ౧-౮-౦

బసవపురాణము (ద్విపద)

పాల్కురికి సోమనాథుడు. అనేక తాళపత్రమాతృకలను గ
పరిశీలించి కూర్చిన మూలము. పాఠభేదములు సూచింపబడిన
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిన విపులమగు పీఠిక గల
అచ్చు, కాగితములు, సుందరముగ నున్నది. ౨-౮-౦

గాంధిమహాత్ముని అధ్యక్షోపన్యాసము బెల్గాము ౦-౪-౦

కమలాక్షి (విచిత్రకథ) రాయసం వెంకటశివుడు గారు ౦-౯-౦

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పీఠిక

శ్రీ వృషాధిపశతకమును రచియించిన పాలకురికి సోమనాథారాధ్యులు కాకతీయరాజ్యమునందలి పాలకురికియందు జననమొందెను. పాలకురికియందు బుట్టి ద్రవిడాంధ్ర కర్ణాటక దేశములందు సంచారమునుచేసి కలికె మను గ్రామమునను శివసాయుజ్యమును బొందినటులు తెలియుచున్నది. శ్రియాదేవియును విష్ణురామదేవుడును తలిదండ్రులనియును కట్టకూరి పోతిదేవుడు విద్యాగురువనియును కరస్థలము విశ్వేశుడు కవితాగురువనియును బసవపురాణమునందును, బసవేశుడు తండ్రియనియును లింగార్యుడు గురువనియును పండితారాధ్యచరిత్రమునందును సోమనాథుడు తననుగురించి వ్రాసికొనెను. పండితారాధ్యచరిత్రకు కృతిపతియైన సూరనామాత్యుడు "ఆపస్తంబసూత్రుడు, హారితసగోత్రుడు, ముద్దుమఱది, నెచ్చెలికాడు" అనివ్రాసెను. సోమనాథుడు లింగధారిబ్రాహ్మణుడని వీరేశలింగముపంతులుగారు కవులచరిత్రమునందు వ్రాసియుండిరి. బండారు తమ్మయ్యగారు దుందుభి సంవత్సరాదిసంచికయందు సోమనాథుడు జంగముడని నిర్ధారణచేయు నొకవ్యాసమును వ్రాసిరి. అనుభవసారమునందు సోమనాథు డిటులు తన కులగోత్రాదులను వర్ణించుకొనెను:—

కం. భృంగిరిటిగోత్రుడను గురు, లింగతనూజుండ శివకు • లీనుడ, దుర్వ్యా
సంగ వివర్జిత చిత్తుడ, జంగమలింగప్రసాద • సత్ప్రాణుండన్.

"వీరశైవమతస్థు లగు జంగములకును లింగాయతులకును గోత్రాధికారులు- బ్రాహ్మణులకు నారాధ్యబ్రాహ్మణులకువలె - గౌతమ భారద్వాజాది మునీశ్వరులు కాక శివునిముఖమునుండి యుద్భవించిన - వృషనందీశ్వరభృంగి (భృంగిరిటి) వీరస్కందులు అయియున్నారు." అని వ్యాఖ్యానముచేయుచు సోమనాథుడు జంగముడని తమ్మయ్యగారు సమర్థించిరి. ఆరాధ్యబ్రాహ్మణులును ఆరాధనసమయమునందు "ఓం ఓం శ్రీనందిభృంగిరిటి వీరక వీరభద్ర చండేశ్వర ప్రమథముఖ్యమహాగణేభ్యః........ నమోమహద్భ్యః" అని చెప్పుటవలనను భృంగిరిటిగోత్రము జంగమకులనిర్ణయమును జేయజాలదు. అనుభవసారమునందు "వేదోక్తనిరూఢిని బురాణరహస్యనియుక్తిని" రచియింతుననియును పండితారాధ్యచరిత్రమునందు "చతుర్వేదపారగుడను" అనియును వ్రాసెను. సోమనాథభాష్యమునందు "గాయత్రీ మంత్రప్రకరణము"ను జేర్చెను. చతుర్వేదసారసూక్తులను వ్రాసెను. సోమనాథుని గ్రంథములందు గల వేదార్థపరిచయమును సోమనాథుని సంబంధ బాంధవ్యములును బ్రాహ్మణకులసంభవమును దెలుపుచున్నవి. పాలకురికి సోమపతితుడు అను ధూర్తవిప్రుని నిందయే బ్రాహ్మణకులజననమును దెలుపుచున్నది. సోమనాథు డారాధ్యబ్రాహ్మణకులజుడుగ బుట్టినను [illegible] అనుభవసారమును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్రాసిన కాలమునకు బ్రాహ్మణకులగోత్ర మోహమును వదిలి శివభక్తుడై బసవకులమును
గోత్రమును స్వీకరించి ప్రమథగణపరమైన భృంగిరిటగోత్రమును స్వీకరించినటు
పదగియున్నది. వేమనారాధ్యుడు బ్రాహ్మణు డనుటకును ప్రబలనిదర్శనములు
దెలిదేవ వేమనారాధ్యుడు భూసురు డని పండితారాధ్యచరిత్రమునందు వర్ణింపబ
పండితులు చరిత్రాంశముల నిర్ణయమునందు కులాభిమానమును విడిచి సత్యాభిమా
బూని సోమనారాధ్యుని కులగోత్రములను నిర్ణయించుట సమంజసము.

కాలము:—సోమనాథుడు కాకతీయరాజ్యమును 1140-1196
నేలిన మొదటి ప్రతాపరుద్రుని కాలమునం దున్నటులు వీరేశలింగము పంతులు
నిర్ణయించిరి. బసవేశ్వరుడు 1140-68 వీరశైవమత వ్యాపనమును జేసెను. బసవేశ్వరు
పండితారాధ్యుడును సమకాలికులు. పండితారాధ్యుడు 1120-90 వరకును నుండె
కొ. లక్ష్మణరావుగారు శివతత్త్వసారము పీఠికయందు నిర్ణయించిరి. సోమనాథుడు
వేమనారాధ్యుని మనుమని శిష్యుడ నని వ్రాసికొనెను. వేమనారాధ్యుడు పండితార
లకు సమకాలికు డని పండితారాధ్యచరిత్రము తెలుపుచున్నది. బసవేశ్వరుడు 1168
లింగైక్యము నొందెను. పండితారాధ్యుడు బసవేశ్వరుని మరణానంతరము జీవించియుం
1220 లో ఉద్భటకావ్య మను నామాంతరము గల శృంగారసారమును రచియించిన
కవి సోమరాజు సోమనాథుని బ్రస్తుతించెను (కర్ణాటకకవి చరిత ౧ వ భాగ. 270
పండితారాధ్యుడు 1190 వరకు జీవించియుండి సోమనాథుడు 1196 వ సంవత్సర
మునం దుండినటులు నిర్ణయించిన కొంత యసందిగ్ధస్థితి గలుగుచున్నది. పండితార
కాలము పదేండ్లు వెనుకకును సోమనారాధ్యునికాలము కొంచెము ముందునకును
యుచితముగ నున్నది. కాని ఈ నిర్ణయము 1140-1196 వరకు పాలించిన
ప్రతాపరుద్రునికాలమునకు సోమనాథుని కాలమును దూరస్థము చేయును. పండిత
ధ్యుని కాలానంతరము పదియైదేండ్లలోపలనె సోమనాథుడు నివసించి తన గ్రంథ
రచియించినటు లూహింపదగియున్నది. పండితారాధ్యచరిత్రమును బసవపురాణము
యించిన సోమనాథుడు 1170-1200 వరకును నివసించి యుండును. కర్ణాటక వా
పరిశోధనలవలనను నితరమైన యాధారములవలనను యథార్థమైన కాలనిర్ణయ
జేయుట కవకాశము లింకను గలవు.

వ్యక్తిత్వము, గ్రంథములు:—సోమనాథు డొక మహావ్యక్తి యని
గ్రంథములును నితర గ్రంథకర్తల ప్రశంసలును వీరశైవులవర్ణనలును తెలుపుచున్నవి
వేదపారంగుడు. సంస్కృతాంధ్ర కర్ణాటాదిభాషలందు మహాపండితుడు. గానకో
ణుడు. కవిపుంగవుడు. మహాభక్తుడు. వీరశైవశిఖామణి. సోమనాథుని ప్రతిభను వా
థములు విశదముచేయుచున్నవి. బసవపురాణము, పండితారాధ్యచరిత్రము, అనుభవసా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చతుర్వేదసారసూక్తులు, చెన్నమల్లు సీసములు, వృషాధిపశతకము తెనుఁగు గ్రంథములు; సోమనాథభాష్యము, బసవన పంచగద్య, శ్రీరుద్రభాష్యము, నమస్కారగద్యము, అక్షరాంక గద్యము, పంచప్రకారగద్యము, అష్టకము, పంచకము, ఉదాహరణ యుగ్మము, సంస్కృతములు; బసవరగడ, గంగోత్పత్తిరగడ, శ్రీబసవాఢ్యరగడ, సద్గురురగడ, కర్ణాటకములు. సోమనాథున కాంధ్ర కర్ణాటక సంస్కృతభాషలందును, వేదవేదాంతశాస్త్రములందును, మతసంప్రదాయాచారములందును, కళలయందును, శాస్త్రములందును గల యసామాన్యపాండిత్యమును ద్విపద కావ్యము లైన బసవపురాణమును పండితారాధ్యచరిత్రమును భాష్యములును తెలుపుచున్నవి. అనుభవసారము సోమనాథుని శివానందానుభవమును తేటమాటలను దెలుపుచున్నది. ద్విపద కావ్యములపట్ల గల యనాదరణమును వీరశైవమతము పట్ల గల విముఖతయును సోమనాథుని గ్రంథముల ప్రచారమునకు ప్రతిబంధకములుగ నేర్పడినవి. నన్నయకును తిక్కనకును నడుమకాలమునందు వర్ధిల్లి తాను తెనుఁగున ద్విపద కావ్యములను ప్రజాసామాన్యమున కుపయోగకరముగ రచియించి దేశభాషా సాంప్రదాయాచారములను పెన్నిధిగను గ్రంథములందు సేకరించిన సోమనాథుని గ్రంథముల కధికతరమైన ప్రచారమును గలుగజేయుట కాంధ్రభాషాభిమానులు ప్రయత్నింతురు గాత!

వృషాధిపశతకము:—ఆంధ్రవాఙ్మయమునందు శతకవాఙ్మయము మిగుల రసవంతముగ నున్నది భక్తి జ్ఞాన వైరాగ్య నీతి శృంగార హాస్యభావములు శతకములందు పల్లవించుచు శతకములు రసోదయమును గలుగజేయుచుండును. శతకములు ఒకేవిషయమును గాని పలువిషయములను గాని హృదయరంజకముగను వర్ణించుచు ఖండకావ్య స్వరూపమును దాల్చుచున్నవి. ఆంధ్రవాఙ్మయమునం దిపుడు 600 పైన శతకములు నిలిచియున్నవి. శతకములందు భక్తిపరమైన శతకము లధికముగ నున్నవి. శతకగుచ్ఛముగ నున్న శివతత్త్వసారము వృషాధిప శతకమునకు పూర్వకాలపు గ్రంథమైనను ప్రచారమునందున్న శతకములందు వృషాధిపశతకము ప్రాచీనశతకముగ నున్నది. ఈ శతకమునకు బసవశతకము బసవేశశతక మని నామాంతరములు గలవు. ఈ శతకము నిదివరకు శ్రీ వైజయంతీముద్రాక్షరశాల వారు బందరు, నానిళ్ల రామస్వామిశాస్త్రులు అండు సన్సు వారు మద్రాసు, ముద్రించిరి. ప్రాచ్యలిఖిత భాండాగారమునందు వ్రాతప్రతులు గలవు. ఆ ప్రతులను పరిశోధించి పాఠభేదములను జేర్చి ఈప్రతిని ముద్రించితిమి. సోమనాథుడు వృషాధిపశతకమును బసవపురాణానంతరము రచియించి తనకు బసవేశ్వరునిపట్ల గల పరమభక్తిని దెలియజేసెను.

శైలి:—సోమనాథుని ద్విపదకావ్యముల శైలి మహాప్రవాహమువలె బ్రవహించుచు నాంధ్రపద భూయిష్ఠమై భావగర్భితమై పండితపామరులకు సులభగ్రాహ్యమై మనోహరముగ నున్నది. వృషాధిపశతకము శైలి సరళమైనను సంస్కృతపదభూయిష్ఠమై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కఠినముగ నున్నది. అంత్యప్రాసములను ముక్తపదప్రాసములను శబ్దాలంకారము
నీ శతకము తరువాతికవులకు మార్గదర్శకముగ నున్నవిధము నీపద్యములు తెలుపుచు

"ఉద్ధత భక్తవృద్ధ వినుతోత్తమ సిద్ధ పరీత జంగను
శ్రద్ధ సదాత్మశుద్ధ గణరాజిసమృద్ధ విముక్తపాశ స
న్నద్ధ మహాప్రసిద్ధ యగుణత్రయబద్ధ శరణ్యమయ్య భా
స్వద్ధత చిత్ప్రబుద్ధ బసవా...................."

చ. "సురవరపూజ్య పూజ్యగుణ శోభిత శోభితరూప రూప వి
స్ఫురతరశీల శీలగుణపుంగవ పుంగవసత్త్వ సత్త్వసం
వర పరవాద వాద భయవర్జిత పాప విచారచార యీ
శ్వరసమ నీవెరిక్కు......బసవా..............."

సోమనాథుడు తన యష్టభాషాపాండిత్యమును దెలుపుట కీశతకమునందు సం
తమునందును తెనుగునందును ద్రవిడ కర్ణాటక మహారాష్ట్ర భాషలందును మిశ్రము
లందు మణిప్రవాళమునందును బసవస్తుతిని జేసెను. "విరచిత శుద్ధ సాళువ,.....కేళి
సంగమేశ్వర" యను నొక సమాసమననె పద్యమంతయు జేర్చెను. శైలియందు శ
కారములును నంత్యప్రాసములును ముక్తపదప్రాసములు నున్నను నర్థరసస్ఫురణము
జముగ గలుగుచు పద్యములు సరళగతి గలిగి భావములు సులభముగ గ్రాహ్యము
చున్నవి. యతిప్రాసములు విశ్రమమైత్రిని గలిగి శ్రావ్యములై సుస్వరోపేత
ఉన్నవి. శతకమంతయును మకుటమునందు సంబోధనజేసిన బసవేశ్వరుని ప్రభా
వ్యక్తపరచుచు బసవేశ్వరగానమును జేయుచు శబ్దార్థములను బసవమయము చేయుచు

కావ్యార్థము

ఈశతకమునకు మకుటము:—బసవా! బసవా! బసవా! వృషాధీ

హృదయాంతరాళమునుండి త్రిరావృత్తమై వెడలిన బసవసంబోధనము
నాథుని భక్తిరసోన్మాదమును చాటుచున్నది. సోమనాథునిహృదయేశ్వరుడైన బస
గానస్తవములు పంన్రెండవశతాబ్దియందలి యాంధ్రహృదయవేదనమును సుస్ప
చేయుచున్నవి. శ్రీ శంకరాచార్యులు తనప్రజ్ఞాజాలముచే జైన బౌద్ధమతముల
త్రొక్కి వైదికమతమును దాని ప్రాబల్యమును స్థాపించినను నసహ్యమైన
శక్తి తిరిగి తలయెత్తి విజృంభించినది. శంకరుడు ప్రతిపాదించిన "తత్త్వమసి" "
బ్రహ్మాస్మి" "శివోహం" అను పరమార్థతత్త్వములను నిత్యజీవనమునందు సమ
మును జేయుట కాంధ్రహృదయము ప్రయత్నించినది. సిద్ధాంతమునందు ప్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణుడును చండాలుడును శివస్వరూపు లని యాచార్యస్వాములు సిద్ధాంతము చేసినను నాచరణమునందు సంఘజీవనమునందు శివారాధనమునందు భక్తబృందావనమునందు కులగోత్రస్వరూపము లైన భేదావరణములు భేదములను బెంచి వర్తమానకాలము నందువలెనే నిందాసూయలకు దుర్బలమునకు గారణములుగ బరిణమించినవి. ఆచార్య స్వాములవారు ప్రతిపాదించిన "సర్వం ఖల్విదం బ్రహ్మ" యను సిద్ధాంతమున కర్థాపత్తిని గలుగజేయుటకు బసవేశ్వరుడు దలపెట్టెను. బసవేశ్వరుడు మహాభక్తుడు. బ్రాహ్మణకులజుడు. బాల్యమునందే బ్రాహ్మణకర్మలను నిరసించి భక్తి జ్ఞాన సమ్మిళితమైన లింగధారిమత వ్యాపనమునకు బూనుకొనెను. జీవేశ్వరులకు ప్రకృతియందుగల యవ్యవహిత సంబంధము నిత్యానుభవ మయినపుడు పరమార్థసందర్శనము సాధ్యమగును. జంగమజీవనమునందు పరమార్థసందర్శనము గలుగునపు డద్వైతసిద్ధి భక్తులకు గలుగుచున్నది. బసవేశ్వర సిద్ధాంతములను పండితపామర హృదయములందు వ్యాపింపజేయుటకు సోమనాథుడు తన యప్రతిమాన మైన ప్రజ్ఞాపాండిత్యములను వినియోగించి కీర్తికాము డయ్యెను. గురులింగజంగమముల కైక్యమును సోమనాథుడు బోధించి కులగోత్రములను వదలి బసవకులగోత్రములను స్వీకరించెను. లింగధారణము శివభక్తబృందావనమునందు గురులింగజంగమ భేదావరణముల గూలద్రోసి సకలజనులకును శివస్వరూపమును గలుగజేయుచున్నది. వృషాధిపశతకమునందీ పరమార్థమును తత్త్వభావమునను నర్థరూపమునను సోమనాథుడు మనోహరముగ నుపదేశించెను. సోమనాథుడు శివసాయుజ్యమునకు శ్రీ గురుమూర్తి యైన బసవేశ్వరునకువలె జంగమస్వరూపులైన భక్తులకును భృత్యభావమును బూనిన విధమును శతకము దెలుపుచున్నది. లింగాంగులైన కిన్నరయ్యా, మాచయ్యా, బాచిరాజు, బంకిదేవయ్యా, చాడయ్యా, బొప్పయ్యా, బ్రహ్మయ్య మొదలగు భక్తులకు జంగమభక్త బృంద వనమువందు కులగోత్రస్థితి భేదములుపోయి శివభక్తగణ స్థానము లభించినది. జీవేశ్వరులకు విశిష్టాద్వైతమతస్థులు గల్పించిన శాంత దాస్య సఖ్య వాత్సల్య మధురావస్థలను సోమనాథు డీ శతకమునందు పెక్కు స్థలములందు వ్యక్తము చేయుచు సకల జంగమప్రపంచమును నీ సూత్రబద్ధము చేసి శివమయము చేసి పరమార్థమును గనుగొనినవిధము నీ క్రింది పద్యము తెలుపుచున్నది.

ఉ. నాయొడయండ నావిభుడ నాహృదయేశ్వర నామనోరమా
నాయిలువేల్ప నావరద నాగురులింగమ నాదుజంగమా
నాయధినాథ నాపరుడ నన్నుఁ గృపామతిఁ బ్రోవుమయ్యదే
వా యమిబృందవంద్య బసవా! బసవా! బసవా! వృషాధిపా!

గ్రంథవిస్తరభీతిచే నీ విషయము నింతటితో నాపి విషయార్థస్ఫురణమున కనుభవసారము [illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క. ఇంద్రియపరవశు డధముం, డింద్రియనిగ్రహుడు భక్తియెడ మధ్యముడై
యింద్రియజయు డుత్తముడు శి, వేంద్రియసంధాయుకుడు మహేశుడుగాడే.

క. యీశుల మాశుల మనక ని, రాశులమతి వారికొరత లరయక భక్తా
నీకము శివుడని కొలచిన, చేకొనడే వాంఛితార్థసిద్ధి మహాత్మా.

క. అర్థార్థము వ్యవసాయము, అర్థము జంగమహితార్థ మదియును సద్భ
క్త్యర్థము సద్భక్తియు ము, క్త్యర్థం బటుగానవలయు వ్యవసాయు మిలన్.

వృషాధిపశతకము భాషయందును భావములందును భక్తిరసోదయమునందును ఇ
గ్రంథములకు మార్గదర్శకమై సోమనాథారాధ్యుని ప్రతిభను వెల్లడి చేయుచున్న
నీ క్రింది పద్యము విశదముచేయు చున్నది.

ఉ. లింగమయాంతరంగ గురులింగపదాంబుజభృంగ సత్ప్రసా
దాంగ కృపాపరిస్ఫురదపాంగ విముక్తభుజంగ జంగమో
త్తుంగ జితాభిషంగ గతదుష్కృతభంగ మదీయలింగ నీ
వంగడ మేలు మయ్య బసవా! బసవా! బసవా! వృషాధిపా!

పాఠములను సరిచూచిన వ్రాతపుస్తకములు:— ఈ గ్రంథ
అచ్చుకూర్చుటకు ముందు పాఠభేదములను గుర్తించుటకై చెన్నపురిలోని దొరతనపు
ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారము వారి గ్రంథాలయమునందలి గ్రంథముల నుపయో
చుకొన్నారము. ఇందు ప్రదర్శించిన నంబరులు పై భాండాగారమువారి గ్రంథ
నంబరు లని కృతజ్ఞతతో చదువరులకు తెల్పుచున్నారము.

12-9-14 ఇది తాళపత్ర గ్రంథము. సంపూర్ణముగ నున్నది 104 పద్యము
గలవు. వ్రాత తిన్ననిది. కంపేరు చేయుటలో దీనికి 'అ' అని చిహ్నముంచినాము

13-3-15 ఇది కాగితపుప్రతి దీనియందు 108 పద్యములుగలవు. ఇందలి వ్రా
తిన్ననిదే. దీనికి 'ఇ' అను గుర్తుంచినాము.

13-9-18 ఇదియును తాళపత్రముల ప్రతియే. ఇందుగూడ 109 పద్యము
దీనికి 'ఉ' యను గుర్తుంచినారము.

14-14-22 ఇదియును తాళపత్రగ్రంథమే. ఇది చాలప్రాచీనము. దీనికి ఇం
యను గుర్తు నుంచితిమి. ఈ పుస్తకము చివరను ప్రతి విలేఖకులు ఈ విధముగ
లిఖించిన కాలమును పేర్కొన్నారు. క్రోధినామ సం॥ర ఆషాఢ శు ౧౧ జయవా
నాడు వృషాధిపశతకం సంపూర్ణముగా అడ్డిగొలనుపల్లి వ్రాసిన ప్రతిని కాంజీవీరపల్లి
కొనెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పెక్కుభాషల పద్యములకు దాత్పర్యము

(౧౦) ఇది సంస్కృతమున రచించిన స్తుతి. ప్రసిద్ధమైన కీర్తిచేత నిండింపబడిన ముల్లోకములు గలవాడా! మహాపాపముల నణంచు విభవము గల పాదపద్మములు గల వాడా! ప్రకాశించుచున్న వృషభస్వరూపుడా నమస్కారము. అని భావము.

(౧౧) ఆప్తులగు శివగణములం బ్రవేశించిన ఆర్తుల నన్నింటిని హరింపజేయు వాడా! సుఖము నిచ్చు చిరునవ్వుతో కూడిన కటాక్షములు గలవాడా! ప్రకాశవంతము లగు గుణములు గలవాడా! దీనభావముతో నీకు నమస్కారమని ప్రణుతింతునని భావము. ఇదియును సంస్కృతభాషా మయమే.

(౧౨) కల్పింపబడిన లింగజంగమ సుఖములచేత వెలుగొందువాడా! (అనగా లింగ జంగములకు సుఖమును గల్పించి తత్కృపను విలసిల్లువాడా యని భావము) నిర్వికల్ప వికల్ప మార్గములందు ఖ్యాతినొందినవాడా! గుణములకు కల్పవృక్షములాంటివాడా! అని నీకొఱకు గౌరవలీలతో నమస్కరింతునని భావము. ఇదియును సంస్కృతమయమే.

(౧౩) పాపములను బెదరించినవాడా! సంసారతాపమును పోగొట్టినవాడా! భక్తిచే ఊర్జితమైన మనస్సుగలవాడా! సుగుణములనెడి ఉత్తమరత్నములకు పెట్టెలాంటి వాడా అని నిన్ను వర్ణించెదనని భావము! ఈ పద్యముగూడ సంస్కృతభాషామయము.

(౧౪) మన్మథుని చూర్ణముచేసినవాడా! భస్మవిలేపనముచే వెలుగొందువాడా! మనోరథముల నీడేర్చినవాడా! పూర్వజన్మాశ్రితవర్తనమును వీడినవాడా! వర్ణభేదమును నిరసించువాడా! శివాసహితుడా! నీకొఱకు నమస్కారమును చేయుచున్నానని భావము ఈ పద్యము సైతము సంస్కృతభాషామయమే.

(౧౫) భవారణ్యపర్యటనముచే నలసియున్న జనులయొక్క శ్రమలను పోగొట్ట జాలి, సమస్తజగములచేతను ప్రణుతింపబడిన మీ పాదద్వంద్వమును నా హృదయకమలము నందు—"ఓ నా యీశ్వరా దయానిధీ! నిరంతరము సంస్మరించుచున్నా" నని నిన్ను సంస్కృతభాషతో నుతించెదనని భావము

(౧౬) ఇది తమిళపద్యము. నా దైవమా, నాగ(భూషణ)ధరా! దిక్కులేనివారికి దిక్కగువాడా! పెద్దయ్యా! పవిత్రముచేయువాడా! ప్రఖ్యాతుడా! దేవా! ఏండ్రీ! అని అర్థము గలుగునట్లు ద్రవిడభాషతో నుతింతును. అని భావము.

(౧౭) ఇది కర్ణాటకపద్యము. పసివాడైన నన్ను రక్షింపవలసినది. నా అనీతుల నెందును మన్నింపవలసినది. నీ పదాబ్జముల నమస్కరింపగల నీయనుగ్రహమే యిది నీయాత్మయే దిక్కు—అని నిన్ను కర్ణాటకభాషతో నుతింతునని భావము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(౫౮) ఇత్యాది మహారాష్ట్రభాషా ప్రస్తుతి గల పద్యము. దేవోత్తముఁడవ్వ గురుదేవుడవని వృషభేశ్వరుఁడవని నిన్ను చెప్పెదను. నీయొక్క అనుగ్రహము. నన్ను జూచువాఁడవు నీవేగదా యని నుతింతునని భావము.

(౫౯) ఇది సంస్కృతాంధ్ర మిశ్రితమైన భాషలతో చేసిన ప్రస్తుతి ప్ర ప్రవాళ మనగా బవడము. పవడమునం దెట్టులు ఎఱుపు తెలుపు మ రంగులు ఒకదానితో నొకటి కలసి మెలసి ప్రత్యేకవర్ణమువలె సముజ్జ్వలములైయుం అట్లే వివిధభాషలలో గల పదములు ఒక్కఛందమునందు ఎనసి బెనసి యుండు నిట్టి పద్యములకు మణిప్రవాళములు అని ప్రాచీనులు పేరునుంచిరి. "భక్తులయొ హృదయకమలములందు విహరించువాఁడా! నిరంతరమును చేతులనెత్తి దేవరవారి ద్వంద్వమును నమస్కరించుచున్నానని యును, హృదయమునందు ధ్యానము సేయుచు ననియును, నిన్ను పూజించుచున్నాననియును మణిప్రవాళముతో నిన్ను నుతించెదనని భావము. ఇది సంస్కృతాంధ్రభాషలు మిశ్రమము చేసిన పద్యము.

(౬౦) ఈ పద్యమునందు ద్రావిడాంధ్ర సంస్కృతములు మిశ్రము చేయ యున్నవి—అరుణగిరీశ్వరుని (తిరువణ్ణామలేశ్వరుని) యనుగ్రహమును పొందినవాడా! దివ్యవర్ణనలు వినెడి భాగ్యము నాకు లభించినది. కనుక నిన్నొక్కనినే దేవోత్త వని నుతింతును అని తాత్పర్యము.

(౬౧) ఇందు ఆంధ్ర కన్నడ సంస్కృతముల మిశ్రస్తుతి గలదు. దేవా! మీ మున ఈ పాపము చేటికవలె నన్నువదలి పరుగెత్తిపోవా? పరముఁడా నమస్కరిం ఓ న్యాయవిధేయా! నీవేదిక్కు. నీకంటె నొరులను కృతార్థులగువారి నెఱుంగను

(౬౨) వ్యాఘ్రచర్మమును నాగభూషణములును సూర్యచంద్ర నేత్రములును కంఠమును గంగాధరత్వమును కపాలధారణమును గల దేవునికి నీవు సేవకుడవని నుతింతునని భావము. ఇది అచ్చతెలుగున నుతించిన పద్యము.

(౬౩) ఇందు సంస్కృత ద్రవిడ కర్ణాటాంధ్ర మహారాష్ట్రాదిభాషలు అనేక గలవు—ఓ హృదయేశ్వరా! (దేవరవారి) శ్రీ పాదుకను నా మనస్సునకు తెమ్ము పరతరుడవు. పురాణుడవు. ఏమిచేయవలయును? (అనగా ఏమిచేయవలయునో ఆజ్ఞ యర్థము) నన్ను రక్షించు మహావిభూ! నీవు నా తండ్రివి. నా వరుడవు. అని ప్రస్తుతిచేయుదును.

(౬౪) కన్నడ సంస్కృతభాషామిశ్రిత మగున దీ పద్యము. నేను మహో మైన (నీ) పాదద్వంద్వమును అత్యాసక్తితో పాడెదను. మిమ్ముల నర్చించెదను. మరు (మీ) స్తుతిని మోక్షసాధకము లగు సత్కార్యములను విడువను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ ర స్తు

పాలకురికి సోమనాథకవి విరచిత

వృ షా ధి ప శ త క ము

శ్రీ గురులింగమూర్తి [౧] సవిశేషమహోజ్జ్వలకీర్తి సత్క్రియో
ద్యోగకళాప్రపూర్తి యవధూతపునర్భవ [౨] జూర్తి పాలితా
భాగ్యత [3] సంశ్రితార్తకవిపండిత గాయకచక్రవర్తి దే
వా! గతి నీవె మాకు బసవా! బసవా! బసవా! వృషాధిపా. ౧

చ. ప్రమథవిలోల భక్త [౪] పరిపాల ధురంధరశీల సంతతా
స్తమితసమస్తదేహగుణజాల! సుఖప్రదలీల లింగజం
గమమహిమానుపాల గతకాల సమంచితనాదమూల దే
వ మము భరింపుమయ్య బసవా... ౨

ఉ. అప్రతిమప్రతాప సముదంచితనాదకళాకలాప దీ
ప్తప్రమథస్వరూప శివభక్తగణాత్మగతప్రదీప ధూ
తప్రబలేక్షుచాప విగతప్రకటాఖిల [౫] పాప లింగత
త్త్వప్రద నీవె దిక్కు బసవా... 3

జంగమభక్తి

ఉ. భక్తిరసాభిషిక్త భవపాశవితానవిముక్త జంగమా
సక్త దయాభిషిక్త తనుసంగతసౌఖ్యవిరక్త [౬] సంతతో
ద్వ్యక్త గుణానురక్త పరితోషితభక్త శివైక్యయుక్త ప్ర
వ్యక్తమ నీవె దిక్కు బసవా... ౪

---

(1) ౧. అ. ఉ. ఊ. సువిశేషమహోజ్జ్వల. ౨. ఇ. జార్తి. 3. సంశ్రితార్థికవి ఇ. అ ఉ సంశ్రితార్తి. (2) ౪. అ. ఊ. వరపాల. (3) ౫. వావిళ్లప్రతిలో పాద అనియున్నది. ఆప్రతిలో మూడవపద్యము నాల్గవదిగనున్నది. (4) ౬. అ. ఇ. ఊలలో సంగతోద్వ్యక్త అని యున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. శత్రులతాలవిత్ర గుణజైత్ర భవాబ్ధివహిత్ర జంగమ
క్షేత్ర విచిత్రసూత్ర బుధగీతచరిత్ర శిలాదపుత్త్ర స
త్పాత్ర విశుద్ధగాత్ర శివభక్తికళత్ర శరణ్య మయ్య భా
స్వత్త్రిజగత్పవిత్ర బసవా...

ఉ. త్ర్యక్షసదృక్ష సంచితదయాక్ష శివాత్మకదీక్ష సత్ప్రసా
దాక్ష ప్రతాపశిక్షితమహాప్రతిపక్ష మహోక్ష భూరిక
ర్మక్షయదక్ష జంగమసమక్షమ భక్తపరోక్ష లింగత
త్త్వక్షమ నీవె దిక్కు బసవా...

ఉ. అక్షయభక్తిపక్ష బసవాక్షర [౧] సాధకకల్పవృక్ష రు
ద్రాక్షవిభూతివక్ష ఫలితార్థముముక్ష శివప్రయుక్తషా
లాక్ష కృపాసమంచితకటాక్ష శుభాశుభపాశమోక్ష త
త్త్వక్షమ నీవె దిక్కు బసవా...

ఉ. ఆర్యవితానధుర్య భువనాధికశౌర్య యుదాత్తసత్ప్రథా
చార్య యవార్యవీర్య బుధసన్నుతచర్య విశేషభక్తితా
త్పర్య వివేకధుర్య [౨] పరిపాలితతుర్య శరణ్య మయ్య దు
ర్వార్య యనూనధైర్య బసవా...

ఉ. తజ్ఞ జితప్రతిజ్ఞ యుచితప్రమథానుగతజ్ఞ నమ్రదై
వజ్ఞ కళావిధిజ్ఞ [3] బలవచ్ఛివభక్తిమనోజ్ఞ ధూతశా
స్త్రజ్ఞ సునాదపూరితరసజ్ఞ తృణీకృతపంచయజ్ఞ స
ర్వజ్ఞ శరణ్య మయ్య బసవా...

ఉ. క్షీణజనప్రమాణ యసి [౪] కృంత్తకుయంత్రకఘోణ జంగమ
ప్రాణ వినిర్జితప్రసవబాణ సమంచితభక్తియోగసం
త్రాణ కళాప్రవీణ శివధర్మరహస్యధురీణ దత్తని
ర్వాణ శరణ్య మయ్య బసవా...

---

(7) ౧. సాధక. (8) ౨. ఇ. ఉ. పరిపాదిత. (9) 3. ఇ. రతజ్ఞ. (10) ౪. కృత్త.
వత్తర.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. గానరసప్రవీణ గతకాలవితాన సమస్తభక్తస
న్మాన మహాకులీన యసమానచరాచర [౧] రూపభేదసం
ధాన జితాభిమాన తనుధర్మవిహీన మహాప్రధాన దే
వా నను గావుమయ్య బసవా... ౧౧

ఉ. లింగమయాంతరంగ గురులింగపదాంబుజభృంగ సత్ప్రసా
దాంగ కృపాపరిస్ఫురదపాంగ విముక్తభుజంగ జంగమో
త్తుంగ జితాభిషంగ గతదుష్కృతభంగ మదీయలింగ నీ
వంగడ మేఁజు మయ్య బసవా... ౧౨

ఉ. ఉత్తమభక్తివిత్త [౨] భజనోత్సుకచిత్త యుదాత్తచిత్సుఖా
యత్త క్రీయాప్రమత్త నిఖిలాగమవేత్త గుణోపయుక్త స
ద్వృత్త ప్రసాదభోగ సముదీర్ణవిశేషసుఖ ప్రమత్త భా
స్వత్తమ నీవె దిక్కు బసవా... ౧౩

ఉ. దేహజవైరివాహ శివదీపితదేహ సుఖప్రవాహ ని
ర్మోహ వినమ్రసంయమిసమూహ లసద్గుణగేహ సంతతో
త్సాహ నిరీహ జంగమవితానదయావిహితావగాహ ని
ర్వ్యాహమ నీవె దిక్కు బసవా... ౧౪

ఉ. న్యాసఫలానివాస దరహాసముఖప్రతిభాస దత్తకై
లాస విశేషజంగమవిలాస శివైక్యసమాస నిర్జితా
యాస సమస్తభక్త హృదయాంబుజ నిత్యనివాస ధిక్కృత
వ్యాస శరణ్యమయ్య బసవా... ౧౫

ఉ. రాగపరోపభోగ గతరాగ విధూతభవాదిరోగ [3] స
త్త్యాగ మహానురాగ బహిరంతరనిష్ఠితయోగ సత్క్రియో
ద్యోగ యకర్మయోగ శివయోగసమగ్రసుఖాతిభోగ దే
వా గతి నీవె మాకు బసవా... ౧౬

---

(11) ౧. ఇ. ఉ. ఊ. లింగరూప. (18) ౨. భక్తివృత్త అని కూడ పాఠమున్నది.
(16) 3. నిర్యాగ అని కూడ కలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. శీలలతాలవాల ౧ యవశిష్టభవప్రతికూల లాలితో
౨ త్తాల గణానుకూల శివధర్మమతప్రతిపాల నిత్యస
ల్లీల యశోవిశాల చరలింగసుఖోదయకాల జియ్య దే
వా ౩ లలిఁ బ్రోవుమయ్య బసవా...

ఉ. కామితభక్తిభామ గతకామ మహాగణసార్వభౌమ ని
స్సీమయశోభిరామ సవిశేషవిముక్తిలలామ సద్గుణ
స్తోమ శివైక్యధామ సుఖదుఃఖవిరామ ప్రమోదసీమ దే
వా మముఁ గావుమయ్య బసవా...

ఉ. సాధితజన్మబాధ గతసర్వనిషేధ ౪ హతాపరాధ దు
ర్బోధకళావిరోధ పరిపోషితశాంభవబోధ వర్జిత
క్రోధ నిరాకృతాఖిలవిరోధ శివైక్యసుబోధ యీభవ
వ్యాధికి నీవె మందు బసవా...

ఉ. శ్రీవిలసత్పరిభావ ౫ ప్రవిశిష్టపరా ౬ జితకాన్యదైవ స
ద్భావయుతస్వభావ శివతత్త్వవిశిష్టమహానుభావ యం
హోవనదావ పాలితమహోద్ధతశైవవిభుండ వీవ దే
వా వరదానశీల బసవా...

ఉ. ఆద్య ౭ సమర్పితాఖిల పురాతనభక్తగణానువేద్య సం
పాద్యగుణా ౮ నవద్య యనుభావశివాంకితగద్యపద్య ని
ర్భేద్య గణైకవేద్య యురరీకృతవాద్య భవాదిరోగస
ద్వైద్య శరణ్య మయ్య బసవా...

ఉ. నాదకళావినోద యభినందితవేద హృతాపవాద సం
పాదితభక్తివాద ౯ బుధవందితపాద చిరప్రమోద యా
స్వాదితసుప్రసాద యవిషాద శిలాదసుతావిభేద దే
వా దయఁ జూడు మయ్య బసవా...

(17) ౧. అ. ఇ. అనిశిష్ట. ౨. ఆ. ఇ. ఈ. లోల. 3. అ. మది. (19) ౪. న్యగాధ. (20) ౫. ఇ. నశిష్ట, (వ్రత) ౬. జితాన్యభావ, జితాన్యగాథ అని పాఠము. (21) ౭. ఉ. సమర్పితా. సముంచితా అనియు కలదు. ౮. ఉ. సు (22) ౯. బుధభావితపాద అనియును గలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. కాయగుణావిధేయ జితకాయ వినమ్రజగన్నికాయ యా
మ్నాయవచఃప్రమేయ యసమానసమంచితగేయ భక్తిధౌ
రేయ సదానపాయ సుచరిత్రసహాయ జితాంతరాయ దే
వా యొడయండ వీవ బసవా... ౨3

ఉ. స్వీకృతభక్తలోక యవశీకృతకర్కశపాపదూక యూ
రీకృతసద్వివేక యురరీకృతజంగమభక్తిపాక దూ
రీకృతదుష్టపాక యధరీకృతవేదవిరుద్ధబౌద్ధచా
ర్వాక శరణ్య మయ్య బసవా... ౨౪

ఉ. నిత్య యుదాత్తసత్య యతినిశ్చలజంగమభృత్య సజ్జన
స్తుత్య కృపాకటాక్షపరిశోభిత ౧ చైత్య వరిష్ఠభక్తిసం
గత్యభిరామసత్య గురుకార్యపరాయణకృత్య వర్జిత
వ్రాత్య శరణ్య మయ్య బసవా... ౨౫

ఉ. ధన్య మహావదాన్య గతదైన్య విధూతజఘన్య భక్తిచై
తన్య గణైకమాన్య హతదర్పకసైన్య నిరస్తమాతృకా
స్తన్య జితారిఘోరభవజన్య ౨ సుఖప్రదచిత్సుకాత్మభా
వన్య 3 శరణ్య మయ్య బసవా... ౨౬

ఉ. చర్వితశృంగిగర్వ గుణసంపదఖర్వ యపూర్వగీతగాం
ధర్వ దిగంత ౪ పూర్ణసముదాత్తయశఃకృతకర్ణపర్వ యం
తర్వినివిష్టశర్వ విదితస్ఫురణాంచిత ౫ దర్వ కాపుమా
స్వర్విభువన్ద్రమపాద బసవా... ౨౭

ఉ. ఖ్యాతదయాభిజాత విపదంబుధిపోత యజాతతత్త్వవి
జ్ఞాత.వినీత భక్తిపరిణేత మనోరథదాత జంగమ
స్తోత ముముక్షుగీత పరిశోభితనీతిసమేత సద్గుణ
వ్రాత శరణ్యమయ్య బసవా... ౨౮

---

(25) ౧. శైత్య యనియు నున్నది. (26) ౨. శరణ్యము. 3. ఉ. ఉ. వన్య జితానుభావ. (27) ౪. ఉ. పూర్వ. ౫. అ కోటమాపర్వ, ఊ కాప్రమోపర్వ (దర్వ కోటమాపాద పర్వఘనప్రపాద, పర్వఘనప్రమ అనియును పాఠము లున్నవి.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. మారమదాపహార సుకుమారశరీర గణప్రసాదవి
స్తార వృషావతార సముదారవిహార [1] నమద్దయాపరి
ష్కార శుభప్రకార యవికార మహాజగదేకవీర దు
ర్వార శరణ్యమయ్య బసవా...

ఉ. దేశికజన్మదేశ యవిదేశ యనావృతపాశ సంహృత
క్లేశ మహాప్రకాశ కృతకిల్బిషనాశ దయానివేశ నం
దీశనికాశ జంగమసమీహితకారిగుణావకాశ దే
వా శరణంబు నయ్య బసవా...

ఉ. ఉద్ధతభక్తివృద్ధ వినుతోత్తమసిద్ధ పరీతజంగమ
శ్రద్ధ సదాత్మశుద్ధ గుణరాజిసమృద్ధ విముక్తపాశస
న్నద్ధ మహాప్రసిద్ధ యగుణత్రయబద్ధ శరణ్యమయ్య భా
స్వద్ధతచిత్ప్రబుద్ధ బసవా...

ఉ. నందితభక్తబృంద యవినాశసుధాంశుముఖారవింద [2] సా
నంద వినీతకంద కరుణామకరందరసోపలాలిత
స్కంద యుదాత్తభక్తితరుకంద యశోజితకుంద నాకరా
డ్వందిత నీవె దిక్కు బసవా...

ఉ. లౌల్య పరాయణాత్మ [3] గుణలౌల్య [4] యమూల్య సదోపయు
క్తామల్య వినీతికల్య యసమానదయారసకుల్య నిత్యనై
ర్మల్య యమూల్య దుష్టజనమానసశల్య పదాబ్జలబ్ధకై
వల్య శరణ్య మయ్య బసవా...

చ. గురుపదపద్మసద్మ యవికుంఠితజంగమశీలఖేల సు
స్థిరమృదుపాదమోద సముదీర్ణవిశేషమహత్వతత్వ ని
ర్భరభుజశౌర్యధుర్య పరిరంభితభక్తికళత్రగోత్ర మ
ద్వరద శరణ్య మయ్య బసవా...

---

(29) ౧. సముద్దయా. (32) ౨. సానంద విలీయమానకరుణా. (33) 3. అ. గణలౌల్య. ౪. ఉ. ఊ. యమల్య.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. భువనహితార్థతీర్థ భవభూరుహశాతకుఠారధార గౌ
రవసముదాత్తవృత్త యనురాగరసామృతసారపూర శాం
భవమయవేదబోధ శివభక్తహృదబ్జ (౧) వికాసభాస దే
వ వరద కావుమయ్య బసవా... ౩౫

లింగభక్తి

చ. వినుతనవీనగానగుణ విశ్రుతభక్తవిధేయకాయ య
త్యనుపమగణ్యపుణ్య నయనాంచల (౨) దూరభవోపతాప స
ద్వినయవికాసభాస సముదీర్ణశివైక్యసుఖైకపాక దే
వ నను భరింపుమయ్య బసవా... ౩౬

ఉ. అంచితభక్తియుక్త యసహాయవిశృంఖలవీరపూర ని
శ్చంచలశైవభావ శ్రితజంగమపాదకిరీటకూట హృ
త్సంచితతత్త్వసత్త్వ (౩) దురితవ్రజశైలకదంబశంబ ని
ర్వంచక నీవె దిక్కు బసవా... ౩౭

ఉ. నిర్గతధర్మకర్మ యవినీతపునర్భవయంత్రతంత్ర దు
ర్మార్గవిహీనయాన గుణమాన్య మహావృష (౪) సామ్య సౌమ్య ష
డ్వర్గవిరక్తసక్త మదడంబరవర్జితవేషభూష నీ
వర్గము నేజుమయ్య బసవా... ౩౮

చ. సరసవచస్క నిర్మలయశస్క శివైక్యమనస్క భక్తహృ
త్సరసిజగేహ క్షత్తభవదాహ దయాపరివాహ చిత్సుఖో
త్తరనిజశిల్పభక్తపరతల్ప మహావృషకల్ప మన్మనో
వరద శరణ్యమయ్య బసవా... ౩౯

చ. హరసమసాఖ్య యాదివృషభాఖ్య పురాతనముఖ్య తత్త్వవి
త్పరిషదుపాస్య వీతగుణదాస్య త్రిలోకనమస్య తార్కికో
త్కరజయశౌండదీర్ఘభుజదండ మహాగుణమండ మన్మనో
వరద శరణ్యమయ్య బసవా... ౪౦

(35) ౧. నివాస అనియున్నది. (36) ౨. ధూతసమ్మోపతాప...భావసముదీర్ణ విశాలశివైక్యభావ. (37) ౩. ఉ. తత్వసత్వ. (38) ౪. సైన్యధన్య.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. వరగుణదీప్ర భక్తజనవప్ర తృణీకృతవిప్ర తాత్త్వికాం
కురపదపద్మభక్తిరసగుంభ నిరాకృతదంభ సద్గుణ
స్ఫురితవిశిష్ట శాంతిగుణపుష్ట నిరస్తనికృష్ట మన్మనో
వరద శరణ్య మయ్య బసవా...

ఉ. లింగనిరూఢ సంచితవిలీఢ పరాక్రమగాఢ మానసా
[౧]సంగివృషాంక నిర్గళితశంక [౨] నిరస్తకళంక సంతతా
భంగురపుణ్య శీలమణిపణ్య త్రిలోకవరేణ్య దేవ నీ
వంగడ మేఁ జుమయ్య బసవా...

చ. ఉరుతరభాగ్య మన్మహితయోగ్య జగత్త్రియమృగ్యపాపసం
హరణసమర్థ నమ్రచరితార్థ లసద్గుణసార్థ భావభా
స్వరనయసాంద్ర కీర్తిజితచంద్ర వివర్జితతంద్ర మన్మనో
వరద శరణ్య మయ్య బసవా...

చ. విరచితశుద్ధ [౩] సాళవసవీన మృదుస్వరమంద్ర మధ్యతా
రరుచిర దేశిమార్గ మధురస్వరగీత సుధాతరంగిణీ
తరలతరంగజాల సముదంచిత కేళి విలోల సంగమే
శ్వర శరణయ్య నాకు బసవా...

చ. అసమవదాన్యమాన్య ప్రణుతార్య యవార్య రసజ్ఞతజ్ఞ దు
ర్వ్యసనవిదూర శూర గణవంద్య యనింద్య [౪] యమాఢ్య యాఢ్య
త్తిసుఖసమృద్ధ వృద్ధ చిరదీప్తిపవిత్ర చరిత్ర [౫] పాత్ర నా
వసి గని ప్రోవుమయ్య బసవా...

చ. అసమశిలీముఖస్ఫురదహం కృతికర్తనకర్మకర్మఠా
భ్యసనధురీణవిభ్రమ గణాధిపపాదసరోజసంతత
ప్రసృమరసౌరభోగ్రమకరందక సిక్తవనశ్రియా కళా
వ్యసన శరణ్య మయ్య బసవా...

(42) ౧. ఉ. సంగ. ౨. ఉ. నిర్దళితశంక (44). 3. సాళువ అను రాగ
(45) ౪. ఇ. యమాఢ్య. ౫. ఇ. గాత్ర.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. అసదృశవిస్ఫుర ద్గుణదృగంచల కల్పితసృష్టిపాలన
గ్రసనకళాకలాప ఘనకౌశలఖేలన లింగమూర్తిమా
నసకలనావశీకరణనైపుణ తత్పరశీల జంగమ
శ్వసన శరణ్యమయ్య బసవా... ౪౭

చ. ప్రమథగణాధినాథ సముపాసన భాసురపార్వతీమనో
రమరమణీయ హృత్కమలరాజితనవ్యపతంగ సౌరభ
భ్రమరవిలోలతామధుకరాయితదివ్యశరీర సత్ప్రభా
వమహిత నీవెదిక్కు బసవా... ౪౮

ఉ. కందళితాత్మయంత్రితవికర్తనశీతమరీచి మన్మనో
మందవిహారవిస్ఫురితమధ్యమయాన చిదంబకేందుని
ష్యందసుధారసానుభవ సంతతదివ్యశరీర యోగిరా
డ్వందిత నీవె దిక్కు బసవా... ౪౯

పెక్కుభాషలఁ బ్రస్తుతి

ఉ. * ఖ్యాతయశఃప్రపూరితజగత్త్రితయాయ నమో నమో మహా
పాతకసూతకఘ్నపదపద్మయుగాయ నమో నమో సము
ద్ద్యోతవృషాయ తే యనుచు నుత్సుకతన్ బ్రణుతింతు సంయమి
వ్రాతశరణ్య నిన్ను బసవా... ౫౦

ఉ. ఆప్తగణప్రవిష్టసకలార్తిహరాయ నమో నమో సుఖా
వాప్తికరస్మితాంచితకటాక్షదయాయ నమో నమో సము
ద్దీప్తగుణాయ తే యనుచు దీనగతిన్ బ్రణుతింతు నిన్ను ని
ర్వ్యాప్తజగత్ప్రపంచ బసవా... ౫౧

ఉ. కల్పితలింగజంగమసుఖస్ఫురణాయ నమో నమో యసం
కల్పవికల్పమార్గకథితప్రథితాయ నమోనమో గుణా
కల్పవరాయ తే యనుచు గౌరవలీల నుతింతు నిన్ను న
స్వల్పతరప్రభావ బసవా... ౫౨

---

* ఈ పద్యము. మొదలు వ్రాస్నలినే అతు కటితు సంస్కృత భాషలో ప్రస్తుతించెను. చదువరుల సౌకర్యార్థమై వివిధభాషలస్తుతులు గల ఈ పద్యముల యర్థములను సంగ్రహముగా పీఠికయందు చేర్చినాము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. తర్జితదుష్కృతాయ భవతాపనికృంతనకల్మషాయ భ
క్త్యూర్జితమానసాయ సుగుణోత్తమరత్నకరండకాయ తే
యార్జితసత్క్రియాయ సదయాయ నమో యని సన్నుతింతు ని
త్యార్జితభక్తలోక బసవా...

ఉ. మూర్జితమన్మథాయ పరిశోభితభస్మవిలేపనాయ సం
పూర్ణమనోరథాయ గతపూర్వభవాశ్రితవర్తనాయ ని
ర్వర్ణనిరాసకాయ సశివాయ నమో యని సంతతంబు ని
న్వర్ణన సేయువాఁడ బసవా...

ఉ. హృన్నలినే స్మరామి భవదీయపదద్వితయం భవాటన
స్విన్నతనుశ్రమాపహ మశేషజగత్ప్రణుతం మదీశ ని
ష్పన్నదయానిధే! యనుచు సంస్కృతభాష నుతింతు నిన్ను వి
ద్వన్నుతనామధేయ బసవా...

చ. పరమన [౧] యెన్నె యాండవనె పన్నగతానె యనాథనాథనే
[౨] పెరియవనే పుణిందవనె పేరుడయానె [౩] పిరానె యప్పనే
తరిమురియయ్యనే యనుచు ద్రావిడభాష నుతింతు మన్మనో
పర కరుణావిధేయ బసవా...

చ. హసుళెయ యెన్న రక్షిసువు దారయ దెన్నవసీతవెందు మ
న్నిసువుదు [౪] నిమ్మడింగెరగు నిమ్మప్రసాదియె [౫] నిమ్మతొత్తె
[౬] కసిగతి యంచు భక్తి నినుఁ గన్నడభాష నుతింతు [౭] షడ్గుణ
వ్యసన శరణ్యమయ్య బసవా...

ఉ. [౮] దేవనరా తుమ్హీచ గురుదేవ [౯] మ్హణూనుతరీ తుమ్హీచ గో
సావతురా తుమ్హీచ తుమసాచప్రసాద అమ్హీకృపాకరా
యీవ గదా యటంచు నుతియించెద నిన్నును [౧౦] మ్నార్యభాష
వా వినుతార్యలీల బసవా...

---

(56) ౧. ఊ. ఎన్నె. యాండవనె నన్నదయానె. ౨. ఇ.ఊ. పెరియనే పుండవనె. 3. పెరాయ. (57) ౪. అ. నిమ్మడిగ్గరిక. ౫. నిమ్మతొత్తు. ౬ కి ౭. తద్గణ. (58) ౮. అ. పురీతుహీచి. ౯. అ. మణూను కరీతుహీచి. ౧౦. అ. నా బాసనిన్ను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. అనయముఁ జేతులందు భవదంఘ్రిసరోజయుగం నమామి నె
మ్మనమున సంస్మరామి యనుమాటల నిన్ వరివస్కరోమ్యహ
మ్మనుచు మణిప్రవాళమున నంకన సేయుదు భక్తలోక హృ
ద్వనజవిహారలోల బసవా... ౫౯

చ. ౧ అరుళగిరిప్రసాదముడయానె భవద్గుణ ౨ వర్ణనల్వి నాయెనా
౩ కొరువవనే స్మరామి సురసత్తమయోగణవర్యయంచు ని
ష్ఠురుడు మణిప్రవాళమున నంకన సేయుదు నిన్ను మన్మనో
వర కరుణావిధేయ బసవా... ౬౦

ఉ. పాయవె బందు ౪ చేటిగతిపాప ౫ అమా పరమన్నమామి భో
న్యాయ విధేయ ౬ మీవతరి యన్య్య నజాణు కృతార్థయంచు వా
గ్ధేయమణిప్రవాళమునఁ దెల్లము నిన్ను నలంకరింతు దే
వా యమిబృందవంద్య బసవా... ౬౧

చ. ౭ బలు పొడతోలుచీరయును ౮ పాపపెనల్ గలుపారుకన్ను వె
న్నెలతల చేదుకుత్తుకయు నిండినవేలుపుటేఱు పల్గుపూ
సలుగలజేనిలెంక వని జానుఁ దెనుంగున విన్నవించెదన్
వలపు మదిన్ దలిర్ప బసవా... ౬౨

చ. తిరుఘుడి నామనంబునను దేవ హృదయేశ్వర, ౯ కింవిధీయతాం
పరతర త్వం బురాణ నను పాహివిభో, అమవాపితా అమా
వరదనెఘుళ్లె యంచు నినుఁ బ్రస్తుతి సేయుదుఁ బెక్కుభాషలన్
వరద వివేక శీల బసవా... ౬౩

ఉ. పాడువెనామహారసన నంఘ్రియుగంభ్రమగొండుసద్గుణా
మాడువెయర్చనం ౧౦ బడె సమ్యగనుతి త్వయిసత్క్రియన్ దగన్
౧౧ గూడ మణిప్రవాళమునఁ గోరి నుతింతును సంచితార్థముల్
పాడిగ నివ్వటిల్ల బసవా... ౬౪

---

(60) ౧. అరళుగిరి. ౨. ఊ. వర్ణనల్వినాయె. 3. వొరువని. (61) ౪. ఇ. యూవ. ౫. అన్నిప్రతులలోను, అమాపరదంబ అంబభో. ౬. అ. పాయుపటుంతు రెఝు, విగతపాప, అమాపరహన్, నమామి, భోన్యాయి, నమీణుకరా. (62) ౭. ఊ. పొడవోలు ఇ. ఉ. పలువడతానచీర. ౮. పాపను గల్గిరువారు కంనువె. (63) ౯. ఊ. కింపఠయ్యతా. (64) ౧౦. ఉ. [illegible] ౧౧. కూడ మణిప్రవాళమున ననియు నున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భక్తరక్షణము

ఉ. రుద్ర గణాదిరుద్ర వినిరూపితలింగ సుఖాదిసద్రయ
చ్ఛిద్ర దయాసముద్ర సవిశేషపరాక్రమవీరభద్ర య
త్క్షుద్ర జనావలీభవనిషూదనరౌద్ర సమస్తభక్తదే
వద్రుమ నీవె దిక్కు బసవా...

చ. ఇహపరసిద్ధ సిద్ధవృషభేశ్వర ఈశ్వరభక్త భక్తహృ
ద్గహనవిలోకలోకహితకారణ కారణజన్మ జన్మదో
షహరణదక్ష దక్షరిపుసన్నిభ సన్నిభరూప రూపని
ర్వహణ శరణ్య మయ్య బసవా...

ఉ. సన్నుతిజంగమాగమము స్వాతిజలంబులు భక్తినిమ్నగం
జెన్నుగ నీదుచూడ్కు లనుచిప్పల సన్నలు ముత్తియంబులై
యున్న నొకయ్యముగ్గు నియమోన్నతి నిల్పినధన్య నిన్ను
శ్వన్నుతులన్ భజింతు బసవా...

ఉ. బల్లహునొద్ద నున్ననినుఁ బట్టణవీథులఁ జల్లలమ్ముచో
గొల్లత జారువాటి కడుఁగూర్మి మెయిన్ బసవా యనన్ భువిన్
ద్రెళ్లఁగనీక పట్టిన యతిస్థిరసర్వగతైక భావ మ
ద్వల్లభ నీవె దిక్కు బసవా...

ఉ. వేఁడినమిండజంగమము వెక్కసమందఁగఁ దత్సభాస్థలిన్
వోడక నాతివల్వలొగి నొల్చియు మానము దూలకుండఁగాఁ
బోఁడిమిఁ గట్టుపుట్టములు ప్రోవులుపెట్టినపుణ్యమూర్తి నీ
వాఁడఁ జుమయ్య జియ్య బసవా...

చ. అరయఁగ సిద్ధరాము రజతాద్రిపయిన్ బసవాఖ్యునిన్నుఁ దా
రిమురి జంగమాజ్ఞమెయి నారయ నప్పుడు భక్తి పెంపుసొం
పరుదుగఁ బార్వతీసుహృదయాంబుజకర్ణిక నత్తమిల్లు భా
స్వరుఁడవునీవె దిక్కు బసవా...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. వర్ణవిహీనుఁ డంచు ద్విజవర్గము దాఁ గళమెత్తిపల్కుడున్
వర్ణములెల్లఁ జూడ శివనాగయగారికరంబులందు స
ద్వర్ణుఁ డితండునా నమృతధారలుచూపినభక్తిరూఢ నీ
వర్ణము నేఁజుమయ్య బసవా... ౨౧

ఉ. బిజ్జలు సర్థమంతయును బ్రీతిగ జంగమకోటి కిచ్చె నా
నజ్జగతీశ్వరుం డడుగ నతఁడయబండరు వాతఁణంబునన్
ఇజ్జగమెల్లఁ జోద్యపడ నిచ్చినలింగ౧ సదర్థసమ్మ వి
ద్వజ్జన నీవె దిక్కు బసవా... ౨౨

చ. ఉరుశివయోగనిద్రమెయి నున్నతఱిన్ ఫణిహారియేఁగుడున్
మరచిచనంగ జంగమసమన్వితమై మునుబ్రాణమేగి యు
న్థురగతి వారు వచ్చుటయుఁదోడనె వచ్చిన జంగమాత్మ నీ
వరవుడ నేఁజుమయ్య బసవా... ౨౩

ఉ. సంగయదేవుఁ డర్థి నొకజంగమమై చనుదెంచి వేఁడ ను
ప్పొంగి లలాటలోచనము భోరున నద్దమువట్టి చూపుడున్
జెంగి యదృశ్యుఁడైన శివుఁ జేకొని యార్చిన యప్రతర్క్య నీ
వంగడ మేఁజుమయ్య బసవా... ౨౪

ఉ. కర్ణవతంస మీక పెనఁగన్ సతిచెక్కలి వ్రేయుడున్ మహా
ఘూర్ణతఁ జెంది జంగమముదోస్థ్సలమెత్తిపసిండియాకు సం
పూర్ణప్రకృష్టభక్తిమెయిఁ బొల్పుగ నిచ్చిన నిష్ప్రపంచ నీ
వర్ణము నేఁజుమయ్య బసవా... ౨౫

ఉ. శృంగిపురోగమాఖిలవిశేషవిషంబులు గూర్చి మందుచున్
బొంగి భుగుల్లుభుగ్గు రను భూరివిషాగ్ని నిసాదు లార్తులై
చెంగి చనన్ శివార్పితముచేసి భుజించినసుప్రసాది నీ
వంగడ మేఁజుమయ్య బసవా... ౨౬

ఉ. చిత్తజవైరివిక్రమముఁ జెప్పకు చెప్పకు త్రావనోడి తాఁ
గుత్తుక నిల్పె నంచుఁ గడుఁ గ్రూరతరం బగుకాలకూటమున్
గుత్తుకబంటి గ్రోలినయకుంఠితవిక్రమచక్రవర్తి భా
స్వత్తమ నీవె దిక్కు బసవా... ౨౭

(72) ౧౦. సమర్థరూప యనియుఁ గలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. తంగెటిజున్ను ముంగిటనిధానము పందిటికల్పవల్లి ముం
గొంగునముత్తియం బనఁగఁ గూర్మి మనంబునఁ దొంగలింపఁగా
జంగమకోటి కర్చనలు సల్పుచు నున్నయగణ్యపుణ్య నీ
వంగడ మేఁజుమయ్య బసవా...

ఉ. భీమగజంబు డీకొనిన బిట్టరఁజంపుడు బిజ్జలేంద్రుఁ డు
ద్దామతఁ దక్కిత్రెక్కుటయుఁ దత్కరి నెత్తినవిక్రమోద్ధతు
డామడియాలుమాచనకు నగ్గల మైనమహానుభావ నా
స్వామివి నీవె దక్కు బసవా...

ఉ. శంక దలిర్ప నెంతయు వెసన్ బరదైవపతంగకోట్లకున్
బింకముతోడ ఫాలతటభీమవిలోచనవహ్ని నేర్చునా
శంకరదాసదేవునకు సద్భటుఁ డంచు నుతించు నిన్ను నీ
వంకరుఁ ద్రిప్పుమయ్య బసవా...

ఉ. ఏడులు నూఱటంచు శ్రుతు లెన్నఁగ శ్రీగిరిమీఁద నాఱునూ
ఱేడులు సంచరించు సకలేశ్వరదేశర మాదిరాజు నా
నేడలనూరుమన్న భువి నిష్ఠురకాలమహోగ్రదృష్టి క్రొ
వ్వాఁడు లణాపు మయ్య బసవా...

ఉ. సూత్రము దప్పి గొట్టెగుడిఁ జొచ్చిన మిండనిఁ జంపి సాక్షిగా
నో త్రిపురాంతకా యనుచునోయని పిల్చిన యల్ల ౦ సద్యశః
పాత్రుఁడు కిన్నరయ్యకును బ్రాణసఖుం డగునిన్నుఁ గొల్తు దే
వా త్రిజగత్పవిత్ర బసవా...

ఉ. ఒక్కఁడె రుద్రుఁ డన్న శ్రుతులొల్లక వేలు పురాణభట్టులన్
వ్రక్కలు సేసి తత్తనువువావిడిఁ బువ్వులుగాఁగఁ జూచునా
కక్కయగారిబిడ్డఁ డనఁగా నుతికెక్కిననిన్నుఁ బూన్తు మ
ద్వాక్కలికాసమూహి బసవా...

ఉ. డంభమయాన్యదర్శనవిడంబనుఁ డష్టమదాపహారి యా
శుంభదుదాత్తకీర్తి యగుసోఁకలదేవరబాచిరాజు వి
స్రంభసఖుండ వీ వని ప్రశంస యొనర్తు చరిత్రపూత వి
శ్వంభర శంభుమూర్తి బసవా...

(82) నాదయా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. దీప్రము నీమహామహిమ దివ్యము నీమహనీయవిక్రమం
బప్రతిమంబు నీచరిత మాద్యము నీ నిజరూప మంచు న
ల్లప్రభుఁడర్థితోడ నుపలాలన సేయఁగ నొప్పుచుందు దే
వా ప్రణుతింతు నిన్ను బసవా... ౮౫

ఉ. మేదురభక్తి నీశ్వరుఁడు మెచ్చఁగ జిహ్వయె పళ్లెరంబుగా
నాదటఁ బ్రాఁచియంబలి సమర్పణచేసి పొగడ్త కెక్కినా
మాదరచెన్నలింగయకుమారుఁడ నిన్ను భజింతు సంతతా
స్వాదిత సుప్రసాద బసవా... ౮౬

ఉ. బల్లిదుఁడై గణాధిపుల పాదజలంబులు కట్టెమోపుపైఁ
జల్లి కడానిగావుడును జంగమకోటికిఁ బంచియిచ్చుచున్
మొల్లపుభక్తిఁ బేర్కొనిన మోళిగమారయ కూర్మిబంట మ
ద్వల్లభ నీవెదిక్కు బసవా... ౮౭

ఉ. భీకరరుద్రనేత్రశిఖిఁ బెద్దఁగఁ జేయఁగ వీరభద్రు ను
ద్రేకగజంబు నా నితరదేవతలం బడఁదాఁకునుద్ధతుం
డాకలికేతబ్రహ్మయకు నర్మిలి భృత్యుఁడ నిన్నుఁ గొల్తు దే
వా కరుణింపుమయ్య బసవా... ౮౮

చ. పసిగమెయిన్ ౧ వృషాధిపుని ప్రాణము జంగమకోటి ప్రాణముల్
మసలక యొత్తుచున్ భువనమాన్యచరిత్రతఁ దేజరిల్లు న
మ్ముసిఁడిగ చౌడరాయునకు ముందటిభృత్యుఁడ నిన్భజింతు న
న్వసిగొని ప్రోవుమయ్య బసవా... ౮౯

ఉ. ఎన్నఁగ జంగమంబుఁ దనయింటికి నెప్పుడువచ్చు నప్పుడే
గన్నము వెట్టి తెచ్చి యధికం బగునర్థము వాని కిచ్చు నా
కన్నడబ్రహ్మ సంయమికి గాదిలిభృత్యుఁడ వైన నిన్ను శ
శ్వన్నుతులన్ భజింతు బసవా... ౯౦

ఉ. ఆసురవృత్తిఁ జూపరు భయంపడి మ్రొక్కఁ బ్రసాదవహ్నిచే
భూసురు లిండులన్నియును బొగ్గుల ప్రోకలు సేయు ధూత సం
త్రాసుల బిబ్బబాచయల దాసుఁడ నన్ విలసిల్లు సద్గుణా
వాస శరణ్యమయ్య బసవా... ౯౧

(89) ౧. గణాధిపుల.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. సుంకముఁ బైఁడి భక్తులకుఁ జూరలు వెట్టెఁ బసిండి తెమ్మనన్
శంకరుఁ బూటవెట్టి నరనాయకుచేఁ దను మ్రొక్కఁ గొన్నయ
సుంకరబంకిదేవునకు సూనుఁడ వైనప్రసాది నన్ను నీ
వంకకుఁ ద్రిప్పుమయ్య బసవా....

ఉ. దివ్యవిమానపంక్తి దివిఁ దేజరిలన్ రజతాద్రికిన్ జగ
ద్భవ్యము గాఁగ మున్ను దనచే మృతిఁబొందుమృగాళిఁ జొ
భావ్యుఁడు తెన్గుబొమ్మయకుఁ బ్రాణసఖుం డగునిన్నుఁ గొల్తు
వా వ్యసనాదిదూర బసవా...

బసవేశ్వరమహిమ

ఉ. చెన్నగు ప్రాణలింగరతి చేగ్రసాదము పుట్టినిల్లు న
త్యున్నతభక్తిసీమ శివయోగ సమగ్రత కల్మిమైన మా
యన్నకు నాదిచెన్నబసవన్నకు సద్గురుఁ డైననిన్ను శ
శ్వన్నుతులన్ భజింతు బసవా...

చ. అడరఁగఁ గళ్లుచేసి రుచిరాన్నము లాదట నంది యిచ్చుచోఁ
గడిఁగడి సందుకొంచు నతికాంతుమెయిన్ శివుఁ డారగింపఁ గా
నడిసనుభక్తిఁ డాసురియ చౌడయగారిప్రసాది దేవ నీ
వడుగఁ జుమయ్య జియ్య బసవా...

ఉ. జంగమ మారగింపక విషంబును మీకు నసర్హ మంచుఁ ద
ముంగల నారగించిన సముద్ధత భక్తియుతుండు సత్ప్రసా
దాంగుఁడు సింగిబొప్పయకు నగ్గల మైనమహానుభావ నీ
వంగన మేఁజుమయ్య బసవా...

చ. కొఱటను తేఁతపత్రిరియు గొడ్డునఁ బాలును రేయి జగమం
బఱిముఱి వేఁడినం బడసి యాక్షణమాత్రన యిచ్చినట్టి యా
మొఱటదవంక దేవునకు ముద్దుతనూజుఁడ వైన నిన్ను నే
వఱలఁగఁ బ్రస్తుతింతు బసవా...

(94) గ. అ. ప. (96) ఆ. మారగింపఁగ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. అనయము భక్తులీడ్యకు లటంచను వేదములాద్విజోత్తముల్
విన నుతియింపఁ గుక్కఁ జదివించిన హాలినహల్లి కల్లిదే
వునకు ననుంగువాఁడ వని యుత్సుకతన్ నుతియింతుభక్తహృ
ద్వనజవిహారలోల బసవా... ౯౮

ఉ. భక్తుని మ్రింగఁ జంప మును భర్గునకున్ జిరుతొండనంబికిన్
యుక్తమె యంచు వారిపయినొక్కట నుద్ధతి ఘంటవ్రేసి యు
ద్రిక్తతనొప్పఁగా నలరు దిట్ట హలాయుధుకట్టనుంగ ప్ర
వ్యక్త శరణ్యమయ్య బసవా... ౯౯

చ. ధర నురులింగమూర్తిధ్వజదండముగా మొలకచ్చతోఁడ శ్రీ
కరముగ భక్తికిం బడగఁగా శివుగర్భముఁ జొచ్చి పొల్చుమా
యరియమరాజుగారి పరమాప్తుఁడవైన మహానుభావ నీ
వరవుఁడనేఁజుమయ్య బసవా... ౧౦౦

ఉ. దండితవాదివై శివుఁడె దైన్యము గాకని కన్నులిచ్చి తా
నిండుమనంబుతో నిలువు నిద్దపుఁగన్నులు దాల్చి పొల్చు మా
పండితమల్లికార్జునుఁడు ప్రస్తుతి సేయఁగ నేర్చునిన్ను నె
వ్వండునుతింప నేర్చు బసవా... ౧౦౧

చ. వసుమతిఁ బేరుకొన్న నరువత్తురుమువ్వురికూర్మిబంట పో
డసులసుతుండ తేరసుల దక్కినభృత్యుఁడ వీరలాదిగా
నెసఁగు మహానుభావులకునెల్ల ననర్గళమైనభక్తిస
న్వసిగొని ప్రోవుమయ్య బసవా... ౧౦౨

బసవప్రార్థన

చ. బసవనిధానమా! బసవభవ్యనిధీ! బసవామృతాంబుధీ!
బసవమహానిధీ! బసవభర్మగిరీ! ౧ బసవామరద్రుమా!
బసవమహాబలీ బసవబండరువా బసవోల్లసన్మణీ
వసిగని ప్రోవుమయ్య బసవా... ౧౦౩

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. నాయొడయుండ! నావిభుఁడ! నాహృదయేశ్వర నామనోరమ
నాయిలువేల్ప! నావరద! నాగురులింగమ! నాదుజంగమా
నాయధినాథ! నావరుడ! నన్నుఁ గృపామతిఁ బ్రోవుమయ్య దే
వా యమిబృందవంద్య బసవా... ౧

ఉ. నోరికివచ్చినట్టు నిను నూఱువిధంబులఁ బ్రస్తుతింతు నే
నేరుతు నేరఁ బొమ్మనక నీపయి నొచ్చెము లేనిమచ్చికన్
గారవ మొప్ప మత్ప్రణుతిఁ గైకొనఁగాఁ దగు గారవింపు నిం
పారగ కూర్మిపేర్మి బసవా... ౧

చ. బసవఁడు ప్రీతిఁ గైకొనియె భక్తిమెయిన్ రచియించినాఁడు ము
బసవపురాణ మంచు ననుఁ బ్రస్తుతి సేయుదు రట్లు గాన నీ
యసమదయాధురీణతకు వంకిలిపాటు ఘటిల్లకుండ నన్
వసిఁ గొని బ్రోవుమయ్య బసవా... ౧

చ. సురవరమల్ల! మల్లలిత సూత్రపదాంబుధిఖేల! ఖేలసం
గరకలకంఠ! కంఠమణి నాయకభీమ భుజంగ! జంగమ
స్థిరతరనాథ! నాథకనిధీకృత రూప! విరూపసమ్మతా!
వరకరుణాబ్ధి ప్రోవు బసవా... ౧

చ. సురవరపూజ్య! పూజ్యగుణశోభిత! శోభితరూప! రూప వి
స్ఫురతరశీల! శీలమణిపుంగవ పుంగవ! సత్త్వ! సత్త్వసం
హారపరవాద! వాదభయ వర్జిత పాపవిచార! చార! యీ
శ్వరసమ నీవె దిక్కు బసవా బసవా బసవా వృషాధిపా. ౧

చ. అకుటిలలింగజంగమ సమగ్రదయాకలితప్రసాది పా
లకురికి సోమనాథుఁ డతిలౌల్యమునన్ బసవన్నదండనా
యకునకు ౧ నొప్ప నీశతక మర్పణ చేసె ౨ ధరన్ బఠించువా
రికి వినువారికిన్ గలుగు శ్రీయును నాయువు భుక్తి ముక్తియున్

వృషాధిపశతకము సంపూర్ణము.

---

(109) ౧. నీశ. ౨. ధరణ్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రపత్రికా కార్యాలయమున దొరకు

గ్రంథములు

రాష్ట్రభాషా హిందీ ప్రథమపుస్తకము	౦-౩-౦
శ్రీరామవిజయము (నాటకము)	౦-౮-౦
శారదాంబ (స్త్రీధర్మబోధిని) నాటకము	౦-౪-౦
శబ్దకౌముది (నిఘంటువు)	౧-౪-౦
ఆంధ్రోద్యమము(అన్యత్రోపన్యాసములు,తీర్మానములు, చిత్రములుగలవు)	౧-౮-౦
ఆరాధనవిధి	౦-౪-౦
ఆత్మజిజ్ఞాసాసంగ్రహము(శరీరమువిడిచినతరువాతఆత్మస్థితినిగూర్చిచెప్పునది)	౦-౮-౦
సత్యవత్యుపాఖ్యానము (అద్భుతకల్పనములతో నిండియున్నది)	౧-౦-౦
గురుబోధామృతము (వేదసారగ్రంథము, భక్తిరసములగు పాటలు)	౦-౪-౦
విలసనుమహాశయునిజీవితము, సంపూర్ణోపన్యాసములు	౨-౪-౦
తత్త్వసుధాచంద్రిక (ప్రథమభాగము)	౧-౦-౦
సంగీతశమంతకమణి	౦-౮-౦
ఆంధ్రశబ్దచింతామణి (సటీకము)	౦-౧౨-౦
శ్యామాసుందరము (నవల)	౧-౦-౦
బసవపురాణం (ద్విపద)	౨-౮-౦
కమలాక్షి (విచిత్రకథ)	౦-౮-౦
శతకమంజరి (భక్తిసంపుటము), పదిశతకములు గలది	౧-౮-౦
[శతకములు విడిగను దొరకును]	
సకలనీతిసమ్మతము	౦-౮-౦
నవచోళచరిత్ర (ద్విపద)	౦-౧౨-౦
అవిమారకము	౦-౧౦-౦
ఆంధ్రవాఙ్మయచరిత్రము	౫-౦-౦
మహర్షి దేవేంద్రనాథ ఠాకూరు గారి స్వీయచరిత్రము	౨-౮-౦
గాంధిమహాత్ముని అన్యత్రోపన్యాసము, బెల్గాము	౦-౪-౦
బారిష్టరు పార్వతీశం-(భా-౧) హాస్యరసభరితమగు కథ	౧-౪-౦
హిందీ తెలుగు నిఘంటువు (జేబులో నిముడు సైజు)	౧-౦-౦
హిందీ మొదటివాచకము	౦-౬-౦
హిందీ బాలశిక్ష	౦-౬-౦

పోస్టుఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్రపత్రికా కార్యాలయము,

(తపాలపెట్టె ౨౦౨) 7 తంబుచెట్టివీథి, మద్రాసు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భారతి - సచిత్ర మాసపత్రిక

ప్రతి చాంద్రమాసాదిని ప్రచురింపబడును.

ప్రతి సంచికయందును మూడు నాలుగు రంగుల చిత్రము
ఇతర చిత్రములు ప్రచురింపబడును.

వాఙ్మయము, చిత్రకళలు, గానము, కథలు, నాటకములు మొ
అనేకవిషయములతో ప్రతిమాసమునను 200 పుటలు కలిగియు

చందా సంవత్సరము 1-కి	రూ	6	0	0
,, అర్ధసంవత్సరము	,,	3	0	0
విడిపత్రిక	,,	0	10	0

మాదిరిపత్రిక గోరువారు 10 అణాలు స్టాంపులు పంపిన
బడును. ఉచితముగ పంపజాలము. మాదిరిపత్రిక తెప్పించు
తర్వాత చందాదార్లుగ చేరినయెడల ఆ సొమ్ము మినహాయించు
తక్కిన సొమ్ము మాత్రము పంపవచ్చును.

ఆంధ్రపత్రిక

దినపత్రిక

చందా సం॥నకు	రూ	24	0	0	చందా 3 నెలలకు	రూ 6
,, 6 నెలలకు	,,	12	0	0	,, 1 నెలకు	,, 2

వారపత్రిక

చందా సంవత్సరమునకు రూ 4 0 0

వారపత్రిక సంవత్సరపు తక్కువ చందాకు పంపబడదు.

నూతన సంవత్సరాది సంచిక

దినపత్రిక సంవత్సర చందాదారులకు	రూ	1	4
,, సం॥రపు తక్కువ చందాదారులకు	,,	1	8
వారపత్రిక చందాదారులకు	,,	1	4
ఇతరులకు	,,	2	0

ఆంధ్రపత్రికా కార్యాలయము

నెం. 7, తంబుశెట్టి వీధి, మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

శివాయగురవేనమః.

పార్థివలింగకందశతకము.

శ్రీపాద నమ్ర జనభ। వ్యాపాదన రంగదంతరంగ-కృతాంత।
వ్యాపాదనకృదపాంగా। పాపౌఘ తమఃపతంగ- పార్థివ లింగా ॥౧.
శ్రీ పారాశ రగోత్ర ! ఖ్యాపిత గుణ మండపాక కామకవి సుత।
పార్వతీశ్వరాంగా। పా॥ ౨.
హ్రేపిత రతిపతి చాప। భూరి పరిచయ పరిచర స్మగు త్వరిష ద్గీ।
పరిమిత గుణ తుంగా। పా॥ ౩.
సోపాధిక నిరుపాధిక। రూపాధిక ఏక ఏవ రుద్ర ఇతి సుధీ। పాపత్య
స్థాన శృంగా। పా॥ ౪.
శాపానుగ్రహచణ వా। తాపి హర ప్రముఖ నిఖిల తత్త్వజ్ఞ మనీ।
నా పుండరీక భృంగా। పా॥ ౫.
ద్వైపాయనాది మౌనిక। లాపనుత కృపాతరంగ - లలిత వృష తు
రంగా-పాణిధృత కురంగా। పా॥ ౬.
తాపన్యా ద్యుపనిష దు। స్థాపిత బోధుండ నగుచుఁ ద్వైపదగురుశి।
ల్పాపూర్తి న్నినుసన్నుతిఁ। పా॥ ౭.
ఆప దనలాంబువాహ। త్రైపద యతి సముపదిష్ట తత్త్వాకృతు లౌ।
పదములు మదిఁ గొలిచెదఁ। పా॥ ౮.
తాపత్రయాగ్ని తప్తుఁడ। నై- పరమామృతరసార్థి నైకొలిచితిఁ ద।
వ్యాపకుఁడ వగుము సరగునఁ। పా॥ ౯.
శ్రీపాటీరము - పుష్పము। ధూపముదీ పంబు లారతులు నుపహారం।
భోగమట యని కొనుమీ। పా॥ ౧౦.
నా పూర్వపుణ్యవశమున। నీపూర్విజయాదికథల నెఱిఁ బొగడుత
౦। పే - పర్వుచున్న దిత్తఱిఁ। పా॥ ౧౧.
రోపము హరియఁట-గిరియఁట। చాపము- జేరఁట ధరిత్రి-నవి చిత్రమ
నీ। నీపురవిజయ చరిత్రము। పా॥ ౧౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీపాటి వేల్పు లేరీ।భీపాటితు వైరి గాని - బెదరక త్రిపురా॥
బడంపc జాలిగె। పా।

ఆపోశనంబుగా విష।మే పోటరి మ్రింగె - వేయు నేమిటి కడ్డ
కగల వేలిక। పా।

నీపుక్కిట విష మున్నది। నీపల్కులు నమ్మవచ్చునే -మాటలపక
పక - మాకి మ్మమృతముc। బా।

నీపేయము గరళము -నీ।సాపాటున్మత్తబీజచయ -మీనోపక
జకోక నమస్కృతి। పా।

నీపేర్మిc జూప వైతివి।పోపో మ్మొట బోదు- వడలcబో నెల్లప్పపన
నీపని నాచేతిది గద। పా।

నీపిడికిట మే మున్నక।మాపిడికిటనీవు లేవె -మన మొకటైనక
వుదకుc చెలిపితిc। బా।

తాపని నడcగించితి వొక। తాపున- మఱచెం -దదాశ్రితఘ్నా।
డా।తీపు మఱల గెరలింపుము। పా।

నాపుట్టినది మొదలొక్కని।యాపోనిది వోలె మిత్తి హత్తికొని
నీపొత్తుc బాపు మిత్తఱిc। బా।

కోపానల భస్మీకృతుc। డై పుష్పశరుం డనంగుc డయ్యె వఱిపి
స్నే పట్టె - నన్నుc బట్టడె। పా।

నాపగఱపొగ రడంపుచుc। గై పండువుc దీర్చికొనుము-కామ
వా।రేపోరు లేక మనివెదc। బా।

ఈ పారములేని భవా।కూపారమున మునింగి కొలువ నఱచి
వ్యాపారము నె ట్లోర్తువా। పా।

ఏపారి కాంతులైనను। నీ పారిషదేంద్రు లగుటా -నీవగుట
ద్యా పారి శేష్యఫల మగుc। బా।

మా పారిభాషికము విను। మీ - పారివ్రాజ్య మనcగc గృతి
ట-ప్ర।జ్ఞాపారీణులమత మిది। పా।

ఏపారిజాత మెన యగు। నేపారిప్లవత లేని యిష్టఫలము
రిన దయ నిడుదువు। పా।

శ్రీపతివై -వాణీపతి। వై -పశుపతివై - జగత్క్రియాభార
వే పూనితి వాద్యుండవు। పా।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దీపకుఁడ వశేష జగ। ద్వ్యాపకుఁడ వనంత కాల యాపకుఁడ వజా।
ప్యాపకుఁడ వీవ కావే। పా॥ ౨౮.

రేపకడ నీవు మున్నను। రేప కడర వింద్రియములు-కృత్స్న జగ త్త్వే ప్రా।
పకుఁడ వీవ కావే। పా॥ ౨౯.

గోపీథ వర్ణ్య పదు నిను।గోపీధవ వరదుఁ దలఁచి- కొలిచి- పొలిచి-
।కో పీదవచ్చు నదిఁ బలెఁ। పా॥ ౩౦.

ద్యో పవన పావక పయో।భూ పూ షాబ్జాత్మ లష్టమూర్తులునీకున్।
పెనుపు లేని దెయ్యది। పా॥ ౩౧.

ఈపుడమి-శైవ - వైష్ణవ। కాపాలిక- సౌర- శాక్త-గాణపత మత।
ాపకుఁడ వీవ వైతివి। పా॥ ౩౨.

నీ పటుగుణములు కాయని । కాపు త్రయీరూపకల్పకంబునకుఁ -ద
ా।వాపము నీసంకల్పము। పా॥ ౩౩.

ఆపీనము ప్రణవము- శ్రుతి।గోపాళికి దోగ్ధ వీవు - గుర్వమృతరసం।
పాలు - వత్స లర్థులు। పా॥ ౩౪.

వాపిత శిరస్కులై-ని। ర్వాపిత కామాగ్నులైన వారి జని మృతుల్।
ాపి తరింపఁగఁ జేతువు। పా॥ ౩౫.

మోపి తపారాజ్ఞత-మ। మ్మోపిత! పావనులఁ జేయుచున్న నిలుచు
।నీ పతితపావనాంకము। పా॥ ౩౬.

నా పన్నము లెఱుఁగుదు వికఁ।నోప- న్నాఋణముఁ దీర్పకున్న - శి
ం డ।ర్ధాపర్ణుఁ డనుచుఁ జాటెద। పా॥ ౩౭.

నీపిల్ల లెల్ల జీవులు । నీ పల్లవపదయు నీవు నెటి తలిదండ్రుల్।
సల్లె లెల్లజగములు । పా॥ ౩౮.

స్త్రీపుంనపుంసకత్వా।నాపన్నము నీ స్వరూప - మవ్యయ- మిదిగో।
ాపకము వచ్చె నోంకృతి। పా॥ ౩౯.

దీపథికము నీరూపము।చూ పధికము సురలకన్న సులభమునయ్యెఁ।
పధిక మయ్యె నియ్యెడఁ। పా॥ ౪౦.

మైపూత బూది- యోదన । మా పూతనవిషము దిన్న యతఁ డె
విష।మ్మాపూత -నీకు నీ వెన। పా॥ ౪౧.

నీ పేదవేష మెఱుఁగుదు।దోపిచ్చెద వాశ్రితులకుఁ-దుద కధిక దయఁ।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీ పరిపూ ర్ణైశ్వర్యముఁ।

కౌపీన మైనఁ గట్టని।నీ పీనగుణాళిఁ దలఁచి - నీకు వలచి
లేపీన గుణిభ జించును।

ఔపయిక - మౌపచారిక । మౌపాధిక -మౌపనిషద-మౌ
మ్మై పొనరు నీగుణావళి।

కాపోతాది ఖగావళి। గోపానసులందుఁ బోలెఁ - గోవిదుల
కోపాశ్రయమునఁ దగుదురు।

పాపతొడవులును-వలిమల ।పాపయు - నొడలఁబెడఁగడరఁ
బడిం।చాపఁ - గనంబడు మిప్పుడు।

పేపకొనగదలఁగా-జే।జేపిండునదల్చి భృంగి- చెంతఁ-గొలు
లై వ్వ పొల్చు నిన్నుఁ జూపును।

నీపేరు భయద- మింకొక।నీపే రభయద మఁటంచు- నినుఁ
నినఁగ।నీ పేఱురమునఁ జేర్తువు।

నూపురములు శ్రుతులగఁ బసి।నూపుర మునతోడ నె
నులు గొలువ- హ్ర । ద్గోపురమున విహరింపుము।

నాపురమున నిదివరకుం । గాపుర మున్నావు చెల్మిఁ గని- నీ
దీపరమున ననుఁ జేర్చుము।

నీపురము నిక్కముగ నా।బాఁపుర మని గురువు లనిరి -దయ
ము,లే।దా పురపురఁ బురణింతును ।

ద్వీపిత్వ గంబ రుఁడవై।దీపించుచు నున్న నిన్నుఁ దిలకించుట
న్మౌపకరణ మఁట - తోచుము।

పాౕపయి తృప్తి నభీష్ట।పాౕపయితృత్వము వహించి ప్రత్య
పోౕపయి తృష్ణం దీర్చుము।

నీపట మంబర మఁట- నీ। రూపఁట భువనపటలంబు- రుచి
కుం।జూపుట లేదఁట-కటకట।

చూపఱు లింతని తెలియరు। నీ పెఱరూ పగు జగంబె -నిను
ద్యూగ।బాపురె నేనై తెలిసితిఁ।

పైపై వెదకినఁ గనఁబడ। వౌపనిషద మైన నీ చిదాకృతి
తాప వినిద్రా జితులకుఁ।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోపల నినుఁ దలతుర్ - నీలోపలగళవైభవుర్ భవోన్మోచను- లీ
లోపలలాట విలోచనుఁ । చా॥ ౫౭.

నీ పరరూపము నిఖిలదు। శాప మిఁక సురూప మూని- రాపెట్టక-ర।
క్షాపాత్రుల రక్షింపుము । పా॥ ౫౮.

నీ పనిచినట్లు మెలఁగుట। మాపని- మ మ్మేలుచుంట మఱి నీపని-ర।
మ్మోపై - మాపై - ప్రోపై। పా॥ ౫౯.

నీపట్ల భక్తి గల మముఁ। జేపట్టక - యి ట్లుపేక్ష సేయం దగునే।
కాపట్య మేల చెపుమా। పా॥ ౬౦.

వాపెట్టుచున్నఁ గనికర। మీపట్టునఁ జూప వైతి- విది తగ వగునే।
నీపట్టు లేకనిలుతునె। పా॥ ౬౧.

ప్రాపంచిక రుచినై -నీ। ప్రాపించుకమైన లేక-బ్రతుకఁ గలనె-మేల్।
ప్రాపించి కరుణ సేలుము। పా॥౬౨.

వైపంచికయతికిఁ గురుఁడ। వైపంచి కళాప్రదుండ వైతి వటులమా।
వై పంచి కరుణఁ గనుమీ। పా॥ ౬౩.

సోపానము లందురు- క। ర్మోపాస్తిజ్ఞానములు తదుపజీవికి- మో।
క్షోపరిసాధప్రాప్తికిఁ। బా॥ ౬౪.

కాపిల మీమాంసాది క। లాపద్ధతు లెఱుఁగ విషయ లంపటుఁడ నినుం।
గాపుగ నమ్మితిఁ బ్రోవుము। పా॥ ౬౫.

జాపకుఁడఁ గాను-వ్రతదీ। క్షాపరుఁడనుఁ గాను-తావక స్తావకుఁడర్।
నాపోడిమి నీపోడిమి। పా॥ ౬౬.

ఏపూట నైన భవ దుచి। తాపచితి నొనర్చు వ్రతనియతు లిహపరసౌ।
ఖ్యోపచితులై తరింతురు। పా॥ ౬౭.

తాపసుల కైన- మాదృ। క్షాపశదుల కైనఁ-గరుణ మగు మన సది ని।
న్నే పొంది యుండె శరణము। పా॥ ౬౮.

క్రేపు నెడఁ బాయునే పసి। త్రోపుడువడిమైన వెనుకఁ ద్రొతెంచును గా।
కాపగిది విడువకుము నను। పా॥౬౯.

లోప మగునె నాపైని ద। యాపూర మొకింత జిలికినంత ననంతా।
యాపంత మేల మేలుము। పా॥ ౭౦.

లేపంబు లేనివాఁడవు । లే -పంచిన వేడుకం జలింపక - శుపా౹ ।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లాపంబు లేల మేలుము॥

నీ పావనానుకంపా। వైపుల్యమునకు ఘటిల్లు వైఫల్యము త్యాపేక్షఁ దీర్పవైతివి। పా॥

కోప మది యేల-జనిరుజ।కోప-మదిం గని-మదిష్ట మొసఁగుచుఁ-బ్రే కోపముఁ దిలకింపుము ననుఁ। పా॥

నాపాలిటి వేలుప వని। కాపాడుదు వనియుఁ గట్టిగా నమ్మి న్నేపాట నుద్ధరింతువొ। పా॥

నీ పురుషార్థావహ దీ । త్యాపరతం జూప వేల- శరణన్న ను క్షేపించుట నీ కుచితమె। పా॥

ఈపాయము సాపాయము।యోపాయము తదభిమాన-మోరిచ్చినఁ। యోపాయ ముడిపియి మ్మది। పా॥

నీపంపునఁ దిరుగుటయును। నీపెంపునఁ బెరుగుటయును-నీ యు-మో। హాఽపాఘముఁ జేర్పఁ దగునె। పా॥

నాపైఁ దలిర్చిన దయన్।నీ పైదలి కైనఁ దెలిపి-నిజ వృజిన ఛీపై దళింపఁ జేయుము। పా॥

నీపసదనము ధనంబుగ । మాపస దన మురువుఁ జూపు-మ మనుచు దుష్ప్రాపసదనము వేడనె। పా॥

నీ పజ్జలజము లొత్తుచు। నీ పజ్జల నిలిచి కొలిచి - నే నెన్న యాపజ్జలధిఁ దరింతునొ। పా॥

మీపరిచర్య లొనర్చి-స।మీపమున వసింతు-వేరె మేల్గోర -నీ డాపటికిఁ జేర్చుకొనుమీ । పా॥

మాపణముఁ దీర్చి మనుచు-కు।మాపణ మొనరింపుచున్న మా దోషా।రోపణము సేయ కేలుము॥ పా॥

నేపథ్యము తారకమగు।నే-పథ్యము తథ్యమైన దృశిగాక -తనే నైపథ్య ముడిపి -యి మ్మది। పా॥

తీపనమును వినఁబడె-నాక। తేప నముచిరిపున కట్లు దివ్యా ముక్। గోపనము సేయ కొసఁగుము। పా॥

గోపాయితు లగుదురు భవ । ధూపాయితు లయ్యు నీ నీదయచే।గోపాయితు లగు టరుదె। పా॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీపడకటిల్లు నాయెద । నీపడఁతుక నామనీష - నీవే నను చూ ।
పరి నిలిపిమను చుమీ। పా॥ ౮౬.

రేపనుచుఁ గొన్నినాళ్లుక। మాపనుచుం గొన్నినాళ్లు మమ్ముఁ ద్రిప్ప
ం వేళలా- పనుపడనిపు డేలుము। పా॥ ౮౭.

సైఁప దరము గా దింద్రియ ।చాపల్యము-నతుఁడ- మోక్షసామ్రాజ్యర
మా। పెఱుఁగపరతికి ననుఁ జార్చుము। పా॥ ౮౮.

నాపిమ్మట మాన్పఁ దగిన । యేపిమ్మట మీదఁ గోరనెద్దియు- లే దా।
యాపిమ్మట నినుఁ దెగడెద। పా॥ ౮౯.

ఏపాతకమున నైన భ। యాపాతము లేదు-బ్రహ్మహంత వయిన
।న్నే - పరిచరింపుచుంటిని। పా॥ ౯౦.

బాఁపఁడు భూపుఁడు కోమటి । కాఁపఁడు మాలఁ డను భేద కల
గలుగునే। నీపదవి భక్తిసులభము॥ పా॥ ౯౧.

చూపోపమి మోపకు మీ । నాపోషణ వెనుకఁ బెట్టినా వర్థులలో।
పక్షపాత మేమీ। పా॥ ౯౨.

ఓ పంచముఖా యని-ని।న్నేపారిపారిఁ బల్వరించు టెఱిఁగియు-నిపు
డు।గొయ్యా- పల్కరింపవైతివి। పా॥ ౯౩.

కై పెక్కె- ధూర్తబీజము। లూపుచు నున్నఁటివి నిన్నయో- కాకు
న్నక।నాపిలుపున కో యనవే। పా॥ ౯౪.

ఆ పాకరిపుకుమారుఁడు।నీపాక మెఱింగికాదె- నిన్నడఁచి వడిక।
పాశుపతాస్త్రముఁ గొనెఁ। పా॥ ౯౫.

ఆపగనుఁ ఘూను టేమని। యాపగరాని వగ నగజ యలుగుటఁ గ
- నీ।వాపగచే సగ మైతివి। పా॥ ౯౬.

నీపాలయు - నినుఁ జేరిత వ । నీపాలయి తక వరించి -నీకు దయి
తమై। నీపాలయి సగ మయ్యెను। పా॥ ౯౭.

కాదుకా దనంగ కాకపోను
అవును కాద నేటి దణగినగద తాను॥ నాదిప॥ ౩౯

గీ॥ చిక్కులువదలించి చుక్కానియగుదాని
పక్కటిబట్టుక యుండెనేని
తక్కితనకు తానె తథ్యమైవెలుగొందు॥ నాదిప॥ ౪౦

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ పలుకునెంతతడవు పాటింపనదిగాదు
నిలుకడయునుకాదు నెరుకకాదు
పలుకునిలుకడ రెండుభాసిన పైనుండు॥ నాదిప॥
గీ॥ ద్వైతమంచుకొంద రద్వైతమనుచును
పలుకుచుందురంతె బాటగనక
ద్వైతమునునుగాదు అద్వైతమునుగాదు॥ నాదిప॥
గీ॥ పూసలునూటికి వక్కటై సూత్రింబు
మెలగురీతి సృష్టిమేళమించి
అచలబ్రహ్మ మంత టమరినిందుకయుండె॥ నాదిప॥
గీ॥ దొరతనంబుతనకుదొరికెనని వుప్పొంగు
నెవరికన్నదొరయు నెవ్వరైరి
నీరుమీదిబుగ్గ నీరైనచందంబు॥ నాదిప॥
గీ॥ ధనముగలదు నాకుదారిద్రిడితడని
హేరడంబుసేయు నెట్లునతడె
నితడుయానుతాను నెరిగిన అచలమా॥ నాదిప॥

గీ॥ అరుతనూలుపోగు ఆనవాలుగవేసి
బ్రాహ్మడనుచుబల్కు బవిశిమాలి
అచలమయినబయులు కరయావర్ణములేవి॥ నాదిప॥
గీ॥ పలుగురాయి అరుత భద్రింబుగాగట్టి
తెలుపువార భూతితెచ్చిబూసి
కొలుకులెరప్రజాయకూసునె అచలంబు॥ నాదిప॥
గీ॥ తులసిరుద్రాక్షలు తూగాడమెడవేసి,
పత్రిశిఖనుచెవుల బలియబెట్టి
వత్తురెనుములరీతి వప్పునె అచలమై॥ నాదిప॥
గీ॥ కుండకోలచేత కొండికధరియించి
పిండమునురుచోట తిండితినుచు
గండ్లుతేలిభువిని గలయదిరుగుదురింతె॥ నాదిప॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ సృష్టియందుతానుసృష్టిమై యాసృష్టి
నష్టమొందతాను నష్టమవును
సృష్టితాను రెండు దృష్టమైపోగదా॥ నాదిప॥ ౫౧

గీ॥ చదువులకందని సత్తుగాంచెదనంచు
వదరెడినరులన వంధ్యులనుచు
దిరుగువారివెర్రి దెల్పశక్యముగాదు॥ నాదిప॥ ౫౧

గీ॥ గుణమునను చుబల్క గోరనిర్గుణమును
తోడసరుగుగాన తూలిరెండు
బాయకగుణమొకటి భద్రిమై వెల్గుతా॥ నాదిప॥ ౫౨

గీ॥ సృష్టియాడనుంచి దృష్టమైగల్గెను
నష్టమేడనుంచి స్పష్టమయ్యె
సృష్టిదృష్టము మరియు నష్టముగననిది॥ నాదిప॥ ౫౩

గీ॥ ముక్తికలదటంచు మునుకొంద రిలమీద
శక్తికొలది స్మరణభక్తిశాయ
ముక్తిచలనమునకె మొలచింది అచలము॥ నాదిప॥ ౫౪

గీ॥ భూతలమునలోభి బూటకంబుగ చాల
దానధర్మముచేయు దాతవలెను
హేతువెరుగకె మునిచేతిలో బడుటకై॥ నాదిప॥ ౫౫

గీ॥ దానమనగనేమి ధర్మమనగానేమి
దాతయనగనేమి తానునేమి
దానధర్మము దాత తనువన నచలంబె॥ నాదిప॥ ౫౬

గీ॥ దాతగనగ నొకరితరముగా బెట్లన్న
భూతిచేత అగ్ని బుగ్గినట్లు
లోతు తెలియకుండు లోకముల్ నిండుక॥ నాదిప॥ ౫౭

గీ॥ ఉముకలోను బియ్యముత్పత్తి యాయెను
బియ్యముముకలోన బెరిగెచాల
నకటికొకటినంట కొప్పిన విధినుండె॥ నాదిప॥ ౫౮

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ నరులు కర్మములును బుద్ధిగొల్పి సేతురు
స్థిరము గల్గునట్టి తెరువు తమకు
దొరక దెన్నటికిని దొరకు నెమలోకంబు॥ నాదిప॥ ౫౯

గీ॥ ధరను జన్మజన్మతరుణుం డపాయియై
తరిమి జన్మవార్ధి దాటదలచె
నేని స్వప్నవతుగ నౌనది అచలమె॥ నాదిప॥ ౬౦

గీ॥ తులశితావళములు తూగాడ మెడ వేసి
చందనంబు మేన చాల బూసి
పట్టెవర్ధనములు బెట్టిన అచలమా॥ నాదిప॥ ౬౧

గీ॥ భూతిమృత్తికయును బూసి బెట్టుటకును
హేతువేమొ బయలు కేది గలదొ
జాతుల నెటి చలన జాంఝ్ఝూళిక మునింతె॥ నాదిప॥ ౬౨

గీ॥ ఆడదనుచు నంతట మరి మొగవాడనెడు
జాడ చేత సృష్టి సాగుచుండు
ఆడదనగ పురుషుడన బయలు కెట్లొప్పు॥ నాదిప॥ ౬౩

గీ॥ మాటయాడమిగుల మాటయు వెనుకొను
మాటయుడిగెనేని మేటియగును
సూటిదప్పకున్న సుముఖమా బయలదే॥ నాదిప॥ ౬౪

గీ॥ మాటలెల్లతామె మరి నేర్తుమని
పెక్కుబూటకములు బల్కిబోయి యమునిని
వీటిజొచ్చి చాలవిటతాట లవుదురు॥ నాదిప॥ ౬౫

గీ॥ శ్రీలమీదమనసు చిక్కును నర్థంబు
వలను బెనుచుకొంచుఁ వాయుకెపుడు
తలవ డెపుడు బయలుతలచిన అచలమా॥ నాదిప॥ ౬౬

గీ॥ ఆలుమొగడటంచు అటు సంచరింతురు
పాలుమాలియంత ప్రాజ్ఞులగుచు
మూలమేమిలేని మొగడాలు యేర్పడె॥ నాదిప॥ ౬౭

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ పాదు తెలియులేక పరిపరివిధముల
బోవునిం తెబయలు టావుగనడు
తావుగనినబయలు కేవలపూర్ణమె॥ నాదిప॥ ౧౮

గీ॥ వేదశాస్త్రములను వెయ్యాలచదువంగ
వాదభేదములను ఖేదమేల
నోదమేల తాను మునిగినఅచలమే॥ నాదిప॥ ౧౯

గీ॥ పుట్టిచచ్చెననుచు పూనిమోహితులయ్యు
మెట్టు తెలియలేక మిణుకుచుందురి
పుట్టుచావుచలన కట్టడెఅచలమా ॥నాదిప॥ ౨౦

గీ॥ ఘటముమఠములేని ఘటికునా బయలయ్యు
ఘటముదప్పి స్థూలసూక్ష్మగాక
కారణంబు కవల కారణంబై వెల్గు॥ నాదిప॥ ౨౧

గీ॥ కాయమొకరికయిన కమునిల్వనేరదు
మాయనొకరికయిన మరలిపోదు
గానచలనమణుగ కాయమెంతయులేదు॥ నాదిప॥ ౨౨

గీ॥ గోచిపెట్టిపయిని గొప్పశాటీజుట్టి
దండమొకటిపూసి నిండ భూతి
పండువలెనుబూయ పరిపూర్ణబయలవునె॥ నాదిప॥ 23

గీ॥ సారెమీదమన్ను సంఘటించియునాడ
ఘటముయేరుపడెను గాని గగన
మేడదెచ్చియునిచె యేమదిగానరో॥ నాదిప॥ ౨౪

గీ॥ వచ్చినదియుఘటమె వసరబోవుటఘటమె
కానిగగనమొకటి కదిలిరాదు
పోదుతానునిండి పూర్ణమైయుండును॥ నాదిప॥ ౨౫

గీ॥ గంగయాత్రిబోయి ఘనుడయ్యెదనని
వెంగళయ్యతిరుగు వెరవులేక
భంగిముచ్చుజగతి బరతెంచు విధమింతె॥ నాదిప॥ ౨౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ లోకమనగమిగుల లోకములనగను
జోకతోడ చలనచోద్యమిదియు
రానిపోని బయలు రాజమార్గముగాదె ॥నాదిప॥ ౭౭

గీ॥ సూదిదబ్బనంబు సురియవా యినుమని
పల్కులింతె చలనభావమదియె
అచలమిటులుపల్కునౌనె పరిపూర్ణమా॥ నాదిప॥ ౭౮

గీ॥ రంగు గచలమందు లింగమెట్లునుదోచె
సంగమేడనుంచి సాగివచ్చె
లింగసంగిననుట భంగపోవుటలింతె॥ నాదిప॥ ౭౯

గీ॥ మూడునాల్గునయిదు మునునారునేడును
జాడశబళసృష్టిజాలుసుమ్ము
వీడఅచలమెపుడు వెల్గునుబయలయ్యు॥ నాదిప॥ ౮౦

గీ॥ తల్లియనగనేది తండ్రియనగ నేది
అన్నదమ్ములుబిడ్డ లరయనేరి
స్వప్నలబ్ధమింతె సద్గురు అచలమే॥ నాదిప॥ ౮౧

గీ॥ బయలెదానికెందు బదులునొక్కటిలేదు
పూనియత్నముశాయ బోవువెర్రి
తనముచలనమునకె తనుగానుభ్రమబొంది॥ నాదిప॥ ౮౨

గీ॥ జీవుడనుచు నొకటి దేవుడనుచును నొకటి
భావమందుదోచబడిన నతడు
తావుకాంచగలేదు దారిగుంటైనట్లు॥ నాదిప॥ ౮౩

గీ॥ మతములెల్లతమను సతమనితలతురు
మతములోదలసమ్మతంబుగాదె
వెదకి బయలుగనుట విశదమామతమది॥ నాదిప॥ ౮౪

గీ॥ చదువులెల్లచదివి చాలవివేకించి
చెలగిఅర్థములను చాలచెప్పి
గనగజాలరు బయలు ఘనతేమొచదివిన॥ నాదిప॥ ౮౫

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ పెండ్లియాడి చాలబిడ్డలగని కడ
గండ్లబడగకర్మగతులునుండి
నిర్మలంపుదహారమర్మముగనబాయు॥ నాదిప॥ ౬౬

గీ॥ కోరిరాగిమృత్తు కొయ్యరాలునుదెచ్చి
ప్రతిమ లమరజేసి ప్రార్థనందు
నిలిపిపూజలుచేయ నిత్యమా సత్యమా॥ నాదిప॥ ౬౭

గీ॥ దారవిడచి సుతులదాయాదులనువిడచి
తల్లిదండ్రిన్నదమ్ములవిడచి
పోయికొండగుహలపొంచున్న గతియేమొ॥ నాదిప॥ ౬౮

గీ॥ పెద్దలమని వరులగద్దిరింతురుదొరల
వద్దజేరి మదికివలసినట్లు
దిద్దుకొంచుతించు తెరవేమిగాంచిరో॥ నాదిప॥ ౬౯

గీ॥ నరులసేవజేసి నలుగుటకంటెతా
గురుని సేవజేసి గురుతుగాంచి
తెరవుదెలియునపుడె దేదీప్యమై వెల్గు॥ నాదిప॥ ౭౦

గీ॥ పుట్టినపుడె తనకు పూనిపేరెవ్వరో
అట్టిపెరుగుగోత్ర మమరపేరు
కట్టెనిమీదికరుగగా నదియేమాయె॥ నాదిప॥ ౭౧

గీ॥ కుక్క శివుడు, బ్రహ్మఖరము, విష్ణువు కోడి
యిక్కవరయాళబళమేమి చెప్ప
వలెను అచలవస్తు వాంఛింపరాకుండు॥ నాదిప॥ ౭౨

గీ॥ తపములనుచు మిగుల జపములనుచును కొంద
రుపమచేత, శాయు వుచితమగునె
విపినమందు వెన్నెలొప్పిన చందంబు॥ నాదిప॥ ౭౩

గీ॥ ఉపవాసములుజేసి వుందురుపత్రిశమని
కపటకల్మషములు గానలేక
చలనమంతెగాక చర్చింపఅచలమా॥ నాదిప॥ ౭౪

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ సాంఖ్యతారకములు సాధించికొందరు
విద్యకారులగుచు విఱ్ఱవీగి
తథ్యమనుటతమకు తలవంపులెఱుగరో॥ నాదిప॥ ౯౫

గీ॥ ఘటములాన తమరు ఘటికులైయుండుక
హఠముఱాజమనెటి అజపయును
దృఢముగానుబూని త్రోవేమిగాంచిరో॥ నాదిప॥ ౯౬

గీ॥ ముందుజూడతనకు మొనయయినకొనలేదు
వెనుకజూడ మరియుపేరులేదు
ముందువెనకనడుమ మూర్తిభవించె దా॥ నాదిప॥ ౯౭

గీ॥ యేమిశాయవద్దు యెక్కడికిపోవద్దు
ఏమిపలుకవద్దు యెరుకవద్దు
తెలచిమరచియుంట తిన్నటియోగంబు॥ నాదిప॥ ౯౮

గీ॥ వసుధలోన పరిచివార్ధిశశాంకుండు
చన్నయనగ గీతశతక మొకటి
జెప్పెదీనిదెలియకొప్పి బ్రహ్మాంబవును॥ నాదిప॥ ౯౯

గీ॥ ఎంతవాడునైన అంతకుపురిజూచు
పంతగించిపలుకు పలుకులేల
చింతమునిగి మునిగి జీకాకుపడిచచ్చె॥ నాదిప॥ ౧౦౦

గద్యము.

శ్రీవీరమాంబేశ్వర అమృతానందనాథ దివ్యశ్రీపాదుకాధ్యాన శిష్యసుందరరామప్రియశిష్య నిరాకార చన్నయయొక్క గురుపరబ్రహ్మార్పణమస్తు. శ్రీశ్రీశ్రీ

సంపూర్ణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీగురుభ్యో నమః

డబ్బు శతకము

కం॥ శ్రీకరగురు డశరీరగు
లోకములో పాటిబడ్లభవమొండె ని
రాకరు సుందరరాముల
చేకొని పూజింతునెపుడు చెలగినరేండా॥ ౧

కం॥ నాగురువుకరుణచేతను
తాగన తనువేమిలేక తథ్యము వెలిగెన్
బాగుగకోనెటిపురిలో
సూగతి నిటుఁ పరిచిచెన్నసుముఖు నరేండా॥ ౨

కం॥ పరిపూర్ణ బయలుబయులే
పరివాండ్లును లేక తానె సనాతనమై
పరిచిని వెలిగెను చన్నదు
తురియ మతీతమన లేక తొలగిన రేండా॥ ౩

కం॥ కందశతంబును జెప్పెద
పొందిన మమతొదలి పూర్ణమయినదియేమో
కందువసూచననిట్టన
నందక నెలుగొందు వెందు నరేండా॥ ౪

కం॥ డబ్బనిపలికెదసకలము
డబ్బగు దేహములువినియు డబ్బని తెలియున్
డబ్బగునట పరిపూర్ణమె
డబ్బేమియు లేదు వట్టిడబ్బు నరేండా॥ ౫

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క౦॥ డబ్బుసుమీ ప్రకృతియును
డబ్బుసుమీ పురుషుడనగ డబ్బగుమెఱుఁగ
డబ్బుసుమీ యాకలగని
డబ్బుసుమీ సృష్టికలయె డబ్బునరేంద్రా॥ ౬

క౦॥ డబ్బుసుమీ మహాండము
డబ్బగు బ్రహ్మాండమరయు డబ్బండాండం
డబ్బుసుమీ పిండాండము
డబ్బుసుమీ యిట్టిమెరుక డబ్బునరేంద్రా॥ ౭

క౦॥ డబ్బుసుమీ త్రైమూర్తులు
డబ్బుసుమీ అమరవరులు డబ్బగుదనుజుల్
డబ్బుసుమీ భూసురులును
డబ్బుసుమీ నరయునెరక డబ్బునరేంద్రా॥ ౮

క౦॥ డబ్బుసుమీ విష్ణుత్వము
డబ్బగుబ్రహ్మత్వమరయు డబ్బుశివత్వం
డబ్బుసుమీ దైవత్వము
డబ్బుసుమీ తాను తెలియు డబ్బునరేంద్రా॥ ౯

క౦॥ డబ్బుసుమీ భువి జలదము
డబ్బుసుమీ వాయువగ్ని డబ్బగుజలముల్
డబ్బుసుమీ మనసాదులు
డబ్బుసుమీ త్రిగుణములును డబ్బునరేంద్రా॥ ౧౦

క౦॥ డబ్బుసుమీ జ్ఞాతృత్వము
డబ్బుసుమీ మనసుబుద్ధి డబ్బగుచిత్తం
డబ్బుసుమీ యిహామునఃటలు
డబ్బుసుమీ యిట్టితనువు డబ్బునరేంద్రా॥ ౧౧

క౦॥ డబ్బుసుమీ లోకములును
డబ్బుసుమీ వేదములును డబ్బగుశాస్త్రాల్
డబ్బుసుమీ తర్కంబులు
డబ్బుసుమీ భాష్యములును డబ్బునరేంద్రా॥ ౧౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క॥ డబ్బుసుమీ అక్షరములు
డబ్బుసుమీ లిఖితము.లును డబ్బగుచదువుల్
డబ్బుసుమీ పుస్తకములు
డబ్బుసుమీ సూత్రిములును డబ్బనరేందా॥ ౧౩

కం॥ డబ్బుసుమీ స్మృతులన్నియు
డబ్బుసుమీ భాషలెల్ల డబ్బగుదేశాల్
డబ్బుసుమీ చెప్పన్నర
డబ్బుసుమీ యిట్టిభ్రాంతి డబ్బనరేందా॥ ౧౪

కం॥ డబ్బుసుమీ రాజసమన
డబ్బుసుమీ సత్వమనగ డబ్బగునిక్కం
డబ్బు తమోగుణమనగను
డబ్బుసుమీ యివియునరయు డబ్బనరేందా॥ ౧౫

క॥ డబ్బుసుమీ స్థూలంబన
డబ్బుసుమీ సూక్ష్మమనగ డబ్బగునెంతకా
డబ్బుసుమీ కారణమన
డబ్బుమహాకారణంబు డబ్బనరేందా॥ ౧౬

కం॥ డబ్బుసుమీ ప్రాణంబన
డబ్బుఅపానమన మరియు డబ్బువ్యానం
డబ్బు వుదానముమనగను
డబ్బుసమానమును మెరుక డబ్బనరేందా॥ ౧౭

కం॥ డబ్బువుపవాయువులనగను
డబ్బుసుమీ నాగకూర్మ డబ్బగు కుకరం
డబ్బగును దేవదత్తము
డబ్బుధనంజయమనంగ డబ్బనరేందా॥ ౧౮

క॥ డబ్బుసుమీ త్వక్ చక్షుసు
డబ్బుసుమీ శ్రోత్రిములును డబ్బగుజిహ్వాం
డబ్బుసుమీ ఘ్రాణముయన
డబ్బుసుమీ యిట్టివెల్ల డబ్బనరేందా॥ ౧౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ వాక్కనగను
డబ్బుసుమీ పాణియనగ డబ్బగుపాదాల్
డబ్బుసుమీ పాయువుయన
డబ్బగుగుహ్యాంబనంగ డబ్బునరేంద్రా॥ ౨౦

కం॥ డబ్బుసుమీ విశ్వుడనన
డబ్బుసుమీ తైజసుడును డబ్బగుప్రాజ్ఞుం
డబ్బుసుమీ యివిమూడును
డబ్బుసుమీ సత్యమనుట డబ్బునరేంద్రా॥ ౨౧

కం॥ డబ్బగుయిచ్ఛాశక్తియు
డబ్బాజ్ఞానమనుశక్తి డబ్బాక్రియయుం
డబ్బగుశక్తులు మూడును
డబ్బగునివి సత్యమనుట డబ్బునరేంద్రా॥ ౨౨

కం॥ డబ్బగు ధరపైబుట్టుట
డబ్బేపావనమగునిల డబ్బగుతనువుల్
డబ్బభ్రాంతులపారలె
డబ్బగుమనసరయ వట్టి డబ్బునరేంద్రా॥ ౨౩

కం॥ డబ్బుసుమీ కామంబును
డబ్బుసుమీ క్రోధమనుట డబ్బునులోభం
డబ్బుసుమీ మోహంబును
డబ్బగు మదమత్సరమును డబ్బునరేంద్రా॥ ౨౪

కం॥ డబ్బుసుమీ యింద్రియములు
డబ్బుసుమీ విషయములును డబ్బగునెరుకే
డబ్బుసుమీ యిదె కనుమన
డబ్బుసుమీ స్వప్నభ్రమత డబ్బునరేంద్రా॥ ౨౫

కం॥ డబ్బుసుమీ ప్రారబ్ధము
డబ్బుసుమీ సంచితమును డబ్బాగామిణ్
డబ్బుసుమీ తనువనియెది
డబ్బుసుమీ అనుభవమును డబ్బునరేంద్రా॥ ౨౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ స్వప్నంబును
డబ్బుసుమీ జాగ్రితయును డబ్బుసుషుప్తిః
డబ్బుసుమీ తనువరయగ
డబ్బుసుమీ వట్టికలలు డబ్బునరేంద్రా॥ ౨౭

కం॥ డబ్బుసుమీ జీవుండన
డబ్బుసుమీ దేవుడనగ డబ్బదెయిదెన్నర్
డబ్బగు నిటుకనుమనుటలు
డబ్బుసుమీ వట్టిభ్రమయు డబ్బునరేంద్రా॥ ౨౮

కం॥ డబ్బుసుమీ షట్కమలలు
డబ్బుసుమీ నాధిపతులు డబ్బుత్రిగమునల్
డబ్బుసుమీ జపహంసలు
డబ్బుసుమీ అర్పణంబు డబ్బునరేంద్రా॥ ౨౯

కం॥ డబ్బుసుమీ మనసనుటలు
డబ్బుసుమీ నిలువుమనుట డబ్బామనసే
డబ్బగు మనసునునిలచిన
డబ్బమనస్కంబుయనుట డబ్బునరేంద్రా॥ ౩౦

కం॥ డబ్బుసుమీ సోహంబన
డబ్బంసోహమన పెద్దడబ్బగునింతే
డబ్బుసుమీ తనుబ్రహ్మన
డబ్బుసుమీ స్వప్నవెతలు డబ్బునరేంద్రా॥ ౩౧

కం॥ డబ్బుసుమీ పతిపత్నియు
డబ్బుసుమీ సుతులునుతులు డబ్బగుహితులున్
డబ్బుసుమీ వెతలరయగ
డబ్బుసుమీ తానుమొదలి డబ్బునరేంద్రా॥ ౩౨

కం॥ డబ్బుసుమీ సకలంబును
డబ్బుసుమీ బ్రహ్మమనుట డబ్బా తెలివిన్
డబ్బుసుమీ సాక్షనుటలు
డబ్బుసుమీ యిటిభ్రాంతి డబ్బునరేంద్రా॥ ౩౩

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪౧॥ డబ్బుసుమీ తనుగనుమన
డబ్బుసుమీ తననుగనుట డబ్బగునత్తుల్
డబ్బుసుమీ భ్రమలెన్నియు
డబ్బుసుమీ యిట్టికోర్కె డబ్బున రేండా॥

౪౧॥ డబ్బుసుమీ అహమస్మన
డబ్బయమాత్మయనుట డబ్బగునింతే
డబ్బుసుమీ పరిజ్ఞానము
డబ్బుసుమీ తత్త్వమసియు డబ్బున రేండా॥

౪౦॥ డబ్బుసుమీ ఆధ్యాత్మిక
డబ్బతి భౌతికమనంగ డబ్బధిదైవం
డబ్బుసుమీ తాపత్రయ
డబ్బుల బోరలంగ వట్టి డబ్బున రేండా॥

౪౦॥ డబ్బుసుమీ యిడయనగను
డబ్బుసుమీ పింగళనగ డబ్బు సుషుమ్నం
డబ్బుసుమీ కూటత్రయ
డబ్బుసుమీ స్థానమనుట డబ్బున రేండా॥

౪౦॥ డబ్బుసుమీ అన్నమయం
డబ్బుసుమీ ప్రాణమయము డబ్బు మనోమయం
డబ్బుసుమీ విజ్ఞానము
డబ్బానందమయము డబ్బున రేండా॥

౪౦॥ డబ్బుసుమీ నిర్వారిములు
డబ్బంగుష్టమాత్రి డబ్బణువనటల్
డబ్బగునణోరనియ్యము
డబ్బగునివియెల్ల స్వప్న డబ్బున రేండా॥

౪౦॥ డబ్బుసుమీ తలిదండ్రులు
డబ్బుసుమీ సుతులుసతులు డబ్బగునన్నల్
డబ్బుసుమీ ననుజులు మరి
డబ్బుసుమీ వాయువరుస డబ్బున రేండా॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ దేహంబును
డబ్బుసుమీ పొందుటలును డబ్బానందం
డబ్బుసుమీ సుఖదుఃఖము
డబ్బుసుమీ స్వప్నమిదియు డబ్బనరేంద్రా॥ ౪౧

కం॥ డబ్బుసుమీ తంత్రములును
డబ్బుసుమీ యంత్రములును డబ్బగుమంత్రాల్
డబ్బుసుమీ మాహాత్తన
డబ్బుసుమీ భ్రాంతిపడుట డబ్బనరేంద్రా॥ ౪౨

కం॥ డబ్బుసుమీ వర్ణంబులు
డబ్బుసుమీ ఆశ్రమములు డబ్బగుధర్మాల్
డబ్బుసుమీ కర్మములును
డబ్బుసుమీ నిట్టివిపుడు డబ్బనరేంద్రా॥ ౪౩

కం॥ డబ్బుసుమీ గృహస్థన
డబ్బుసుమీ బ్రహ్మచర్య డబ్బగుయతియున్
డబ్బుసుమీ అవధూతన
డబ్బుసుమీ యిట్టివెల్ల డబ్బనరేంద్రా॥ ౪౪

కం॥ డబ్బుసుమీ వూర్ధ్వరేతయు
డబ్బుసుమీ మానులనుట డబ్బాకోర్కెల్
డబ్బంతర్ముఖు లనుటయు
డబ్బుమహాత్ములు ననంగ డబ్బనరేంద్రా॥ ౪౫

కం॥ డబ్బుసుమీ చిద్బిందువు
డబ్బుసుమీ చిత్కళయును డబ్బానందం
డబ్బుసుమీ చిన్మూర్తియు
డబ్బుసుమీ చిన్మయంబు డబ్బనరేంద్రా॥ ౪౬

కం॥ డబ్బుసుమీ చిత్తగుటలు
డబ్బుసుమీ సత్తుయనుట డబ్బానందం
డబ్బుసుమీ చిత్స్వరూపము
డబ్బుసుమీ స్వప్నమిదయు డబ్బనరేంద్రా॥ ౪౭

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ అశ్వత్థము
డబ్బుప్రదక్షిణము పెద్దడబ్బు చాంద్రాయణముల్
డబ్బుసుమీ ఫలమనుటలు
డబ్బుసుమీ భక్తిముక్తి డబ్బునరేంద్రా॥ ౪౮

కం॥ డబ్బుసుమీ కులగోత్రం
డబ్బుసుమీ నియమకర్మ డబ్బాచారం
డబ్బుసుమీ తనువనుటలు
డబ్బుసుమీ సత్యమనుట డబ్బునరేంద్రా॥ ౪౯

కం॥ డబ్బుసుమీ సద్గోష్ఠియు
డబ్బగుదుర్గోష్ఠి మంచి డబ్బగుయెరుకే
డబ్బుసుమీ సాఫల్యము
డబ్బుసుమీ అయనమనుట డబ్బునరేంద్రా॥ ౫౦

కం॥ డబ్బుసుమీ యినశశియును
డబ్బుసుమీ వుదయమవుట డబ్బస్తమయం
డబ్బుసుమీ గ్రహణంబును
డబ్బుసుమీ పట్టువిడుపు డబ్బునరేంద్రా॥ ౫౧

కం॥ డబ్బుసుమీ స్త్రీ పురుషులు
డబ్బుసుమీ హితము పెంచు డబ్బిడు సుఖముల్
డబ్బుసుమీ గర్భముయన
డబ్బుసుమీ జననమనుట డబ్బునరేంద్రా॥ ౫౨

కం॥ డబ్బుసుమీ యిహయోగము
డబ్బుసుమీ పరమదెంత డబ్బవుతాన్ల్
డబ్బొట్టి భ్రమలు దగులుట
డబ్బుసుమీ యిట్టిమనసు డబ్బునరేంద్రా॥ ౫౩

కం॥ డబ్బుసుమీ ప్రతిమార్చన
డబ్బుసుమీ భక్తిపూజ డబ్బవసరముం
డబ్బుసుమీ తృప్తాస్తన
డబ్బుసుమీ యిట్టిభ్రమత డబ్బునరేంద్రా॥ ౫౪

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ భక్తనటలు
డబ్బుసుమీ ముక్తియనుట డబ్బగుభుక్తిన్
డబ్బుసుమీ తలపోతలు
డబ్బుసుమీ తానసేది డబ్బునరేందా॥ ౫౫

కం॥ డబ్బుసుమీ దొరతనమన
డబ్బుసుమీ స్వేచ్ఛయిడుట డబ్బు సుఖంబౌ
డబ్బుసుమీ తన్మయమన
డబ్బుసుమీ మరచియుంట డబ్బునరేందా॥ ౫౬

కం॥ డబ్బుసుమీ విత్తనగను
డబ్బుసుమీ చెట్టుయనగ డబ్బగుశాఖల్
డబ్బగుపుష్పఫలంబుల్
డబ్బగుచవులరయ వట్టిడబ్బునరేందా॥ ౫౭

కం॥ డబ్బుసుమీ పుణ్యంబును
డబ్బుసుమీ పాపమనుట డబ్బధిపతెనర్గా
డబ్బుసుమీ పరిపాలన
డబ్బుసుమీ భ్రిమయు కానిడబ్బునరేందా॥ ౫౮

కం॥ డబ్బుసుమీ నాదంబును
డబ్బుసుమీ బిందువరయ డబ్బగుకళయున్
డబ్బగు పొందియుమరచుట
డబ్బుసుమీ యిట్టికలయు డబ్బునరేందా॥ ౫౯

కం॥ డబ్బుసుమీ పంచాక్షరి
డబ్బుపదేశంబుయనగ డబ్బుతరింపున్
డబ్బుసుమీ పరమార్థము
డబ్బుసుమీ యిట్టికలలు డబ్బునరేందా॥ ౬౦

కం॥ డబ్బుసుమీ దారీషణ
డబ్బు ధనీషణము మిగుల డబ్బగుపుత్రిల్
డబ్బుసుమీ కాపేయము
డబ్బుసుమీ తెలిసితనిన డబ్బు...

SRI JAGADGURU VISHWARADHYA
SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ వైకుంఠము
డబ్బుసుమీ కైలసంబు డబ్బుజుపురమున్
డబ్బుసుమీ విష్ణుపదము
డబ్బుసుమీ యిట్టిభ్రిమలు డబ్బునరేండ్రా॥ ౬౨

కం॥ డబ్బుసుమీ ఋష్యాదులు
డబ్బుసుమీ మౌనులెల్ల డబ్బజగరుడున్
డబ్బుసుమీ శుద్ధక్రియ
డబ్బుసుమీ సిద్ధులనుట డబ్బునరేంద్రా॥ ౬౩

కం॥ డబ్బుసుమీ అస్త్రింబులు
డబ్బుసుమీ మంత్రిములును డబ్బుప్రియోగాల్
డబ్బుపసంహారమునన
డబ్బుసుమీ యిట్టిభ్రిమలు డబ్బునరేంద్రా॥ ౬౪

కం॥ డబ్బుసుమీ వైరాగ్యము
డబ్బుసుమీ పూజలనుట డబ్బగుపత్రిన్
డబ్బుసుమీ నైవేద్యము
డబ్బుసుమీ యిట్టిభ్రిమత డబ్బునరేంద్రా॥ ౬౫

కం॥ డబ్బుసుమీ ఆసనములు
డబ్బుసుమీ దృక్కుదెలియ డబ్బగుపాపల్
డబ్బుసుమీ దృశ్యమునన
డబ్బుసుమీ తనుణమనుట డబ్బునరేంద్రా॥ ౬౬

కం॥ డబ్బుసుమీ సాంఖ్యంబును
డబ్బుసుమీ తారకమును డబ్బమనస్కం
డబ్బుసుమీ యోగంబులు
డబ్బుసుమీ భ్రింతివెతలు డబ్బునరేంద్రా॥ ౬౭

కం॥ డబ్బుసుమీ పగలనగను
డబ్బుసుమీ రాత్రియనుట డబ్బగు నినుడుం
డబ్బగు శశితారకములు
డబ్బగు నిటువంటిభ్రిమత డబ్బునరేంద్రా॥ ౬౮

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ పాడ్యమియున
డబ్బమవసయునగమరియు డబ్బగునిక్కం
డబ్బుసుమీ పౌర్ణమియును
డబ్బుసుమీ యిట్టిచూపు డబ్బునరేంద్రా॥ ౧౯
కం॥ డబ్బుసుమీ పూరకమును
డబ్బుసుమీ కుంభకమును డబ్బగుహంసల్
డబ్బుసుమీ రేచకమును
డబ్బుసుమీ తరుణమనుట డబ్బునరేంద్రా॥ ౨౦
కం॥ డబ్బుసుమీ భ్రూమధ్యము
డబ్బుసుమీ గంగయమున శాంభవమింతే
డబ్బుసరస్వతియగును
డబ్బగుపరచెదెయిట్లు డబ్బునరేంద్రా॥ ౨౧
కం॥ డబ్బుసుమీ శివలింగము
డబ్బుసుమీ తానుపుటక డబ్బగుతనువుం
డబ్బుసుమీ నామంబును
డబ్బుసుమీ రూపమనుట డబ్బునరేంద్రా॥ ౨౨
కం॥ డబ్బుసుమీ వారణాసి
డబ్బుసుమీ గంగయనుట డబ్బగుగయయుం
డబ్బుక ప్రియాగయునన
డబ్బుసుమీ నిట్టువరయ డబ్బునరేంద్రా॥ ౨౩
కం॥ డబ్బుసుమీ శ్రీరంగము
డబ్బగురామేశ్వరంబు డబ్బయోధ్యం
డబ్బుసుమీ శ్రీకూర్మము
డబ్బుజగన్నాథమరయ డబ్బునరేంద్రా॥ ౨౪
కం॥ డబ్బుసుమీ తిరుపతియును
డబ్బగుపర్వతము కంచి డబ్బగుచియ్యాల్
డబ్బుఅహోబలమెన్నగ
డబ్బున నివిమెన్ననేల డబ్బునరేంద్రా॥ ౨౫

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ మానసమును
డబ్బుసుమీ బాహ్యమనుట డబ్బనుపూజల్
డబ్బుసుమీ శ్రవణమనం
డబ్బుసుమీ ధ్యానమనన డబ్బున రేండాౕ॥ ౭౬

కం॥ డబ్బుసుమీ యజ్ఞములును
డబ్బుసుమీ యాగములును డబ్బాక్రియల్
డబ్బుసుమీ మోక్షంబును
డబ్బుసుమీ యిట్టివాంఛ డబ్బున రేండాౕ॥ ౭౭

కం॥ డబ్బుసుమీ దానంబులు
డబ్బుసుమీ ధర్మములును డబ్బఅధర్మం
డబ్బేపరవుపకారము
డబ్బను నీభ్రమతలెల్ల డబ్బున రేండాౕ॥ ౭౮

కం॥ డబ్బుసుమీ మన్త్రములు
డబ్బుసుమీ త్రైమతాలు డబ్బగు గతులుం
డబ్బగు దీటునీమకగుట
డబ్బుసుమీ భ్రాంతిపారల డబ్బున రేండాౕ॥ ౭౯

కం॥ డబ్బుసుమీ సాలోక్యము
డబ్బగు సామీప్యమనుట డబ్బారూపం
డబ్బుసుమీ సాయుజ్యము
డబ్బుసుమీ పొందుననుట డబ్బున రేండాౕ॥ ౮౦

కం॥ డబ్బుసుమీ సద్బ్రహ్మము
డబ్బుసుమీ సచివమనుట డబ్బనహరియుక్
డబ్బగు హరిశ్చంద్రిన
డబ్బగుపరమస్వరాట్టు డబ్బున రేండాౕ॥ ౮౧

కం॥ డబ్బుసుమీ యెరుకయయన
డబ్బుసుమీ మరపుయనుట డబ్బగు తానుక్
డబ్బగు సత్తనచిత్తన
డబ్బు సదానందమనుట డబ్బున రేండాౕ॥ ౮౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ పర్వములును
డబ్బుసుమీ తెలిసినడక డబ్బాకర్మం
డబ్బుసుమీ తెరువనుటల్
డబ్బుసుమీ తనకనేది డబ్బనరేంద్రా॥ ౮౩

కం॥ డబ్బగు గంగానర్మద
డబ్బగు కావేరి సింధు డబ్బాకృష్ణా
డబ్బగు గోదావరియును
డబ్బగు నివి దోపదట్టి డబ్బనరేంద్రా॥ ౮౪

కం॥ డబ్బగు రాలును కొయ్యలు
డబ్బగు తామ్రమును వెండి డబ్బామృత్తుల్
డబ్బగు పసిడియుననగన్
డబ్బగు దైనములుననుట డబ్బనరేంద్రా॥ ౮౫

కం॥ డబ్బుసుమీ నిముసముదున
డబ్బుసుమీ కాష్టయనగ డబ్బాకళయున్
డబ్బుసుమీ క్షణమనునది
డబ్బుసుమీ ఘడియయనగ డబ్బనరేంద్రా॥ ౮౬

కం॥ డబ్బుసుమీ ముహూర్తము
డబ్బుసుమీ యామమనగ డబ్బాదివసమ్మున్
డబ్బుసుమీ పక్షంబన
డబ్బుసుమీ మాసమనగ డబ్బనరేంద్రా॥ ౮౭

కం॥ డబ్బుసుమీ రాసులుమున
డబ్బుసుమీ ఋతువులనగ డబ్బయనములున్
డబ్బుసుమీ వత్సరములు
డబ్బుసుమీ యిట్టిభ్రమత డబ్బనరేంద్రా॥ ౮౮

కం॥ డబ్బగుదాకడ పోకడ
డబ్బాకచో స్థానమనుట డబ్బగుమెరుకల్
డబ్బగు తన్మోదలరయుగ
డబ్బగునిటు సత్యమనుట డబ్బనరేంద్రా॥ ౮౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ శ్రుత్తనుటలు
డబ్బుసుమీ తృష్ణయనగ డబ్బాభుక్తిన్
డబ్బుసుమీ తృప్తాస్తన
డబ్బుసుమీ ఆమెననుట డబ్బున రేండార్॥ ౯౦

కం॥ డబ్బుసుమీ చిరకాలము
డబ్బుసుమీ యుగములరయ డబ్బగుకల్పాల్
డబ్బుసుమీ రుషిమానము
డబ్బుసుమీ నిట్టివరయ డబ్బున రేండార్॥ ౯౧

కం॥ డబ్బుసుమీ నాచకమును
డబ్బుసుమీ భావమనుట డబ్బవుదృక్కుల్
డబ్బటుగా భ్రిమబొందుట
డబ్బుసుమీ తానుమొదలి డబ్బున రేండార్॥ ౯౨

కం॥ డబ్బుసుమీ స్వర్గముయున
డబ్బుసుమీ మర్త్యమనుట డబ్బగునిక్కం
డబ్బగు పాతాళంబును
డబ్బగునిటు తెలియు తెలివి డబ్బున రేండార్॥ ౯౩

కం॥ డబ్బుసుమీ భువనంబులు
డబ్బుసుమీ మండలములు డబ్బవుదిక్కుల్
డబ్బుసుమీ మేరువయును
డబ్బుసుమీ విష్ణుపదము డబ్బున రేండార్॥ ౯౪

కం॥ డబ్బుసుమీ దిక్పతులును
డబ్బుసుమీ దిగ్గజములు డబ్బవుదిక్కుల్
డబ్బుసుమీ భ్రిమలిన్నియు
డబ్బగు తెలిసేటి తెలివి డబ్బున రేండార్॥ ౯౫

కం॥ డబ్బుసుమీ యిందర్జాలము
డబ్బగు మహేంద్రజాలం డబ్బగుటక్కున్
డబ్బుటమూర్ గజకరణము
డబ్బగు గోకర్ణమరయ డబ్బున రేండార్॥ ౯౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ డబ్బుసుమీ శబ్దంబును
డబ్బుసుమీ స్పర్శయనగ డబ్బగురూపం
డబ్బుసుమీ రసమనుటలు
డబ్బుసుమీ గంధమనుట డబ్బునరేంద్రా॥ ౯౭

కం॥ సర్వభ్రాంతియు తొలగగ
సర్వము రహితమునుచాయు సద్గురువచలం
సర్వము సందుకయుండెను
సర్వము నెరుగకను బయలె సతమునరేంద్రా॥ ౯౮

కం॥ యోచనలు యేమిలేకను
తోచక పరిపూర్ణమగుచు తుదమొదలనకన్
సూచింపరానిదేమో
తోచక వెలుగొందుచుండె తాను నరేంద్రా॥ ౯౯

కం॥ యీశతక మెవడుచదివిన
ఆశలువదిలి అచలుడగుచు అశరీరుడునా
నాశనజననములేకను
యీశుడునై నిండివెలుగు నెందునరేంద్రా॥ ౧౦౦

శ్రీమదచలగురు పాటిబండ్ల సుందరరామ పరబ్రహ్మార్పణమస్తు.

డబ్బుశతకము సంపూర్ణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీగురుభ్యో నమః

సుందరరామచంద్ర శతకము

గీ॥ శ్రీకరంబైన సత్యమసింధుచంద్రు
డప్పగురుమూర్తి నాత్మలో నమరనిల్పి
గీతశతకంబు రచియింతు కేవలముగ
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧

గీ॥ పరమపరుడైన గురువరు పాటిబండ్ల
జలధిసుందర రామచంద్రసేటికృతిని
నొప్పితను పరిచిచన్నయ్య జెప్పితిటుల
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౨

గీ॥ అచలమున్నది యనిచెప్ప నాయు నెవరొ
యచటలేదాయ నచలమే యెఱుకలేక
సత్యమప్పయ్యశాస్త్రియె వసుధగురుడు
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౩

గీ॥ దేహమందున దేవుండు తేజరిల్లు
ననుచు జనులెల్ల నందురు నరయలేక
దేహమునులేక యున్నదె దేవుడయ్యె
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౪

గీ॥ ఆకసంబులో గోడయు నమరియుండు
గోడలోపల నాకసం బదిరియుండు
గోడరీతిని జగములు గూలిచనును
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౫

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ గోడలేకున్నయప్పుడె గుణములేక
నున్న దాకసమని తెలిసియున్నవాని
బ్రహ్మమని తెలిసి తానును బ్రతుకవలదె
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౬

గీ॥ తెలివి బ్రహ్మంబుయందురు తెలియలేక
గురుని జేరకవున్నట్టి గుణముసుమ్ము
తరచ తెలివికి దేహంబు దాటగాదె
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౭

గీ॥ గుణము నిర్గుణమున్నదే గుణముసుమ్ము
అట్టి గుణహీనుడేకద ఆత్మవేత్త
అతని జేరక అబ్బునే అమలపథము
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౮

గీ॥ దేహి దేహంబు రెండును దేముడయ్యె
దేహి దేహంబులేకున్న దేముడేడి
గురుడె దేముడు తలపోయ గుణముగల్గె
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౯

గీ॥ చెట్టులో విత్తుబుట్టియు జెలగినటు
విత్తులో జెట్టుబుట్టియు వెలసినట్లు
జగము సంకేతనామమై జెలగుచుండు
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧౦

గీ॥ మతములనియేటి సంకెళ్ళమతదగిలి
వదులుకోలేక వదరెటివాదులకును
విడవబడదయ్యె విడిపోవు విధముగనక
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧౧

గీ॥ తల్లిదండ్రులె దేవుళ్ళు తలచిచూడ
తల్లిప్రకృతియు పురుషుండు తండ్రియయ్యె
తాను రెండునుతగిలిన తనువుయయ్యె
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ దేవజీవులభ్రాంతిని దెలిసియున్న
వాడు మొవడని తెలియక వసుధలోన
చెప్పుచుందురు జనులకు చెనటిమతులు
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧౩

గీ॥ తమకు మూలంబులేదనే తలపులేక
తగులుకున్నారు తనువుల తలచిచూడ
కలలగూడిన దేహముల్ గలిగెనయ్యా
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧౪

గీ॥ కలలోమేల్కొన్న దేహంబు కలదెచూడ
మేలుకొన్నట్టి దేహంబు మెలగుటెట్లు
యెట్లువచ్చెనో తెలియంగ యెనసుగలదు
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧౫

గీ॥ తత్వదృష్టినచూచిన తానులేని
తత్వమైయుండునట్టి తత్వంబుగనిన
తత్వవేదిని గురునిగా దలపవలదె
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧౬

గీ॥ ఎచటజూచిన నచటను యేర్పడంగ
యుండు బ్రహ్మంబు నిండుక యొండులేక
నదియు కారణగురుమూర్త్యనుగ్రహమున
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౧౭

గీ॥ రాతప్రతిమను చెక్కిన రాయిగాదె
రాయినరికిన ప్రతిమయు రాలిపోదె
దేహిదేహంబు నట్లుగా తెలియుడిలను॥ రాజ॥ ౧౮

గీ॥ కారణుండగు గురుమూర్తి కరుణవార్ధి
నోలలాడక తగాగన నుచితమగునె
వెర్రిపెర్రియు భ్రమలనెతవిలెకాని॥ రాజ॥ ౧౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ కుంఠితముగాని వై కుంఠకుధరమందు
కుదిరియుండియు తాను లేకున్నయునికి
తెలియనేరక భ్రమలచే దిరిగిరకట॥ రాజ॥ ౨౦

గీ॥ తన్నుగన్నట్టిదేకదా తల్లిచూడ
తానుగన్నట్టిదేకదా తనయుడరయ
యిట్టిదృక్కునచూచిన యిహముపిడునె॥ రాజ॥ ౨౧

గీ॥ కల్లనిజమును రెండును గలుగజేసి
బోధచేతురు తాము బుధులమనుచు
పోయే దేహంబులనుచెప్ప పొందుపడునె॥ రాజ॥ ౨౨

గీ॥ యేమియై పుట్టెతానును యెట్లుపెరిగె
యెట్లునశియించె ముందలిబొందు తాను
మూలమిదియని తెలియరు మూర్ఖజనులు॥ రాజ॥ ౨౩

గీ॥ మాటలనుకొన్ని నేర్చియు మహినికొంద
రార్యజనుల మటంచును యవనిలోన
తామె బ్రహ్మంబుకనిచెప్ప తగులుకొనరో॥ రాజ॥ ౨౪

గీ॥ నేతినేతేతి వాక్యముల్ నెళవుగాను
చెప్పచుండుకు లోకుల జెరచుకొరకు
అంగముల్ తోటి తాము అరుగుచుండు॥ రాజ॥ ౨౫

గీ॥ ఆత్మభ్రమయనుట యొప్పునె ఆర్యులకును
త్రాడు బ్రమసిందె పాముగా తనకుతానె
యిట్టి దృష్టాంతములనాత్మయిముడునయ్య॥ రాజ॥ ౨౬

గీ॥ తాను తెలిసిన బ్రహ్మమై తానెనిలచు
ననెడి శాస్త్రంబులెల్లను నమ్మినారు
తన్ను తెలిసిన దేహంబు తప్పిపోదె॥ రాజ॥ ౨౭

గీ॥ విననిచూడని అచలంబు వేద్యమనుట
వినెడిచూచెటి చలమును వేద్యమనియె
దీనిమర్మంబు గురునిచే తెలియవలయు॥ రాజ॥ ౨౮

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ చంచలము చెప్పినవియెల్ల చలనమయ్యె
చలనమునులేని అచలంబు చెప్పలేదు
అనుచు గురురూపమైవుండు అచలమూర్తి॥ రాజ॥ ౨౯

గీ॥ అచలమున్నదియని చెప్ప అచలమైన
వేదశాస్త్రంబు లందున వెదకికనని
తానె బ్రహ్మంబుయని చెప్ప తరుచుగాను॥ రాజ॥ ౩౦

గీ॥ అచలమందున చంచల మతుకుటెట్లు
తన్నుగనరాని శాస్త్రముల్ తరుచుగాను
బ్రహ్మమిట్టని బల్కుదా బ్రహ్మమగునె॥ రాజ॥ ౩౧

గీ॥ తల్లిదండ్రియు దిన్నట్టి దదియునెల్ల
దేహ దేహంబులై యుండె తెలియరయ్య
తన్నుదెలసుట యింతగా దలచవలదె॥ రాజ॥ ౩౨

గీ॥ తన్నుదెలిసిన వాడెవడు తానుయెవడు
సోహమని చెప్పచుందురు చోద్యముగను
తాను సోహమ్యేటివాడనే తలపులేక॥ రాజ॥ ౩౩

గీ॥ దేహముల్ జెప్ప కల్పనల్ దేహములకు
నమ్మికైవుండు జగముల నమ్మికగును
అచలమును చెప్పినసుటకు సలవియగునె॥ రాజ॥ ౩౪

గీ॥ పాలునీరును నొక్కటై పరిణమించు
కరణిబ్రహ్మంబులో మాయకలసెనట్లె
మాయబ్రహ్మనుకలసియు మసలుటెట్లు॥ రాజ॥ ౩౫

గీ॥ నీటబుట్టిన పువ్వును నీటగలసి
నీరుఅయినట్లు నీజములోనిబ్బమనుచు
మాయమును తెల్పి జగములో మాసిపోదె॥ రాజ॥ ౩౬

గీ॥ కలలోజగములు కాన్పించుకరణిజూచి
బ్రతుకనేర్చినవారలు బ్రహ్మవిదులు
వారిజేరినవారికి వదలుజగము॥ రాజ॥ ౩౭

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ కొండ గిరియన శైలంబు గుట్టయనగ
బరగుసాంకేతికముగరీతి ప్రబలెశిలయు
శిలయుసంకేతమదిగను సిద్ధపురుషు॥ రాజ॥ ౩౮

గీ॥ హస్తకంకణములు శృంగరంబులనుచు
భూస్థలంబున పాతాళభూమి దివిని
ప్రబలుటయు నింతె వలదనిపలుకులేల॥ రాజ॥ ౩౯

గీ॥ ధోవతియు చీరరేకను దుప్పటనుచు
పలుకుపలుకులు మృషలవి బాటగాదు
ప్రత్తియనసవె బ్రహ్మంబు భ్రాంతివదునె॥ రాజ॥ ౪౦

గీ॥ ముంత చట్టియు కడవయు మూకుడనుచు
రంతె సత్తును మృత్తికెయనుచుగనుట
బ్రహ్మవేత్తలుదలచరు ప్రజ్ఞగాను॥ రాజ॥ ౪౧

గీ॥ ప్రత్తిశిలకును మన్నుకుపైడికట్లు
భిన్నసాంకేతనామముల్ బ్రబలుచుండు
పాంచభౌతికధర్మంబబద్ధమగుచు॥ రాజ॥ ౪౨

గీ॥ తారకమనస్కసాంఖ్యముల్ తలచిచూడ
దృశ్యములునయ్యె నవియెల్ల నశ్యముగను
శాశ్వతంబన్న తానసెసరణిగాదు॥ రాజ॥ ౪౩

గీ॥ సగుణనిర్గుణసాక్షిగా తలపుచుండె
తాను సాక్షిని చెప్పను తరచుగాను
తానులేకున్నతలపుయే తలపులేక॥ రాజ॥ ౪౪

గీ॥ తానుపుట్టకమును నేదితలచిచూడ
తానుపోయిన వున్నదితలపులేదు
మధ్యవచ్చిన దిదియని మమతవిడరు॥ రాజ॥ ౪౫

గీ॥ బ్రహ్మవేత్తలుపల్కెడిప్రజ్ఞచేత
బ్రహ్మగనవచ్చునని మెటి బ్రమలపెట్టు
బ్రహ్మవిషయంబుగాచూచు ప్రజ్ఞయట్లు॥ రాజ॥ ౪౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ గోచరంబును లేక యగోచరంబు
నైన పార్రబ్ధమున కెట్లు నందునయ్య
అచలమిట్టిదియని యతని యందురయ్య॥ రాజ॥

గీ॥ మాటలో బ్రహ్మమిముడు నె మామతగాక
గురునికృపచేత క్షణములో గుఱుతుగనక
శ్రవణకర్మంబుచే చిక్కి చెప్పవెట్లు॥ రాజ॥

గీ॥ ఆదిఅంతంబు లేకుండు అచలమునకు
చలనమునకు నాదియంతంబు జలగుచుండు
చలనమేరీతి అచలమా చెప్పరయ్య॥ రాజ॥

గీ॥ తనువులును తనకునైదును తగిలెనంచు
చెప్పచుండును తెలివియు జగములందు
కలలో దేహంబుగలిగితె కలగలేదె॥ రాజ॥

గీ॥ కలలోకనుగొన్న తనువులు కల్లయనుచు
మేలుకొన్నట్టి దేహముల్ మెచ్చుగాను
చెప్పనటువంటి దేహముల్ చెడగలేదె॥ రాజ॥

గీ॥ జ్ఞానమందురు కొంద రజ్ఞానమనుచు
దీనికని తెలుసు తెలివిని తెలిసినట్లు
తెలివియేమియు లేకున్న తెగును జగము॥ రాజ॥

గీ॥ కండ్లగన్నట్టి రూపులు గనును చెవులు
చెవులువిన్నట్టి శబ్దముల్ చెప్పెదృక్కు
దృక్కుగనినట్టి స్పర్శయు త్వక్కు యెరుగు॥ రాజ॥

గీ॥ జాగ్రితందున జగములు జలగునట్లు
నిద్రయందున స్వప్నమై నిలచియుండు
యెవరు జేసిరో యింతని యెరుగరకట॥ రాజ॥

గీ॥ బ్రహ్మ సృష్టికి కర్తని భ్రమసినారు
తాను లేకున్న బ్రహ్మెడ తలచిచూడ
దృక్కుతానయ్యె బ్రహ్మంబు దృశ్యమయ్యె॥ రాజ॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ బ్రహ్మవిష్ణువు రుద్రుండు ప్రాణులెల్ల
అన్నమైయున్న దనుకోరు అవనిలోన
అన్నమును లేకయున్నదే అచలమయ్యె॥ రాజ॥ ౫౬

గీ॥ తల్లిగర్భంబునందున తాను వెడలి
వచ్చినప్పటిభాషకు వదరవలదె
భ్రాంతిభాషల శాస్త్రాల భ్రమలపడిరి॥ రాజ॥ ౫౭

గీ॥ తాను వకొన్ని శాస్త్రముల్ తిగనుజెప్పి
వకరు చెప్పినశాస్త్రముల్ వదరుకొంచు
నిద్రబోయిన వున్నవే నిలచిఅవియు॥ రాజ॥ ౫౮

గీ॥ చెవుల యేమియు విన్నారొ చెప్పరదియు
చెవులవినకున్న అచలంబు చెప్పలేదు
అనెటి అనుమానమెవరికి అట్టెచూడ॥ రాజ॥ ౫౯

గీ॥ హంసబోయినదేహంబు అట్టెనిలుప
అజునకైనను తరమౌన అరసిచూడ
సోహమన్నది హంసగా చోద్యమరయ॥ రాజ॥ ౬౦

గీ॥ కామమును కూడదందురు కపటయుక్తి
మోక్షమునుగోర కామంబు మోసమగునె
మాయ మోక్షంబు అనిచెప్ప మాయగాదె॥ రాజ॥ ౬౧

గీ॥ నా ల్గవస్థలదేహంబు నడచుచుండి
మోక్షమేమున్నదనుకొని మోదమంది
వుండివున్నారు వుత్తముల్ వుర్వియందు॥ రాజ॥ ౬౨

గీ॥ ఆశ్రమంబులు వర్ణముల్ అరసిచూచి
దేహమందున కలదని తెలివిలేక
బయలవర్ణంబులను వినగ బరగినారు॥ రాజ॥ ౬౩

గీ॥ నాదధ్యానంబుజేసిన నరులకెల్ల
విడువబడదయ్యె దేహంబు వినుటవలన
యేమిలేకున్న దేహంబు యేమిసేయు॥ రాజ॥ ౬౪

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ సర్వగతమైన అచలుడు సత్తుచిత్తు
అదియుగాగన గిలుగ ఆనందమనుచు
దేహమున్నట్టులను చెప్పెదేముడంచు॥ రాజ॥ ౬౫

గీ॥ రాజమార్గంబు తెలియక రాజ్యమందు
దోవదప్పియు నడచేరు దొరలమనుచు
తాళమున్నట్టి దర్వాజతగులుకొసిరొ॥ రాజ॥ ౬౬

గీ॥ జగములందున అశరీరి జలగుటెట్లు
వాని కులగోత్రమాచార వర్ణమేది
అనుచు వెతుకంగ కనుపడు నవనిలోన॥ రాజ॥ ౬౭

గీ॥ శ్రవణధ్యానంబు మననాదిశ్రమలబెట్టి
చెప్పుచుందురు గురువులు చెంతజేరి
అనుభవముచెప్ప అచలంబు అబ్బునయ్య॥ రాజ॥ ౬౮

గీ॥ అనుభవంబుగ జెప్పేరు ఆత్మనెపుడు
అన్నమేనయ్య భక్షింప ఆకటికిని
అన్నమేలేదె జగముల నాశమించి॥ రాజ॥ ౬౯

గీ॥ తలను గడ్డానరోమముల్ తగనుబెంచి
తిరుగుచుందురు యోగులు తిప్పటలను
బొచ్చుబెంచిన యోగంబు బొందగలదె॥ రాజ॥ ౭౦

గీ॥ మంత్రిలయ హటయోగుల మంచుమహిని
ఇంద్రజాలంబు జూపిన యీశుడగునె
పొసగబట్టుండ యోగముల్ పొందనగునె॥ రాజ॥ ౭౧

గీ॥ తండ్రిశుక్లంబు యెరుకను తానునయ్యె
తల్లిరక్తంబు దానికి తనువుయయ్యె
దేహి దేహంబు లిట్లని తెలియలేరు॥ రాజ॥ ౭౨

గీ॥ ఇల్లువాకిలి యిల్లాలు యిష్టమనక
విడచి తిరిగిన తన్నుదా విడువగలదె
తన్నువిడుపించె గురువును తలపవయ్య॥ రాజ॥ ౭౩

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ పాంచభౌతిక మయమై ప్రపంచమొప్పె
పంచభూతాంశలివి తానె బ్రహ్మమనుచు
పలుకు భూతాంశులనుగాదె బ్రహ్మమగునె॥ రాజ॥ ౨౪

గీ॥ పుట్టుటయు గిట్టుటయు రెండు బొరయనట్టి
మార్గమెరిగించునది బ్రహ్మమార్గమనెటి
దేహి దేహంబు గాకుండె తెలుసునయ్యా॥ రాజ॥ ౨౫

గీ॥ వావివరుసలతో చాల వొప్పచుండి
దేహమునకైన దేహియు తెలుసుకొన్న
లోకసంకేతముః తాను లోలుడయ్యె॥ రాజ॥ ౨౬

గీ॥ గాఢమైనట్టి సుప్తిని గలిగియుండె
కారణంబైన బ్రహ్మమా కరణియనుచు
పలుకబడుటెట్లు పలుకుల పలుకబడునె॥ రాజ॥ ౨౭

గీ॥ తానె జగములు యనుచును తలచుకొనుచు
సర్వగతమైన బయలని చక్కనెరిగి
విదిశివచ్చిన చనుగాక నిజముగాను॥ రాజ॥ ౨౮

గీ॥ ఉత్తబయలైన అచలంబు ఊరకుండ
వుత్తబయలును అవయవల్ వుండునయ్యా
చావుపుట్టుక లేకుండె చక్కగాను॥ రాజ॥ ౨౯

గీ॥ ఎవరుచెప్పేరు అచలంబు యెరుకపడగ
అనుచు వెతకియు కారణు నాశమిుంచు
నతడు అచలుండునైయుండు నవనిలోన॥ రాజ॥ ౩౦

గీ॥ తల్లిదండ్రులు గలరండ్రు తప్పగాను
తాము వున్నంతకాలంబు దనరినారు
తాము కలగన్నయర్థముల్ తథ్యమట్లు॥ రాజ॥ ౩౧

గీ॥ గాలిపడగెయు రీతిని గదలుజగము
తానుతాడుగ నుండును తలచిచూడ
తానుతెగితేను తాడును తెగినపడిగె॥ రాజ॥ ౩౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ యేమి దృష్టాంతములులేక యెరుక లేక
వదరుచున్నారు దేహముల్ వదలకుండు
శాస్త్రముల్ చెప్పిపోయిరి చపలులగుచు॥ రాజ॥ ౮౩

గీ॥ చలము అచలంబునౌనని చలముచెప్పి
యిలను అనృతంబులాడియు యిష్టుడయ్యె
శిష్యజనముల బోధించు సిగ్గులేక॥ రాజ॥ ౮౪

గీ॥ అచలమున్నదియని తలతు రార్యులెపుడు
తమకు దేహంబులేదనే తలపుగలిగి
అట్టితలపుకు చలన మాధారమయ్యె॥ రాజ॥ ౮౫

గీ॥ మిగులచచ్చిన దేహముల్ మిథ్యలనుచు
తగులుకున్నట్టి దేహముల్ తలచునయ్యా
యిట్లుచెప్పిన మిథ్యయు నిజముసుమ్ము॥ రాజ॥ ౮౬

గీ॥ మంత్రిలయ హటయోగముల్ మహిమదెలసి
రాజయోగంబు సాధింప రాదటనుట
దేహధర్మంబు లివియని తెలియలేడు॥ రాజ॥ ౮౭

గీ॥ వాయుధారణ చేసినవాడు యెవడు
పాము పలెనుండి చచ్చెటిపాపమతులు
వారికడగాండ్లు యేమనివాదువాడ॥ రాజ॥ ౮౮

గీ॥ యోగమభ్యాసములుచేసె యోగులెల్ల
కాలమందునబడిరయ్యా కాలు బారి
గోరియలైపోయి యిలలోన కోతబడిరి॥ రాజ॥ ౮౯

గీ॥ అంతతానను తలపున నతకబడిన
వారు కడతేరలేరు యీవసుధయందు
తాను తానను తెలివియు తర్లిపోదె॥ రాజ॥ ౯౦

గీ॥ కలలో యేనుగ మెచ్చటగలిగివచ్చె
మెచటబోయెను తెలియగు యెరుకగలిగి
అట్టిదేకాదె దేహంబు నరసిచూడ॥ రాజ॥ ౯౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ తనకు మేమియు లేనట్టి తలవుచేత
తాను మేమియు లేకున్న తలపుచెడును
చెడక యుండిన జగములు జెలగుచుండు॥ రాజ॥ ౯౨

గీ॥ కాయసిద్ధియు కలదని కష్టపడిరి
కలలో కలగని మేల్కొన్న కరణిగాదె
బ్రహ్మమొదలగు దేవతల్ బ్రతికినారె॥ రాజ॥ ౯౩

గీ॥ స్వప్నమందున మేల్కొన్న సరణి జగము
చూచుచుండేటి తెలివిని చూచు తెలివి
యేమి లేదనియుండును యెరుగ కెపుడు॥ రాజ॥ ౯౪

గీ॥ స్వప్నజాగ్రితలను రెండు సమముగాను
జూచువారికి జగములు సారదికలవె
యిట్లువుండిన అచలంబె నెలమియొండు॥ రాజ॥ ౯౫

గీ॥ సాంఖ్యతారక అమనస్క సంగతులను
వున్నవారిని జగముల వూడిపోని
యోగమని యెటిసం కెలల్ బాగుమీర॥ రాజ॥ ౯౬

గీ॥ గాలినిలచిన కాయంబుగదలదనెటి
మాయమాటలు చెప్ప తామహినిగలడె
గాలినిలచిన కాయంబుగలదె చెపుమ॥ రాజ॥ ౯౭

గీ॥ గాలినిలచిన కలదన్న కనరుమాట
గాలికెపుడు చలనంబుగలిగియుండు
చలనమైవున్న గాలియు చెడగ లేదె॥ రాజ॥ ౯౮

గీ॥ దీనిభావంబు తెలిసిన దేవుడతడె
తనకు దేహముయును లేక తనరివొప్పి
లోనుబయలనుండి తాలోలుడయ్యె॥ రాజ॥ ౯౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గీ॥ యీపరాపరతత్వంబు నెవరువ్రాసి
పఠనజేతురో వారు సద్బ్రహ్మపదవి
జెంది పరిపూర్ణులై వెనుకముందులేక॥ రాజ॥ ౧౮

గీ॥ వసుధపై హేవిళంబి సంవత్సరమున
ఫాల్గుణము శుక్లపక్షము పౌర్ణమందు
చన్నమంత్రియు శతకమున్ జెప్పెనిటులు॥ రాజ॥ ౧౯

గద్యము

శ్రీవీరమాంబేశ్వర అమృతానందనాథ దివ్యశ్రీపాదుకాధ్యాన
శిష్య సుందరరామప్రియశిష్య నిరాకార
చన్ననింగురుపరబ్రహ్మార్పణమస్తు.
శ్రీనిర్విశేష పరబ్రహ్మార్పణమస్తు.
శ్రీ శ్రీ శ్రీ సంపూర్ణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాజయోగి శతకము

సీ॥ శ్రీరామదీక్షితు శివుని చే వరమంద
పుత్రునిగాఁగోరి పురజయుణ్ణి
కాగుమూరను పేర గాశికపట్టణ
వాసుడై జన్మించె పరశివుండు
సత్యమప్పయశాస్త్రి వసుధఁబ్రకాశించి
శిష్యకోటుల కెల్ల సిద్ధి యొసగె
ఆయనపదపద్మ మమృతంబుగ్రోలియు
అచలులై శిష్యులు అమృతులైరి
గీ॥ దివ్యమైనట్టి బ్రహ్మము తేజరిల్లి
అట్టి దిట్టివియనరాక అమలమగుచు
పాటిబాడ్లనువశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౧

సీ॥ ఈప్రకారంబున యిమిడెనే గ్రంథముల్
సత్యమప్పయశాస్త్రి వసుధయందు
కారణగురుడయ్యె కరుణచే శిష్యులు
కాలుబాఁగనిబడి కాలకుండ
చెప్పినశిష్యులు చెప్పిరి యీలాగు
వొప్పినవారెల్ల యిపుడువినుడి
వినకపూర్వకవున్న విడిపోదు మాయయు
మాయపోయినయప్డు మాయభ్రాంతి
గీ॥ గాన సద్గురుకరుణను గలుగు నమల
పథము బైలయ్యెవుండిన విధము లేక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥

సీ॥ పరిచిచన్నయ సీసపద్యముల్ శతకంబు
చెప్పెదవినరయ్య చలనముడిగి
బాగొప్పచదివిన భ్రాంతియు విడిపోను
భ్రాంతివిడిన బ్రిహ్మ బట్టబయలు
అనుదినంబును తాను అభ్యాసికాకుండ
అచలుడైవుండును నక్షణంబ
సకలమాప్రితిమలు సర్వంబుతనయందు
సంచరించినవాటి సరణాకుగళ

గీ॥ సద్వికారంబునయ్యును నిష్కళంక
మగు నిరాలంబమైయొప్పు మహిమలేక
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౩

సీ॥ భ్రాంతిరహితంబుగా బలికెద శతకంబు
సమసీసపద్యముల్ సత్యముగను
ఛందశబ్దము లేమి చర్చించియెరుగను
నైఘంటికము చూచినాడగాను
సుందరరామగురు అందమౌపాదుగల్
పాదుగశిరమున పూనిదాల్చి
రేపగల్ స్తుతియించి రెప్పపాటెడమీక
యీయుత్తబట్టబయ లేమిలేదు

గీ॥ అనుచు యీద్వాదశాక్షరి అనుదినంబు
జపతపస్సదె స్వయమయ్యు చన్నడమశె
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౪

సీ॥ స్వప్నంబువలెనప్పు స్వప్రికాశంబైన
ప్రిపంచమనిచూడు భ్రాంతిలేక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేహంబు యెరుకయు తెగకుండు యెప్పుడు
మూలంబులేకను ముక్తిలేక
మేఘంబులో వున్న మెరుపుచందంబున
మెలగుచునుండును మేదినంతు
జాగ్రితస్వప్నాలు జడమయిననిద్రిను
పోగొట్టినట్లుండు పొందుగాను
గీ॥ అమలమహాసద్గురూక్తంబు అతికినపుడె
అచలమనరాక అచలమై అంతటమరె
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౫
సీ॥ గోవులమూత్రింబు గోవులశౌచంబు
పాలు పెరుగు నెయ్యి బాగగూర్చి
కాశిజగన్నాధకాంచ్యాది పురమున
కలిపితాగినజనుల్ కనిరియేమొ
వకసారిగాకను వదలకతాగితే
వచ్చెనేమోక్షంబు వారికెల్ల
యిట్టికర్మంబుల యీగినమనుజులు
యిహపరంబులలోన యీసుగనిరె
గీ॥ మాయజాలంబుచేసయిన మాయమహిమ
మాయతనులేక అచలమేమరకయుండు
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి!
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౬
సీ॥ అంతటతానయ్యు అఖిలంబునెరుగదా
ఆత్మబ్రిహ్మనిదాని అనగరాదు
సత్తుచిత్తానంద సందర్భమదిగాదు
సర్వంబుసందమరి సమతనుండు
తుర్యతుర్యాతీతతుచ్ఛంబులనులేదు
సకలదిక్కులవ్యాప్తి సంభ్రమించు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శాసకదేశాలు గాసిలితిరిగేరు
కలిగెనే మోక్షంబు ఘనతగాను
గీ॥ పట్టితిప్పలె శ్రీగురుఅట్టెగనిన
చట్టువలె అచలబ్రహ్మంబు ఘట్టిగుండు
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥
సీ॥ మూడులోకములందు మూర్తులుమగ్గను
అనుకుండ్రి జనులెల్ల ఆశచేత
బ్రహ్మ విష్ణువు శివుడు ప్రబలినమూర్తులు
అని శాస్త్రచర్చలనెసగివారు
నిర్మాణస్థితిలయసత్యముక్తియెజూడ
ముక్తియెగనలేక మునిగినారు
యిట్టివారలు వీరు యిహపరంబులులేక
అంతట అచలులైరై అతికినారె
గీ॥ భ్రాంతి వెతలసిడలియక భ్రమలదగిలి
నరకవాసులునయ్యెను నలుగుచుండ్రి
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥
సీ॥ అంతటదండిగ ఆకాశమున్నట్లు
అచలంబువున్నది అరిగోచూడు
చూపులకందక చూచేవాడునులేక
చూపట్టివున్నది చూడ్కలకును
నామరూపంబులు నానాటికినిలేక
నాల్గుదిక్కులచూడ్కి నాటిచూడు
యేగురువంటెను ఆగురువుజేరక
అశరీరిగనుగాని ఆస్తినుండ
గీ॥ వుండె పరిపూర్ణబ్రహ్మమై వొండులేక
నిండియును స్వప్రకాశంబునెగడిక్షల్లి
౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥

సీ॥ మాటలు జనులచే మహిని కల్పనలయ్యె
వకమాట కొకమాట వప్పకుండ
మాటలెవేదంలు మాటలెశాస్త్రిలు
కల్పింపబడెనయ్యె కానలేక
మాటలుకెక్కు మహిమీద మనుజులు
మృష లుద్భవము జేసి ముదితులగుచు
వాదించుచుందురు భేదంబుగా పర
బ్రిహ్మంబుగనలేక భ్రాంతులగుచు

గీ॥ పుట్టి చచ్చుచు పుట్టుచు పోవచుండ్రి
పుట్టుచావును లేకున్న పోవనగునె
పాటిబం డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౧౦

సీ॥ కర్ణంబులను వినికానని బ్రిహ్మంబు
కన్నులకెటువలె కానవచ్చు
స్పర్శనుబ్రిహ్మంబు స్పృశియించకున్నది
జిహ్వకు అమృతంబు జిలుకుటెట్లు
గంధంబులేకదా కలిగినబ్రిహ్మంబు
వాసనచే జిక్కి వచ్చుటెట్లు
ఒట్టబయలైన యీ బ్రిహ్మంబు గురునిచే
గుట్టు తెలియగలరు గోప్యముగను

గీ॥ శబ్దరహితంబునౌ దహరచందమునను
యేమిదోచకయుండెను యెరుకలేక
పాటిబం డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౧౧

సీ॥ కలగని మేల్కాన్న కరణిదోచినజగము
కలదనిపలికిన కలదెచూడ

లేనిజగము లో తాను లేక చూచెటివాడు
వెయ్యింటికొకడు తా వెతకగలడు
అట్టివానిని జేర అఖిలంబు బ్రహ్మమై
కనకనుండును నెప్పుడు కాంక్ష లేక
అచలుడఖండుడను అవనిలో అతడును
వనిజేరగగల్గు వసుధగతియు
గీ॥ కరతలామలకమయి యేమిగనగరాక
మారులేకను పరిపూర్ణమై వెలింగె
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౧
సీ॥ సకలంబు బ్రహ్మమై సర్వకాలముచుండి
చావనుడగరాదు సాటిగాను
చచ్చేదిపుట్టేది సద్బ్రహ్మమనుకెట్లు
చావుపుట్టువు లేక చెలగుబ్రహ్మ
యంచను శ్రుతిస్మృతుల్ యెపుడును చెప్పవె
అందరి మతముల ననుసరించి
పూర్వగీతలయందు పురుషుండు పుట్టి
పరమాత్ముడంచును బల్కనండ్రి
గీ॥ యెట్లుపలుకనో అశరీరికేది నోరు
నిర్మలంబయిన అచలంబు నెరుగకుండు
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౨
సీ॥ కండ్లు ముక్కులు చెవుల్ గల్గిన దేహముల్
చెప్పిన యవియట్ల చలముగాదె
చెప్పని అచలంబు చెప్పలేదని శ్రుతుల్
వీనులవిందుగా వినగబడదె
దేశానికొకభాష తెలిసియు వుండును
యింకొక దేశానికిష్టమగునె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కల్పితంబైనట్టి కల్పన భాషలు
మతములు దేశాల మరిగియుండె
గీ॥ కాన భాషల మతముల కనగరాదు
కనును సద్గురుసూచన కల్గునపుడె
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౧౮
సీ॥ మాటలచే జనుల్ మహిమీద కల్పించి
వారిదాని కొకటియు నొప్పకుండు
పశుపక్షి మృగముల భాషింపకెవ్వడు
బ్రహ్మభావన దగిలి బలిసియుండు
ఉదరపోషణయందె యుద్యుక్తులై వుండు
అచలంబుగాన కీ ఆశచేత
అచలంబు సద్గురు నాధీనమైవుండు
అతనిచేరినకద్దు అమల పథము
గీ॥ గాఢమైనట్టి నిద్దుర కరణినగుచు
యేము తెలియంగ రాకను యెరుకలేక
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౧౯
సీ॥ పరము బ్రహ్మంబని పలుకంగ వచ్చునా
మాటలు గలిగిన మనుజులెల్ల
తేటయుపడునట్టి తెరువయు గలుగునా
తేట తెల్లమివాగు తెలియబడదు
కన్నవారిని వారి కరుణను జూతురు
వారెపో వసుధలో వర్ణితులును
గాన మాటలచేత కనరాదు సద్గురు
కరుణచే అచలంబు గాంచుచుండు
గీ॥ ఆది అంతము లేకుండ అఖిలమంత
రాజుగా పూర్ణమై యొప్పి తేజమొసగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥

సీ॥ కలగన్న జగములు కదలిపో యటమీద
కాంక్షచే నుందురు కఠినజనులు
యిటువంటిదని తెలిసి యాప్సితంబులువిడి
వున్నారు పుర్విపై వున్నవారె
వారిజాడా వారివారికే తెలుసును
యితరుల కబ్బునే యిహామువిడువ
పరముబైలుండ పట్టంగ వచ్చునే
పరముగాంచిన వారి పరముగాక

గీ॥ పరనిరంజన బ్రహ్మంబు బయలుపడగ
తెరవు అశరీరిగనుగాను తెలివిలేక
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥

సీ॥ తనకుతానేకాని తనకెద్దియును లేని
తలపున జూచేరు తన్నుకుంచు
తానున్నచోటను తలపులు వుట్టును
తాను లేకుంటేను తలపులేదు
యనుకోక యప్పుడు యగబడి వున్నారు
యేమందు వారిని యేమిలేక
యున్నగురువునుగని వుర్విపై వున్నారు
వారిచేరిన తెలుసు వసుధబ్రహ్మ

గీ॥ మమరి ఆమలక మైయుప్పి అడ్డమేమి
లేక అరచేతపూర్ణమై జోకతోడ
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥

సీ॥ తానుపుట్టకమునుపు తానుపోయిన వెనుక
వున్నది తెలిసియు వుండవలదె.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అదియు మెప్పుడువుండు అదిగాక తానుండు
తానుపోతే అదియు తర్లిపోదు
అది యేదో తెలియుడి అందరుగూడియు
దానికి పేరేమె ధన్య తెలిసి
మౌనంబుయందున మునులున్నారండ్రి
మౌనంబుమాటలు మాను లేరి
గీ॥ యనుచు పలుకంగ యట్లవుచు యమమైన
అచలమైయున్న బ్రమలుతో నమరియుండె
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౧౯
సీ॥ ప్రపంచమనిదీని వాడికెవ్వడు చేసె
వానికి పేరెట్లో వాడిరయ్య
మాయలేసదిగనుక మాయకూతలచేత
మానవుల్ చెప్పిరి మమతగాను
మానవులీకూత మాయలంచెరుగక
బ్రహ్మాది దేవుల బ్రస్తుతింత్రి
మంత్రతంత్రంబుల మహిమలుగలవని
అవసిలో అచలులై అనగవెఱ్ఱి
గీ॥ అచలమేవుండె పైనొకటయు లేదు
మోదఖేదము వాదము బాధలేక
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౨౦
సీ॥ తనకు పేరును లేదు తానెవ్వరోయని
తలచితే మౌనంబు తగ్గిలియుండు
తానుపెట్టెను పేర్లు తానగునవియెల్ల
తగులుకవున్నారు తథ్యమనుచు
తల్లిదండ్రుల పేర్లు తగనిట్లు కావలె
తదినాల్ పెట్టుక తలచి పేర్లు . . . . .

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యిన్ని మృషలని తెలిసి యీప్సితంబులఁగోర
కశరీరిగనుగాని మెలమినుందుౘ
గీ॥ అట్టివారికి యిహపర మరయ లేదు
అచలమేయుండె పరిపూర్ణమన నెరుగక
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥

సీ॥ సూత్రధారుడువుండి సూటిగా నాడింప
పుణ్యపాపంబెట్లు పుట్టెనయ్య
సూత్రధారికినిట్లు సూత్రానినాడింప
సూటియెవ్వరుచెప్పి చూపిరయ్య
పుణ్యపాపంబులు పొసగంగ యెవరికి
బాగుగావివరించి పలుకరయ్య
యిట్టిభీతినిచాల యీప్సితంబులుగోరి
కారణగురుజాడ కానరైరి
గీ॥ తగిలి విదేశకుగనుగొను ధన్యులకును
పరముబయలయ్యె అరచేత పరిథవిల్లు
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥

సీ॥ వాయువగ్నియుజలము వరుసనుభూమియు
కలియంగగూడియు కరుడుకట్టి
పుట్టుచావునుయెపుడు పుట్టించుజీవుల
భువియందు ఆకాశభూమికలనొ
పీటికిదహారంబు విడివుండునందురు
దానితెలియగలేరు ధరనుయెవరు
నూటను వెయ్యింట పాటిగానుందురు
మాటలేటికి అచలమార్గగతిని
గీ॥ కదలమెదలక అదియిది కనగలేక
శిథిలమానగాక పరిపూర్ణ విధియునగుచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౧౩

సీ॥ అంతటజూచియు అచలంబె కన్గొన
వేరొకటున్నట్టు వెతక బాదు
మెరుక దేహము లేక యెప్వుడు అచలమై
తనుదానుగానడు తరుచుగాను
బ్రహ్మాదినేర్పుల బ్రస్తుతిచేయుడు
తన్నుగానని దృష్టి తగుల దెవుడు
అచలంబుసృష్టికి ఆదరవు అనుకోడు
సృష్టివున్నట్టుగా జూడ డెవుడు

గీ॥ శుద్ధబద్ధంబునై యేమొ సొర దెరుగక
విశదారింటదై వొప్ప విమలమగుచు
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౧౪

సీ॥ కలలోన భ్రాంచేసి కల మేలుకొన్నట్టు
మేలుకొండియు మెలగు మేదినందు
స్వప్నంబునిద్రియు సోకక యుండును
కలగని మేల్కాన్న కరణినతడు
మూలంబు లేకను మునుగుమ నుండేటి
గాలిపడగరీతి గల శరీరం
పుట్టింపపోషింప పూని ప్రభువులేడను
తనకుతానె పుట్టి తానె చచ్చు

గీ॥ నట్టిభ్రాంతిని విడితా న నెటినహము
రహితమొందిన నచలవిరాజితంబె
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౧౫

సీ॥ అచలంబు కన్నను అన్యంబులేదని
జగములు భ్రాంతిని జెలగుచుండు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మేఘంబులోనున్న మెరుపుచందంబున
మెరుపున మెరుపును మెలగుచుండు
మూలంబు లేకను ముల్లోకములయందు
మునిగేది తేలేది మూలమయ్యె
నిద్రబోయినయట్లు నిల్లుచు నుండును
మేలుకున్నట్లును మెలగుచుండు
గీ॥ నిదురయును మేలుకొనుటయు నేదిలేక
అచలమున్నది యవ్యక్త మవిపరికాశ
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౧౬
సీ॥ కలలోన భూతముల్ కల్పించెనెవ్వడు
మేలుకొన్నను వాటి మేలిమణచె
యిట్టి తెలివియుగల్గి యిమిడుండెరెంటను
అట్టెచూచిన వాయి అడవిగలసె
అడవిగలసిన తాను అగుపడడాయను
పోయిన మాయను పాడిమణగె
యిటువంటి సాక్షిణి యిహాపరంబులులేక
యెక్కడ బోయెనో యెఱుకలేదు
గీ॥ కానగారాదు నింతట కమలజాండ
మంతటను నరసి వీక్షింప నమరకుండ
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౧౭
సీ॥ కారణగురురాయు కరుణగలిగితెగాని
కడతేరలేరు యోగర్వమణగి
గురుసేవజేసేటి గుణముగలిగితెగాని
సగుణనిర్గుణ రహిత సరణిలేదు
తెలిసి శ్రీగురుపాదతీర్థంబుగోరిలిన
అమృతంబుగోరిలను ఆశపడద్దు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేహార్థప్రాణముల్ దేశికునకర్పించి
తేజరిల్లుచునుండు ధీరవరుడు
గీ॥ అమలమయి స్వచ్ఛమయ్యును ఆదిఅంత
ములును లేక సుబ్రహ్మమై వెలుగుచుండు
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౨౭

సీ॥ కారణగురుమూర్తి కరుణలేకుండెనా
కాలుని బారియు గడుపలేడు
శ్రీగురు ప్రసాద సిద్ధిగలుగనివాడు
యముబారిగోరియుగ యువని ద్రెళ్ళు
దేశిక ప్రీతిగా దిరుగనేరనివాడు
మొదును బొందక యేగుచుండు
ఆచార్యుగని సేవ అరయకుండెడువాడు
గుణహీనుడై తానుగుదియబడును
గీ॥ గాన సద్గురు బ్రహ్మంబె దానికన్న
వేరెదైవంబు గలదను వెర్రిగలడె
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౨౮

సీ॥ దేహంబు ప్రతిమయు దేహిరాయని తెలిసి
తెగితేను రెండును తెగునటంచు
దేహిదేహంబులు దేవతలందున
తేజరిల్లుచునుండు తేటపడగ
భువనంబులన్నియు బుద్బుదంబుల రీతి
పుట్టియు చచ్చుట బుద్ధినెరుగు
నతడెకా ధన్యుండు ననబడునందురు
పెద్దలు నిజముగా పెంపుగలిగి
గీ॥ అచలబ్రహ్మంబు యిట్టిది అనగ అజునకైన
అలవిగామె అశరీరి నరసితెలియు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువం శేందద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥

సీ॥ ఈజనుల్ మాయను యీశ్వరుండనఁనొప్పె
అచలుఁడు యీశ్వరుండనగ వినమె
చలమయినజగములు చలనంబులవుగాని
అచలంబునెట్లవుఁను అరిసిచూడ
అవ్యయంబును నైన అచలంబుగనినట్టి
అనఘాత్మ్ము జేరక ఆదద ఖ్యా
అంగంబు లేదని అచలంబుగలదని
శ్రీగురు జేరేరు శ్రీఘ్రిముగను

గీ॥ శిఖయుకర్పూరవతుగాను చెలగివెలిగి
కలుగకనఁయేమొ అయ్యునుకలగియుండె
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥

సీ॥ దేహాలు దేహాలు దేహాలుతో గూడి
తనవల్లజగములు తనరుననుచు
అచలంబుయేమాట ఆడకయుండెను
చలనంబుపలె తాను చెప్పలేదు
అందరి కీమాట అనుమానమును లేదు
చంచలంబులుచెప్ప చెడియుపోను
యిటువంటియోగాల యిమిడునా అచలంబు
సానాతనంబని సాటెశ్రుతులు

గీ॥ ఆదిమధ్యాంతరహితమై అమరి సర్వ
దేశంబులనునిండి కనగరాక
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥

సీ॥ సకలకాలములందు సకలదేశములందు
సంపూర్ణమయ్యును సర్వకాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మచలంబై యుండును అంతటనిండుక
అన్యంబులేకను అతిశయముగ
ఆవరణలేకుండ ఆర్యులు శిష్యులు
పరిపూర్ణభావులై పరిఢవిల్లె
అశరీరులయ్యును అందరివలెనుండ
అంగంబులేకను అమలమగుచు

గీ॥ ఒక్కరీతిని తానుండె నిక్కమరయ
రాకపరిపూర్ణమై యేమిలేక వెల్గి
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ 33

సీ॥ బ్రహ్మవేత్తయన్న బ్రహ్మంబువిషయమవు
బ్రహ్మంబువిషయమై ప్రబలుటెట్లు
సర్వంబు తానైతె సర్వంబుతోతాను
సర్వశూన్యంబైతె సర్వియేది
మననంబు ధ్యానంబు మానియుపోయిన
మాయయు విడిపోను మహిమజెసును
అప్పుడు అచలంబు అంతటనుండును
గట్టిగురువునుజేరి ననుసరించ

గీ॥ ప్రవిమలంబైన కంపీధి భాసమాన
మగుచు బ్రహ్మంబు నిరతమై మారులేక
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ 3౪

సీ॥ దేహంబులోపల దేవుండువుండుట
దేహంబుగృహమటె దేవునకును
దేవునియిల్లని దేహంబుగాల్పగ
దేవు డెట్లునుబోయె దేవులాడ
దేహంబుగలవాడు దేవుండుఅయితేను
మనముదేవళ్ళమై మనగఫలదె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిర్వికారుండును నిత్యుండు నందురు
వట్టికూతల నరుల్ వగలదగిలి
గీ॥ భ్రాంతిజలనిధిలోబడి బయలుపడియు
కడయుగనలేక మునిగి చీకాకులైరి
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౩౫
సీ॥ కలమేలుకున్నట్లు కారణగురుజేరి
మేలుకొన్ననగాని మేనుబోదు
అద్వైతసిద్ధాంతమందు అందరు ఆత్మ
విశిష్టమనరేని విశదపడదు
ద్వైతంబునందున తోచదు వెతకిన
యోగవిద్యలుచేత యోగ్యపడదు
సాధనంబులచేత సాధింపరాదది
మంత్రతంత్రంబుల మరిలదకట
గీ॥ సద్గురూక్తిని బ్రహ్మంబు క్షణికలోన
బట్టబయలవుచు తనులేక బయలుపడను
పాటిబండ్లనుపంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౩౬
సీ॥ హఠయోగమందున అందదు బ్రహ్మంబు
లయయోగమున నాత్మ బయలుపడదు
కర్మంబుచేతను కానుపింపగరాదు
కారణగురుచేత కన్నయట్లు
రాజయోగంబున రాణించదెంతయు
జ్ఞానంబుచేతను జ్ఞప్తిగాదు
అశరీరుడైనట్టి అతనిజేరక కాని
దొరకదు అచలంబు దోవకలిగి
గీ॥ దోవకలిగియు నిబిడమై దొట్రుపడక
భగములన్నియు తినయాడు జల గొరుగదు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౩౭

సీ॥ కుంభకంబుననాత్మ గుర్తును తెలియదు
సాంఖ్యంబునందున సరణిరాదు
లక్ష్యంబునను జూచి లక్షింపరానిది
తారకంబునయేమి తలపబడదు
అమనస్కమందున నందదు నెంతయు
సిద్ధులదొరకదు సిద్ధముగను
కరుణగలిగినయట్టి కారణగురుజేర
కానంగబడునది ఘనత గాను

గీ॥ అచలమైయేమిగనరాక నిచలమగుచు
పరిచరమునుగాక క్వచిత్తును గచనలేక
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౩౮

సీ॥ అరచేతిలోనున్న అచలంబుగనలేక
ఆడాడ దిరిగేరు అధములకట
జగములు లేకను జలగుచునుండంగ
జగములుదిరిగేరు శఠులునకట
తన్నుదా తెలియక తానెఅంతటనున్న
తలపునకనలేరు తజ్ఞులకట
మాటలనెరుకల మర్మంబుగనరాని
మాయదగిలున్నారు మందులకట

గీ॥ మొంటుబొందని సచ్చిదానందభ్రమల
పొంది అచలంబుకందువ పొందలేక
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౩౯

సీ॥ యేవంకజూచిన యేర్పడుబ్రహ్మంబు
అచలంబునయ్యుండు అంతటమును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆదిమధ్యాంతంబు లనలేక కనరాక
అరచేతనున్నది అమలమగుచు
సద్గురుధ్యానాత్మ సంపన్నునకు తెలుసు
సర్వంబులేదనే సరణిగాను
తనకుతాన నెఱునికి దగలనిగురుజేరి
నాల్గుశుశ్రూషలు నడచునచలు

గీ॥ నచలమునకన్న వేరేమినగనుపడదు
పరమపథమైనసద్గురు నరయనదియె
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౧

సీ॥ పుట్టిచావనిబ్రహ్మ పుట్టినాచచ్చునా
పుట్టిచచ్చేతాను పురుషుడెట్లు
పుట్టుచావును రెండు దోడ్కొనమాయచే
వట్టిభ్రాంతియు బాధపెట్టుచుండు
యిట్టిమాతమునుతాను యిమడని విభుజేరి
జెలగిద్వాదశవర్ష సేవజేసి
తీర్థప్రసాదముల్ ధీయుక్తిగొనుచును
వున్నను అచలుడౌ పుర్యిలోన

గీ॥ యేమియునుగాక యిట్టని యెఱుకలేక
రూపరహితంబునై యీసురూపెసిలిచి
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౨

సీ॥ పురుషుడుస్త్రీయని బుద్ధినూహించితే
ప్రకృతిపురుషులుగారె ప్రబలముగను
పురుషుండు తెలివాయె పొలతిదేహంబాయె
యిరువురు యిట్లయిరి యీధరిత్రి
పురుషుడులేకుంటె పొలతియులేదాయె
పొలతియులేకున్న పురుషుడెట్టి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గాన యిట్టిమాయ గనలేకయున్నారు
కారణగురుకరుణ గలదు బహులు

గీ॥ నియమమైె వొక తీరుగానిండి మయమై
అచలమయ్యును పూర్ణమై అరయలేక
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౮౧

సీ॥ పుట్టిచావని తాను పుట్టి చచ్చాననుచు
వట్టిభీతినితాను పుట్టిచచ్చె
పుట్టిచచ్చేతాను పూనిబ్రహ్మనెట్లు
మాయభ్రాంతినిచూచె మమతగాను
పిపీలికాయలో పురువువిధమున బోవగ
శాస్త్రచర్చలుజేసి చెలగెనదియు
ననుచు తెలిసియు ననుకూలిగానట్టి
కారణగురుజేర కననునచలు

గీ॥ లోచనకునందగారాక నిచయమగుచు
వున్నదని తెలియుదె నీకు వుచితమగును
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౮౩

సీ॥ బ్రహ్మంబునేనని బలికేరుకొందరు
బ్రహ్మరూపేనని బలికెదొకరు
బహ్మసామీప్యమని బలికేరుకొందరు
బ్రహ్మలోక్యంబని బలుకుచుంద్రి
తానున్నచట్టుకు తనకునయీలాగు
తానులేకున్ననికి తలపురాక
యీలాగుబ్రహ్మంబు యిమిడునె విషయమై
విషయి తానయియుండె విశదముగను

గీ॥ యిట్టికొర్కెలలోబడి యిమిడియుండి
ఖుషాపరంబుల రెంటిని మొపుడుబొందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౪౦

సీ॥ భ్రాంతికిబ్రహ్మంబు బట్టబయలయ్యెందు
భ్రాంతిదీరినవారు బయలుగారె
భ్రాంతైనవారును భ్రాంతిని యెరుగరు
భ్రాంతివిడీన బ్రహ్మ బట్టబయలు
కారణగురుమూర్తి కరుణయుగలుగును
కలిగినమరియేమి కానబడక
మాటలాడుచుసదా మౌనవృత్తిననుండు
మౌనంబుమాటల తానులేక

గీ॥ చలము అచలంబులనలేక కలదినయ్యె
కదలమెదలక పరిపూర్ణగతిని నమరి
పాటిబం డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౪౧

సీ॥ వినదు చూపదు కనదు వింతలెప్పుడుగాదు
చదివించదేడియు చదువుకోదు
సర్వంబునెరుగదు సర్వంబుతాగాదు
సాక్షియుగానుండు సర్వమునను
సకలదేశంబుల సర్వకాలంబుల
సర్వవస్తువులందు సరణినుండు
యిట్టిదిబ్రహ్మంబు యేనని పలుకంగ
యెట్లువచ్చును నూటి యేదొ కనక

గీ॥ బట్టబయలయిన బ్రహ్మంబు భాసమాన
మగుచు అచలంబె కరతలామలకమగును
పాటిబం డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౪౨

సీ॥ సృజియింపనెరుగదు సృష్టియునెరుగదు
సృష్టికికర్తన స్థూటెఝుగునె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారణంబదిఅయితె కార్యంబు సృష్టాయ
కార్యంబు బ్రహ్మమై గలుగవలదె
నరకంబుబ్రహ్మంబై నరకంబునందున్న
ప్రజలెల్ల బ్రహ్మమె పలుకనేల
యిట్టిగా నమ్మితే యిహమెల్లదేవుడే
దుష్కర్మమునులేదె తొడరిచూడ
గీ॥ స్వర్గనరకంబులననేమి సరణిసెయ్యో
పుణ్యపాపంబు లవియాల పూనిమొలచె
పాటిబం డ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౭౮
సీ॥ కాకియుయొకతీరు గద్దయుయొకతీరు
కొంగయుయొకతీరు కోడియొక్క
తీరు పిల్లొకతీరు తేలొక్కతీరును
బ్రహ్మజేసినసృష్టి బలియుచుండు
సృష్టిలోమనుజుండు సూక్ష్మత్తియందున
కల్లజెందినయింత గలిగియుండె
అప్పుడు యేబ్రహ్మ మాసృష్టి జేసెను
మేలుకున్ననువారు మెలగినార
గీ॥ గాన యీస్వప్నభ్రాంతిని కడకుద్రోచి
తానులేకున్న అచలమే తథ్యమరయ
పాటిబం డ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౭౯
సీ॥ బ్రహ్మజ్ఞానవటంచు ప్రబలెను శాస్త్రిలు
జ్ఞప్తిగాకున్నదే జ్ఞానమనగ
జ్ఞప్తిచే జీవులు జ్ఞానులైవున్నారు
బ్రహ్మజ్ఞానంబని పలికెపేరు
కలలోన జ్ఞానులైకలరు జీవులచూడ
కలమేలుకొన్నప్డు కలదెచూడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యిట్టి జ్ఞానంబును యీశ్వరుఁ డనవొప్పె
ముక్తికి యీలాగు మూలమయ్యె
గీ॥ మూలమై యేరుపడ్డది ముక్తియెట్లు
బ్రియలుఁడను మూలమెచ్చోట బయలుపడెను
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౪౯
సీ॥ కలలోన కలగని కల్లని తెలిసింది
కలగాక వున్నదె కదసికంటె
యిటువంటి జగమును యెఱిగియు వుండెనా
బ్రహ్మయు కర్తని పలుకఁబోడు
బ్రహ్మకర్తైతేను బ్రహ్మవశె వుండడా
భ్రాంతి దోవనుఁబడి భ్రమసినాఁడు
గానవలె గురుమూర్తి కడ తేరవలసెనా
గానకుండిన తనకు గతియుగలదె
గీ॥ గతియు అశరీరిగనుగొన్న కాంక్షతీరి
అవ్యయంబయ్యె భవ్యమై దివ్యమగుచు
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౫౦
సీ॥ ఎన్నెన్ని విధముల యెన్ని మార్గంబుల
యేదేశ మేగిన యేమిలేదు
సగుణనిర్గుణములు సమమైన మార్గంబు
అక్కడిక్కడ వకటె అరసిచూడ
అంతట నున్నది ఆపరబ్రహ్మంబు
అక్కడిక్కడ యనక ఆర్యులందు
అటువంటి ఆర్యుందు అశరీరుఁడై వుండు
అందరిలోనను అతికినట్లు
గీ॥ తెలియరాక నిరామయ తెలివియేమొ
పూర్ణమై నిండి తానుండె పొందులేక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ గీ౧

సీ॥ బ్రిహ్మాంబునకు భ్రాంతి భ్రిమయు కల్పనజేసి
చెప్పచు నుందురు చెనటిమతులు
తాడుపాముగ బ్రిమసి తన్ను కొంచున్నట్లు
తాను జీవభ్రాంతి తగిలెబ్రిహ్మ
మనెటి దృష్టాంతంబు అదియెట్లు చాలింది
తాడుబ్రిమసెనె పాము తాడ్రుగాను
గురువును గనలేక గుణహీనులై జనుల్
కుంభిపాకమునందు కూలిరకట

గీ॥ వికటమతిచె చీకాకులై తికమకలను
నికురుకుడుచుచు కడగను టొకటిలేక
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి.
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ గీ ౨

సీ॥ దేహంబులును గొల్చు దేవళ్ళులేవటె
తేభ్యంబు దినకున్న దేవుడేడి
తేభ్యంబుది నెనటె దేవుండు ఏరిచే
దబ్బరకర్మాల ధన్యులెట్లు
నల్లశానపురాయి వల్లిన కొయ్యల
బలపపుశిలలను బాగుగాను
ప్రితిమల జెక్కించి పేరులుపెట్టియు
ప్రిజలు పూజించియు బ్రితికినార

గీ॥ వట్టిభ్రిమలను యీలాగు కట్టుబడియు
యెట్టుగానక నరకము పట్టుగండ్రి
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ గీ౩

సీ॥ పార్థివ విషయమహా పాషాణమునుదెచ్చి
బాగుగా జేతురు భవునిపూజ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వుదకముల్ పూజింతుగ్రి పదపడి వైష్ణవుల్
ద్విజు లగ్నిహోత్రుని దేవుడంచుగ్రి
మాధ్వులుగొల్తురు మారుతంబును యెవుడు
ఆకాశచంద్రుని యువనులెల్ల
యిటువంటిదేవళ్ళు యిచ్చునే పరమును
అశరీరి గనఁగొన్న అచలమౌను

గీ॥ అచలమిట్టని వచియింప నలవిగాక
యేమి నిరభాసమైయొప్పె యీశురూపు
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౫౪

సీ॥ పంచవిధములసృష్టి పంచదేవళ్ళాయె
అయిదైదువిధముల నాయెజగము
యిరువదిఆరింట యీశ్వరుండున్నాడు
ప్రపంచమును లేక ప్రబలముగను
అఖిలదేశాలందు అఖిలకాలములందు
అంతటనిండియు అధికముగను
అట్టి అచలబ్రహ్మ కాద్యంతములు లేని
దశరీరి మెరుగును అతనియునికి

గీ॥ యునికితెలిసిన తాలేకవూరకుండు
నిర్మలంబైన ఖంపీధి నాళవులేక
పాటింబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౫౫

సీ॥ సకలంబుతెనవల్ల సంభవించుటలేదు
సంభవించినదెల్ల చచ్చిపోను
సుఖముఁగోరియు నిద్రి సుఖమని పవళించె
లేచి మనుపటిభ్రాంతి లీలదనరి
శాస్త్రిలు పద్రితులను చాలజేయుచుచూచి
మరణంబుపొందియు మరచిపోను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిద్రయుమరణంబు నిజముకులేవని
నిత్యునిగురుని దా నిరతమెరుగు
గీ॥ నిరతమెరిగిన అచలమై నిండిపండి
బట్టబయలయ్యు పరిపూర్ణబ్రహ్మమగుచు
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౫౬

సీ॥ ఆకాశమెట్లని అడిగితే చెప్పేరు
విషయంబునైనది విశదమయ్యె
కన్నులజూచితే కనుపడురూపంబు
త్వక్కుచేతనుజూడ స్పర్శయగును
ఘ్రాణంబుచేతను గంధంబు తెలియును
జిహ్వచేతను రసము చెలగుచుండు
శ్రోత్రంబుచేతను సారిది శబ్దమువిను
మనసుచేతనుజూడ మమతగల్గు
గీ॥ యిట్టిచూపులజూచేరు కట్టితోను
రహితమైన సద్గురూక్తిచే రాజెవుండె
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౫౭

సీ॥ శబ్దంబు ఆకాశసరణినుండునునంతె
సంయోగమునబుట్టు స్పర్శచేత
వాయువగ్నియుజలము వసుధతోకూడియు
వుండును వివరంబు వుండగాను
కూడినభూతముల్ కూలిపోవుచునుండు
వివరంబు మునుపటి విధినినుండు
దీనికావలదహర దెరపుదీపించును
ఆత్మయందుయని శ్రుతుల్ అనుచునుండు
గీ॥ గాఢమై అచలమొక్కటి ఘనత వెలిగి
మలగుటయులేక సంపూర్ణమనగ ధనరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబు డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౫౭
సీ॥ ఆకాశదేహంబు అనుచు అన్నదిగదా
శృతులుపల్కుచునుండు శ్రోత్రములకు
చలములు వాయ్వగ్నిజలముభూమియు జూడ
గగనరాశెప్పటి కానకుండు
అట్టిదేహంబు తా అందరిలోనుండు
దహరంబు మెరుగుచు ధన్యులలర
నట్లువారును నిరత మచలులై వుందురు
వారిజేరిన అమలపథముకలుగు
గీ॥ గలుగ కడతేరపూర్ణమై కానరాక
సత్తుసదసత్తుగాక సనాతనగుచు
పాటిబు డ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౫౮
సీ॥ ఆరుమూడుగజేసి అందరుపెద్దలు
మూడారుదెర్లగ ముంచివారు
తేలకుండగజేసి తెలిపిచేకట్టియు
తెగినతాళ్ళనుచుట్టి దిగిచియింక
భాష్యాలచేతను బాగుగాబంధించి
ముంచినారందులో మోక్షమనుచు
సద్గురుజేరిన సకలభాష్యంబులు
విడి తాను విజయుడై వెడలునపుడు
గీ॥ మారులేకను పరిపూర్ణదారిదొరకి
హస్తగతమయ్యు బ్రహ్మంబు అమరియుండు
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౬౦
సీ॥ పరమార్థమని కాశి పరుగుతోబోయిన
పరమేమి ధారిగా బరగినారు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అయితేను యేమాయ అలసివచ్చినవారు
అందుబట్టి తైకాని ఆశవిడదు
అసిశాస్త్రములుఃబల్కు అందరితోడను
అదిసమ్మికొందరు అరిగినారు
వారిజాడయు దెలిసి వచ్చినవారికి
అనుచు నెరిగియుఃవున్న అచలుజేరు

గీ॥ నిర్మలంబైనపథ మరసి నిరతమైన
సరణి అన్యంబు గనరాక యెరుక లేక
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౬౧

సీ॥ ఉదధిచంద్రంబున వున్నదిలదిఅంటె
ఆద్యంత ముదధికి అమరియుండు
దృష్టాంతములు లేక దృక్కుఃగనరాక
శ్రీగురుయుక్తితో చిక్కనదియు
శుశ్రూషణంబుల శ్రీగురుండునుజిక్కి
జిక్కనశివపథము శీఘ్రముగను
దొరుకును అచలంబు దోధూయమానమై
వేరేమియును లేక వెల్గుచుండు

గీ॥ స్వప్రకాశంబుచేతను సార్వకాల
ములనుబయలమ్యు బ్రహ్మంబు సలలితముగ
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందర రామచంద్ర॥ ౬౨

సీ॥ ఆనందమొందేరు అజ్ఞులుఃకొందరు
ఆనందమునను సుఖమంటియుండు
సుఖము దేహంబున నీసు స్థిరంబుగనుండు
దేహముఃవున్నను దేహిజెలగు
దేహివల్లనుభ్రాంతి తెగకుండు తెలివితో
తెలివియు తెగకుంటె తేటపడదు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తెలివిచే కర్మముల్ తెగకుండుయెప్పుడు
తెగును కారణుచేత తేటగాను
గీ॥ తేటఅయినట్టి అచలమే దివ్యమైన
స్వప్రకాశంబునౌ బ్రహ్మ మప్రియత్న
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౬౩
సీ॥ హంసాక్షరంబులు అక్షరద్వయమయ్యె
మంత్రయోగంబనే మహిమగలిగి
బిందునాదముకళలు బీజంబుప్రణవమై
లయమన నాదంబు లయముసంధ్రి
కుంభకంబునుగల కుంభినిహరమయ్యె
ఆసనబంధాల అమరియుండు
ధ్యానాదిముద్రిల ధ్యానింప రాజమౌ
యిన్నియు దేహుల యిాప్సితములు
గీ॥ యిాప్సితములకు దేహము యెరుకయేమి
లేక జూచిన అచలమే బోకనుండు
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౬౪
సీ॥ భూమివంటిదిఅని బుద్ధి నూహించితే
నిమ్నోన్నతంబున నెగడునెపుడు
వుదకంబువలెనని వుపమగాబలికితే
యిాకుచునుండును యినుడిచేత
అగ్నివంటిదనంటె అందదుబ్రహ్మంబు
కట్టెనుపిడికెను కదసియుండు
వాయువువలెనంటె వచ్చుబోవుచునుండు
ఆకాశమునబోల్ప అతుకునేమొ
గీ॥ అయినదహరముకొకటిసాటమరబోదు
అచలబ్రహ్మంబు పరిపూర్ణమతిశయిల్లు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౬౫

సీ॥ ఘట్టిగావున్నట్టి కదలకున్నదియుంటె
యొక్క దిక్కున అదియు యొదిగియుండు
పరిపూర్ణమైనంత పరిణమించుచున్నది
అచలమనే చెట్టు అగనుపడక
సద్గురుచూచిన సమకూరుక్షణములో
మారులేక శరీరి నోరులేక
దాపరంబును లేక దగబట్టబైలయ్యు
యీశ్వరరూపమై యెరుకలేక

గీ॥ నుండెసర్వత్రతనునిండి పూర్ణమగుచు
యెప్పటికి యేకతీరుగా వొప్పివెలిగి.
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౬౬

సీ॥ గురునికంటెను యధికగురునికంటెను యధిక
మేమిలేదని బుధుల్ యెరుకనుండ్రి
శివశాసనంబని శివశాసనంబని
విదితంబుగావింత్రి విబుధులెల్ల
అట్లుగా గురుజేరి అనవరతంబును
ఆలస్యమును లేక అతిశయముగ
గననేరకుండిన గతిలేని దేహంబు
మెరుపుతో సమమయ్యె మెలగుచుండు

గీ॥ స్వప్నలబ్ధపదార్థముల్ చూచి భ్రమసి
మేలుకొన అచలబ్రహ్మంబె మెలగుచుండె
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి ॥ ౬౭

సీ॥ అనుభవభ్రాంతియు అయివున్న జనులకు
అతకదు యీగ్రంథ మతిశయముగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అంతతానైవుండి అంత తానేకన్న
అతకదు యీాగ్రింధ మతిశయముగ
దేవతాలోకాలు దేరిచూచిన వారి
కతగదు యీాగ్రింధ మతిశయముగ
దేహంబునందాస్తి తెగివున్నవారికి
అతకదు యీాగ్రింధ మతిశయముగ
గీ॥ అతుక తా లేక బ్రిహ్మమే అమరివుండు
జగములున్నను పోయినజా డెరుగక
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౬౮
సీ॥ ఏడుకోటలుగలిగి యేడుదీవులుగలిగి
తొమ్మిదోవాకిట దోవనుండి
ఘట్టికోటలటంచు గగనరాజుండెను
గాలికొట్టుకపోయె ఘడియలోను
మరియు యుప్పటివడినె దరిలేకయుండియు
తన్నుతా గనలేక తరుచుగాను
యీాలాగు తెలిసియు యీాశ్వరుండెరుగుడి
ఇలమీాద జనులార యిష్టముగను
గీ॥ సృష్టిరహితంబుచేసియు వట్టిపైన
తానుమానిన బ్రిహ్మంబు పూనివుండు
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౬౯
సీ॥ ఉర్విదేహముకన్న వుదకదేహంబెచ్చు
సిట్టిదేహముకన్న నిప్పుహెచ్చు
వహ్నిదేహముకన్న వాయుదేహంబెచ్చు
వాయుదేహముకన్న వాణిహెచ్చు
వాణియెక్కడచూడ వక్కటిగానుండు
వాయ్వాది దేహముల్ ఘటికోటి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యెచ్చుతగ్గులుగాను యేర్పడిపుడును
నాల్గుగూడిన లెక్క గలుగరాదు
గీ॥ అట్టిదృష్టియు అచలమునందు మెలగి
వున్న దెరుగదు పూర్ణమైపుండు బ్రహ్మ
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౭౧

సీ॥ పంచభూతంబుల బలమున్న దేహాలు
గలగన్నవారును గాంచుచుండ్రి
యెక్కడికో కాని యెవడుచేసెనుకాని
యొకటికి యొకటియుపొసగదకట
దానమిచ్చునుకొన్ని ధర్మంబుచేయును
తనుతానెమేల్కొన్న తర్లిపోను
యిట్లుగా జగములు యెలమిగన్గొను గురు
వచలమంతటనిండు నాశ్రిమింప
గీ॥ కనియు సంపూర్ణ గతినుండు కనగరాక
యేమి అయినదియునుగాక యెరుక లేక
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి ౭౧

సీ॥ నిద్రినుభారదు నిజమును తెలిసితే
జాగ్రిత్త స్వప్నలు జెరుటగాదె
యివిలేకపోవుటె యీ నిద్రిపోవుట
దీనికి నిజమాను దివిరిచూడ
అచలంబు యివిలేక ఆక్రిమించుచున్నది
దానికన్యము గలదె తలచిచూడ
వేయిమాట్లకును నిది విలసించుచుండెనా
పరిపూర్ణమై నిండి బాయకున్న
గీ॥ దనుచు నెరిగిన తానైయె యమరె నాత్మ
సృష్టి ప్రితిమలోలున సారదిదనర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౭౨

సీ॥ ఎదురుబడి వాదించె యెరుకగలవారికి
చెప్పిన అతకదు చెడును అతడు
శాస్త్రవాసనచేత చర్చాల కొప్పినా
చెప్పరాదే విద్య చెడునువాడు
మూలమై దేవుళ్లు ముగ్గురున్నారన్న
చెప్పరాదే విద్య చెడునుచుమ్మి
తల్లిదండ్రియు దాత దైవంబుగురుడన్న
చెప్పండి యీవిద్య చలనముడుగ

గీ॥ నెరిగి తెలుపంగవలయును నిరతమతులు
భ్రాంతివిడియు బ్రహ్మంబు బయలుపడగ
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౭౩

సీ॥ బ్రహ్మాండమందున ప్రబలమై జీవులు
జడ మజడంబులై జగతిగలుగు
త్రిలింగములచేత త్రివిధసృష్టియుగల్గి
చావుపుట్టుకలని చలనమునను
యిట్టి బ్రహ్మాండములు యెన్నని లెక్కింతు
మాహాండములతోటి మణగిపోను
కలలోన యిట్లును కనుపడుచుండును
అదియును వకరీతి ఆయెచూడ

గీ॥ యిట్లు తెలియంగ ననవస్తి యాయ్యెదేహ
మెరుకలేకున్న యచలమె యెలమినుండు
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౭౪

సీ॥ మనసునిల్పనటంచు మమతచేనున్నారు
గగనభాగము వాయు గలసియుండు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనసునిల్చినయపుడు మమతచే దేహంబు
దేహితో కూడాను తెగియుపోదె
మనసునిలుపగనేల మమతయురానేల
దేహిదేహములును తెగునుయాల
మనసుదేహములేని మహనీయకారణు
చే తన్ను గనుగొను చెలువుమీర
గీ॥ నపుడు పరిపూర్ణముగనుండు నంతనొక్క
తీరుగాగను అచలంబు తెలివిలేక
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౭౫
సీ॥ పృధివ్యాదిభూతముల్ వృద్ధిగాగలసియు
జిహ్వాన అంగాన జీర్ణమగును
మిధ్యభూతంబులు మినుగురులట్లుగా
మెలగుచునుండును మెలికెగాను
మాయజాలంబుల మహిమలంచునుదగిలి
మశిసిపొయ్యెదికాని మహిమయేది
యిట్టిభ్రాంతిలినిదగిలి యీశ్వరుండునుజేసె
ననుకంపు్రియెపుడును అచలుగనక
గీ॥ అచలు గనుగొన్నపేరేమి అగనుపడక
వొండులేకను పూర్ణమై వుండునపుడు
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౭౬
సీ॥ పంచవిధములసృష్టి పంచభావంబుల
బుద్బుదంబులరీతి భూభువముల
వున్నట్లుగనిసారు వుపములమతములై
కలలోను యీలాగు కనగలేదె
వున్నవెచూడగ పూర్జితులగువారు
ధన్యు జేరగలేరు ధానిసరణి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధన్యులు అచలులై ధరయందె వున్నారు
వారిజేరినకద్దు వసుధ తెల్వి

గీ॥ తెల్వివిడ తాను తెల్గొందు తేటగాను
అమలమయ్యెను స్వభవమై అంత టమరి
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౭౭

సీ॥ పంచపంచకమైన ప్రపంచమందున
వున్న తెలివియెవుండీ వున్నవారు
బ్రహ్మంబునేనని భ్రాంతిచెవున్నారు
వింశతినారింట విశదమగును
విశదమైనట్టుగా విధినిషేధము లేక
పరమపురుషుండుగా పరము లేక
అదియిది యెరుగక అంతిటతానయ్యె
తన్నుతా నెరిగేటి తలపులేని

గీ॥ అచలుడైనట్టి సద్గురు నరయలేక
చలనతమసాబ్ధిలోబడి చచ్చిపోడె
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౭౮

సీ॥ తత్వంబుయందురు తరుచుగాభువిజనుల్
ఆసనంబులచేత ఆత్మగాను
అట్లుగూడి తెగాని ఆత్మగానున్నదె
అర్థంబునకు తగులు ఆశచేత
తమరుముణుగుటగాక తరుచుగా ప్రజలను
తలముణుకలనుజేసి తల్లినారు
అట్టివారును కారు అచలుండు కారణు
కన్నవారిని వాడు గాంచుచుండు

గీ॥ శబ్దరహితంబునౌ దహరచందమునను
యే మొపరిపూర్ణమై తెలివి యేమిలేక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లను వం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్ర॥ ౭౯

సీ॥ అన్యంబుకలదని అనుకోదు యెప్పుడు
అన్యంబులేదని అనదు యెప్పుడు
అట్టిఅచలమునందు ఆవిర్భవించెను
సృష్టినికొందరు చూచుచుంద్రి
యెట్లుగానమ్మను యేమందు శాస్త్రముల్
విచ్చిచూచిన భ్రాంతి విడువలేదు
గానంగగుదురాయు కరుణనుగన్నట్టు
చాలతిప్పలుబెట్టి శాస్త్రములను

గీ॥ అట్టిశాస్త్రాల యేమైన అందగలచె
పొందులను నింతె వుత్తముపురుషుగను నె
పాటిబం డ్లను వం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౮౦

సీ॥ అజుడాదివేల్పులు అభ్యసించినయట్టి
పరమును నెవ్వండు భక్తిగలిగి
వున్నట్టివానికి వుదితమా అచలము
అభ్యాసములులేక అతుకదదియు
అచలమున్నట్టుగా అతికుండుయెప్పుడు
పట్టివిడువనులేక ఘట్టిగాను
సనకాదులునుయిట్టె సరణిసివున్నారు
విధిచేతవిన్నట్లు విదితలగుచు

గీ॥ అట్లుగావున పరిపూర్ణమైనబయలు
నిండుకొనియుండు నిరతమై నెగడివెల్గి
పాటిబం డ్లను వం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందర రామచంద్రి॥ ౮౧

సీ॥ గగనంబు తనకడగానవియట్లుచు
బ్రహ్మాంబునిబిడమై ప్రబలియుండు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అద్వ్యంతమః లచేత అళుకచునుండెడి
చలనంబుచర్చించి చారగలదె
చేతగాకనుతాను శాస్త్రిలుచదువుచు
వున్నదంచునుబల్కు వుపమగాను
తనుజేసెశాస్త్రిలు తనవలెగానెరిగి
అచలుణ్ణిజేర్చి అమృతుడగును
గీ॥ స్వప్నజాగ్రిత లనునవి జాడలేక
స్వపరికాళంబుచేత సనాతనగుచు
పాటిబం డ్లను వం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౩

సీ॥ తన్నుదాదెలిసిన తాను తెలివియుగాదె
తాను తెలిసిన తెలివితోనుగాదె
తెలిసిన తెలివితో తెలియంగ తెలియంగ
అనవస్తఅయివుండు అప్పుడపుడు
యిట్టి తెలివియు బ్రిహ్మమిట్టి తెలివియుతోను
అనుకున్నముక్తిట్లు అతుకునయ్యా
అచలు డాగురుజేరి అనిశంబుశుశ్రూష
అతక జేసిననాడు అచలుడౌను
గీ॥ మీరులేకను దహరము దారియట్ల
వక్కతీరుననుండు తా నొక్కటగుచు
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౪

సీ॥ పృధివిదేహంబులు పృథివందులయమౌను
అపవదేహంబులు అప్పునసణగు
అగ్నిదేహంబులు అగ్నినిసణగును
వాయుదేహంబులు వాయునణగు
ఆకాశదేహముల్ ఆకాశముననణగు
అణగెటిదేహముల్ అచలమగును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అచలంబుచేనెట్లు ఆమెనుజగము:లు
కొలుతురు మెదిచాల కోర్కులలర
గీ॥ కోర్కెచలనంబనెటిది కూశివెంట
బడియు తిప్పను తిప్పలు వదలకుండు
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౪
సీ॥ కలలోనతానుండి కల్లని తెలిసెనా
మేలుకొన్నను తనకు మెలగదాయె
అట్లుగా తెలియుడి అచలుని జేరియు
ప్రపంచమంతయు ప్రబలకుండ
పుట్టుచావును లేక భువిలేక తానుండ
గగనంబురీతిని గలిగితాను
యుత్తమపురుషుడై వుర్విని దెగడొందు
మాయకర్మంబుల మాటలేక
గీ॥ వెలిగి నిరంజనంబయ్యు విమలమగుచు
యిట్టిదట్టిదియనరాక యేమిలేక
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౫
సీ॥ తనకుదేహముగల్గ తగులుప్రపంచంబు
తనకు దేహముపోతె తల్గిపోను
చచ్చినపోకుండు చలనప్రపంచంబు
చావుపుట్టుక లేని సరణి తెలియు
కారణుజేరి తా కలిగుండికనలేక
తానులేకుండిన తావు తెలియు
తెలిసితె అచలంబు తేటగావుండు
వుండినఅచలులై వుర్విగలరు
గీ॥ అవ్యయంబయ్యు దివ్యమై భవ్యమగుచు
కలుగుటయు లేకపోవుట కనగరాక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౭

సీ॥ వేదాంతశాస్త్రిలు వేలసంఖ్యలుగలవు
వెతకిచూచెటివారు వేలుగలరు
యేమిగనివున్నా యేదిగననున్నారొ
వాదంబులనుబడి వదరుకుంచు
వదల శహంకృతి వదులుచు గెలుచుచు
వాడుచునుండిరి వాడుకగను
కారణగురుమూర్తి కరుణగల్గినవారి
కడపటనిలువరు కదలకుండు

గీ॥ అట్టివారలు భూమిననేకులుండి
రచలుగన్గొని నిందింతు రల్పులగుచు
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౮

గీ॥ కాలంబులోబడి కడ తేరగతిలేక
మునిగిపోవుచునుందురి మూర్ఖులకట
మూలంబువుంటేను మునుగునాజగములు
జగములుమునిగిన జనులుగలర
దేహముల్ గలిగిన దేవతుల్ అయినను
మునుగకవుందురో ముక్తిగలిగి
ముక్తుండు నిత్యుండు ముగ్గురందునలేడు
అఖిలముక్తులులేని అచలుడొకడె

గీ॥ అట్టిదిట్టిది యనరాకయుంతటమరి
కరతలామలకమై వెల్గకననుగాక
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౯

సీ॥ ముక్తన్న మోక్షంబు ముక్తన్న మృతియును
నిత్యమోక్షముగల్గి నెగడుజగము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జగముపిడినయతడు జగము లేకుండు
అన్నమయకోశంబు అంటకుండు
యిటువంటిగురువును యిలయందువున్నాడు
వెతకియు కనవలె వేడుకగను
కనిన నచలునిజూడ కరుణతోదెలుపును
కనకున్నవారిని కానకుండు

గీ॥ గాన నిరభానగురుమూర్తి గాంచినపుడె
పరనిరంజనబ్రిహ్మంబు బట్టబయలు
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౮౯

సీ॥ చిత్తుయందునయపుడు చిత్తంబుపలసను
పుట్టిందిసృష్టనుచు పూనిపల్క
వాయువువల్లను వారితరంగాలు
పుట్టినట్లే సృష్టిపుట్టెననుట
చిత్తుకువేరైన చిత్తంబుపుట్టెనే
చిత్తును చెవినింపజేసుటయును
యిటువంటిమాటల యీశుండు యిముడునే
అచలుజేరియుకనక అతకదయ్యో

గీ॥ సర్వదేశంబులందుల సర్వకాల
సర్వవస్తువులమరిన సద్గురుమూర్తి
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౯౦

సీ॥ జీవుండుదేహియై జీవింపుచున్నాడె
అన్నపానంబుల ఆశలేక
అన్నపానాదుల అతికిజీవుండాయె
లేకుంటెపోవును లేచియెపుడొ
అటువంటిజీవుడు అచలుండుయెట్లౌను
అందరుయెఱుగగా అతకదనుచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అట్టిజీవుండును యెట్లాయె దేవుండు
దేవుడు అచలుడై తేజరిల్లు
గీ॥ అందు శశరీరి గనుగొను నపు డెతాను
మానియును బట్టబయలుండు మారు లేక
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౯౧

సీ॥ ఏవిత్తునాటితే యేచెట్టుమొలచింది
అచలుండు విత్తైతె అదియు మొలచు
అన్నరసంబున అయినబీజంబును
అమృతమైవున్నదె అచలమతికి
అన్నబీజంబును అహముయ్యుండియు
అహముబ్రహ్మనిపుట్టు ఆశ్రమముల
యింతయు తెలియంగ యీశుండు లేనట్టి
అచలుణ్ని జేరక అందబోదు
గీ॥ పొందుగాదును బ్రహ్మముకందువీను
సందులేకను నిండియు నద్ధియగుచు
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౯౨

సీ॥ జలజంబులన్నియు జలము లందునబుట్టి
జలముకు వేరుగా జెలగినట్లు
జలజపత్రింబులు జలము లందునవుండి
జలమును నంటక జెలగినట్లు
కుమ్మరపురుగును కూడుండు బురదను
బురదంటకుండును భువినిజూడ
ఆలాగె అచలుండు అందరిలోనుండి
అభ్రింబునను దివియు నంటనట్టు
గీ॥ రత్నచాయలు సూత్రముకు రానియట్లు
నుండె దేనికి నంటకనుండె స్వయమె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౯౩

సీ॥ నాల్గుయుగంబుల నాల్గువర్ణంబుల
నాలుగాశ్రమముల నాల్గుదిశల
జీవాత్మ పరమాత్మ జీమూతమున్నట్లు
తనకు కప్పినదనే తలపులేక
వున్నది అచలంబు వున్నది అని అనే
యెరుకయు తగులక యెప్పుడెట్లో
ఆటువంటి గురుమూర్తి అవనిలో వున్నాడు
అతని తెలియుగ వశమె అజునకైన

గీ॥ పరనిరంజనవిభుదయ పరిణమించి
నిరతమై యేమిగనరాక నెళవులేక
పాటిబం డ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౯౪

సీ॥ బ్రహ్మయుతనకు దా భ్రమపొంది జీవుడై
గురుతుచెప్పిన తన గుఱుతుగనెనె
కనలేక సృష్టికి కర్తయు ననుకొని
యికయెవరు నాకన్న యింతటికిని
యేనుబ్రహ్మనుయని యెరుకచే వీక్షించు
అతనికి అచలంబు అతుకునయ్యా
అతుకుసద్గురుకరుణ అనిశంబు గలిగిన
అహమణిగి తాలేక అచలమయ్యె

గీ॥ పూర్ణమై యేమి తెలియని పొలువుమిగిలి
నిండి వొండును గనరాక నెగడుచుండు
పాటిబం డ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౯౫

సీ॥ ఇటువంటి గురుజేరి యున్నిపోకలుమీరు
వుండుండి యిలమీద పూర్ణితముగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిత్యులై సత్యులై నెగడివుండురు మీరు
కపటమార్గంబుల కలతలేక
పుట్టుచావునులేక భువనముల్ మెరుగక
భువనాలవుండును భూరియశలు
శిష్యులకొరకు దా శివుడన వొప్పియు
బట్టబయలుగ తాను భ్రాంతిజెరుచు
గీ॥ భ్రాంతిచెడినను అచలంబు బలిసియుండు
ఏకతీరుగ పూర్ణమై యిట్టిదనక
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౯౬
సీ॥ అచలంబువున్నది అనుకున్న అతకదు
లేదని అనుకున్న లేకపోదు
కలిమిలేములు రెండు కలగన్నరీతిని
కనుచుండవలయును కణకతోటి
తెలిసినవాడనని తెలివితోనుండిన
యప్పటి యగచాట్లు యెప్పటట్లె
యిక యేమిచెప్పేదు యిక యేమి కలదందు
యీచెప్పినవియెల్ల యిముడకుండు
గీ॥ యిమిడి రహితంబునైన యీవృత్త బట్ట
బయలుకేమియు లేకను పరిబలియుండు
పాటిబండ్లనువంశేంద్ర పరమసాంద్ర
రాజయోగీంద్ర సుందరరామచంద్ర॥ ౯౭
సీ॥ అచలంబుకన్నను అన్యంబులేదనె
యుక్తిని ప్రపంచముండి తెలియ
యిట్టి ప్రపంచంబు యీశ్వరుం డేమెరుగు
మనసు తానెరుగును మనసుచేత
మనసు మాయేకాని మనసేడవున్నది
మాయమాటలచేత మనసు అనిరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అచలులైనవారు ఆలాగు అనుకోరు
యేలాగు అనుకోరు యెప్పుడెట్లొ
గీ॥ వున్నదున్నట్టు పరిపూర్ణ మొక్కటీరు
గాను వెల్గొందు యిట్టిది గాంచకుండు
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౯౮
సీ॥ ప్రపంచమందున ప్రజలు పెట్టినపేర్లు
సంకేతముననుయీ సరణిగాదు
అచలుడౌగురుమూర్తి ఆనతిచ్చినయట్లు
ఆత్మనతికుండగను ఆడితిట్లు
తప్పులుగలవని తగిలినిందింపక
దిద్దకలిగినమీరు దిద్దరయ్యా
దిద్దుడి నాతప్పు ధీరులు మీతప్పు
వున్నదేతప్పును వొప్పగలరు
గీ॥ గాన వోపికవుంచియు కరుణతోడ
వ్యాసప్రోక్తంబుజేయుడి వాసిమీర
పాటిబండ్లనువంశేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౯౯
సీ॥ ఇన్నియు వినియును యిహముతో తాబోయి
అచలంబువున్నది అనుచు తెలియ
అంతట అచలమై అమరియువుండును
యింతకన్నను లేదు యిదియుక్తి
నమ్మికవుండెనా నమ్మివుండుండిలను
నమ్మికలేకున్న నడవకుండి
నాకు తెలిసినయంత నమ్మినేజెప్పితి
నాయిష్టమిదియని నరులునమ్మడి
గీ॥ పారలనేటికి మాయలో మునిగిమునిగి
కలను జాగ్రిత నిద్రినుగనుట భ్రాంతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౧౧౦

సీ॥ శాలివాహనశకము చనినవర్షంబులు
వేదరసరుషి చంద్రివిధముదనరు
లికయుగంబున ప్లవ కార్తీకమాసాన
చెప్పితి శతకంబు చలనముడుగ
వోపికుండినవారు నొప్పియుచదువుడీ
వోపిక లేకున్న వూరకుంట
చాలు కారణు నాజ్ఞ సతమై పరికాశించె
కోపంబుసేయును కోరకుండి
గీ॥ కోరికయు కోపశాంతంబుకూడదరిమి
వున్న అచలంబె పూర్ణమైవుండివుండె
పాటిబం డ్లనువం శేంద్రి పరమసాంద్రి
రాజయోగీంద్రి సుందరరామచంద్రి॥ ౧౧౧

సంపూర్ణము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కందార్థములు

కం॥ మేదినిగల గురుజనములు
సాదరమతి శిష్యులకును సర్వమిదనుచు౯
వాదించి బోధజేతురు
వేదములే సత్యమనుచు విధియిదియనుచూ
మోదముబెనసి పాదేరుపరచి
పాదాలకనువారి పాదాలుగ్రైకొని
పదెపాదెవారి పజ్జనెతిరుగుచూ॥ విధియిదియనుచూ॥ ౧

కం॥ తరుణముగలదిది స్థిరమతి
నిటుచూడుమనియు తెరువిదెయనియు౯
గురిబెట్టి పరమదనుచును
సురుచిరముగ శిష్యవరుల సారదెరగిపోకా
శిరికరిగములు తురగములానేకా
ధరనగ్రిహారములు వరమణిగణములు
వరహాలు మొహరీలు వలసినట్టుగొనుచు॥ సార॥ ౨

కం॥ తారకముకన్న మిక్కిలి
వేరెతెరువేది చిన్నెలివిగనుమనుచు౯
తీరుగడచేసిదీనికి
మారేమియు లేదుచుక్కా మరినొక్కటేగా
మెరయుచునుండౌ వరియించుమనగా
అరుదైన చీనాంబరామూలు రథమూలూ
సిరిమించుబంగారు శిబికెలుగైకొని॥ మరి॥ 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కం॥ మనసేమి లేకవున్నదె
మన సమనస్కమనిపించు మార్గముగనుడీ
వినుమిది వుత్తమమరయగ
తనువుండియు హంసనడవ దనియిదితరుణం
కనుగొనలేదు తనకికమరణం
సునయోక్తులనుమంచి సుభోజ్యములుగాని
ఘనమైన గృహములు గయికొనుటలుదొడ్డా॥ కను॥ ౪
కం॥ మానసముకన్న వేరే
కానగలేదనుచు గురునిగనిపూజింపుం
డే నియమమేమి దప్పక
తానే తానౌనటంచు తనుజెప్పకుంచు
దానిగాంచు మానానుమంచూ
కానూకకట్నాలు కలవస్తువులు నెల్ల
యీ నెలవుజేసుక యిచ్చుకొద్దిగగొని॥ తను॥ ౫
కం॥ సాలోక్యము సామీప్యము
ఆలో సారూప్యముగను నటసాయుజ్యం
మేలిమిగ తానెనౌనని
చాలాబోధింతురేమొ చలపట్టితమరూ
తెలసుకవనరు తొలిగీనా కనరు
చెలగమెలగిసేవ కలకాలమునుగొని
పలుమారుపూజింపబడి వెలుగుచుండాగ ॥చల॥ ౬
కం॥ ఏమియు లేదనిజన్మం
బామిక లేకుండజేయు బయ లచలునకున్
యేమైన యివ్వదలచియు
యేమియు ఆయనకు కావలెననివుండెమనకూ
సమయమునిప్పుడె సమకూర్చమనకూ
అమలమౌ బియ్యాము అర్ధశేరైనాను
కొమమాని యివబోతె కరుణబుట్టదాయె॥ ౭

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪౦॥ వసుధలో అశరీరినిండుక
పసమించినపాటిబండ్ల భవమొంద మహా
అసహాయసుందరార్యన
వెసచలనము దొలగివెలగె వెలకాచలనమునూ
ధనమేమిలేక మనలాశతగను
విసువాశశిష్యులకు పొసగించినదిమరల
రసికులైకానుకా మనలాశయిచ్చిరి॥ వెల॥ ౮

౪౦॥ వరపరిచి చన్నభూసురు
వరుడచలమె భువినిదివిని పాతాళమునర్
పరిపూర్ణమై వెలింగెను
సరివొండును లేకనిండీ సరణానరాశ
గురుధనమయ్యు చరియింపబోకా
తురియామాతీతము తెరవులేమియు లేక
గురుగోప్యమై యేమో పరికింపరాకుండె॥ నర॥ ౯

సంపూర్ణము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీగురుభ్యో నమః.

పరిచి చెన్నయ్యగారు చెప్పిన ద్విపదలు, తత్వములు

ద్విపద॥ తొలుతనొక్కటిమాయ దొరతనముపూని
తలప మూలములేక తరలకనిలాచె
ప్రికృతిపురుషులునయ్యి ప్రిభవించిచాల
వికృతభ్రాంతినిబొంది విపరీతమైన
మెరుకచే కలగాంచి యేర్పడితాను
పరబ్రిహ్మమన నాదిపథమునై వొక్క
మాహాండమనప్రిబలి మరియుబ్రిహ్మాండ
బాహుల్యమింతని పరికింపరాని
అండాండములుమెన్నొ అరయగాపెక్కు
తేండోపతంతముల్ తలపనొకటొకటి
మై త్రిగుణముల్ తానెమై యేరుపడియు
నై త్రిమూర్తులుబ్రిహ్మ హరిహరులనాగ
వృద్ధిస్థితిలయకర్త లొప్పగా నగుచు
పృథివాది పంచభూతములయ్యిపుట్టి
యింద్రియసంఘముల్ యేర్పడనమారి
సాంద్రిత మనమాది సరణివాల్గయ్యి
పంచవిషయంబులు పంచబ్రిహ్మలూను
పంచశక్తులు దహరపంచకంబగుచు
లక్షింప మెనుబదినాల్గులక్షలూను
వృక్షాది జీవరాసులు వొప్పచుండె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అందుద్భవంబైన వటు వివరింతు
నందు యిరువదిలక్ష లనగవృక్షమూలు
పదపడి పదిలక్షలా పక్షులరయ
వదలక నవలక్ష పరుసతోయములు
ముప్పదిలక్షలు మొనసిపశువులూను
కఫిక్రిమికీటకాల్ గలిగెపదకొండు
లక్షలు నరులు నాలుగులక్షలయ్యె
వీక్షింప బ్రహ్మ క్షత్రియవిధమునయ్యె
వైశ్యశూద్రులనంగ వొప్పుచునాల్గు
హాస్యమానము లేక అమరెవర్ణమూల
అర్థాష్టమాశ్రమంబులునయ్యె వెలసె
సార్థకమా వేదశాస్త్రముల్ జేసి
పాదేశుపర్చి మతభాష్యముల్ జెప్పి
ఆవరణవాందుచే అఖిలమంతాను
సందీకఅహామనే స్థానమైసిలాచి
అందింపరాకయా అక్షులయందు
ప్రబలినఅండంబు ప్రభవెల్గుచుండ
సొబగైన నవఖండసూత్రముల్ గల్గి
అమరియున్నది చాలఅద్భుతంబుగాను
విమలమై వేశ్వేర విశదంబు నగూచు
అందొక్కఖండము కరయనిర్ణయాము
పొందుగా యేనూరుకోటులై భూమి
కుంచువ గిరినదికాననంబులాతో
యొందుజూచినతాను యేర్పడిసృష్టి
రాణించివుండె హేరండపత్రంబు
కోణముల్ గలిగియు కూడిఛప్పన్న
దేశముల్ విలసిల్లె దేవాసురాది
పైశాచహంశల బహురూపములాను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వొక్కటనుదయించె నుత్సాహమునాను
నిక్కముతానసె నిజమునునెరిగి
వుండిజీవుడునేను వుపరియీశ్వరూడు
నిండివున్నాడని నెరిగింపుచూను
వున్నట్టినరుడనే వట్టిమాయకును
మెన్నసూరేడులు యుగునునాయువును
ఘనతచెప్పగనిత్యగణ్యమైవొప్పి
చనుబెరిగితనకె తా సంతోషపడూచు
రాజ్యభారంబున రాజసంబుగాను
పూజ్యుడై అయిశ్వర్య భోగముల్ గలిగి
పెద్దలగనలేక పెండ్లాముబిడ్డ
లొద్దికతోగూడి యుండి యీరీతి
కమలాసనునియాజ్ఞ కలిగినయట్లు
సమవర్తిపురిస్వర్గ సరణానుభవించు
యింతయేమియులేని యెరుకచేమాయ
భ్రాంతికలలోకల బహువిధగతూల
యింతెగాంచును సృష్టి యేమియులేదు
పంతుకెక్కిన మాయ వక్కటిదప్ప
భ్రమపొందుచుండదే బయలు దేరకాను
భ్రమరహితమై బ్రహ్మభావంబులేక
కనకున్న భ్రాంతికుల్ కడతేరలేరు
తానసె ఘనమాయ తగలకవుండి
అకలంక గురుపాదుకాంఘ్రులుగొలూవ
చేకురు శ్రీగురు చింతనదొరూక
కాకతాళన్యాయముగలియు నంతటాను
సాకిఅన్యములేక సుముఖమై నొకాట
తనులేక అచలమె తప్పకనిండి
అనవిన కనరాక చనిపుట్టకుండు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వరపాటిబండ్ల సుందరరామగురూని
కరుణచే చన్నయ్య ఖంవిధికనూడి॥

౨ మధ్యమావతిరాగం—తత్వము

అరచేతిలో వైకుంఠము దృఢమై అచలమె వున్నది వోరన్నా
అరుదది అందదు అందరికైతే అం దశరీరికి వోరన్నా॥ ౧
అరచేతిలో వైకుంఠము తెలిసిన అతిశయగురువదె రోరన్నా
పరిపరివిధముల భ్రాంతులవిడచియు భద్రమునైనది వోరన్నా॥ ౨
ఎరుకమరుపులు యెన్నడులేకను యేరుపడ్డదది వోరన్నా
తరుచుగ దహరము రీతిగనొప్పియు తథ్యమునైనది వోరన్నా॥ ౩
పలుకదు ఝళుకదు నిలుకడగలదది మెళుకువగనుగొను వోరన్నా
చులకన సద్గురు సూచనగాంచిన సులభమునైనది వోరన్నా ౪
పడపడి నిరతము పరిపూర్ణంబై కొదువలు లేనిది వోరన్నా
ముదమునుఖేదము మొదలునుకొనయును మెదలుటలును లేదోరన్నా॥ ౫
రాదును పోదును వాదము లేదును లేదనగాదుర వోరన్నా
బోధకు నందక భుక్తిని గాంచక సాదరమైనది వోరన్నా॥ ౬
జననము మరణము లందుటలేదది అనయము నిండినదోరన్నా
వినమును జూడదు ఘనమై యేమో తనకు తానెనగు వోరన్నా॥ ౭
బహురూపములను తనలో దిరుగగ పథమైవున్నది వోరన్నా
సహమూలమునై సతతము వెలుగుచు సహము వహింపదు వోరన్నా॥ ౮
పూజలజిక్కదు యోచనకందదు రాజైవున్నది వోరన్నా
నిజముకల్లయు నెరుగనిదవుచును నిర్వికారమది వోరన్నా॥ ౯
కాలములన్నిట కలిగియున్నదది కనగలవారికి వోరన్నా
లరూపములును ఖంవిధ నమరియు కనగానున్నది వోరన్నా॥ ౧౦
చలనముగాదును మలినము లేదును తొలగగరాదుర వోరన్నా
పొలియదు యిట్టిని కలియదు నొక్కటి కులగోత్రము లేదోరన్నా॥ ౧౧
నామము లేదుర నీమము లేదుర నేమరకున్నది వోరన్నా
స్వామియుజీవుడు సర్వములేనినిధానమునైనది వోరన్నా॥ ౧౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూలములేనిది జాలముకానిది శీలములేనిది వోరన్నా
ఆలయపడి నేననుచును నాడక అమరెను స్వయమై వోరన్నా॥ ౧౩
జ్ఞానములే దజ్ఞానములేదుర ధ్యానములేదుర వోరన్నా
లోనూబయలను యేమియులేని ధామమునైనది వోరన్నా॥ ౧౪
పాటిబండ్లనుసుందరగురామబ్రహ్మము గనుగొన్ను వోరన్నా
మాటలేటికిక స్వతసిద్ధమునై మసలెపరాపర మోరన్నా॥ ౧౫
పరిచిచన్నయన తరచ నిరంజన సరసిజబాంధవు డోరన్నా
స్థిరమతిగొలచిన పరిపూర్ణంబౌ తెరువదె నమ్మిన వోరన్నా॥ ౧౬

3 తత్వము—కళ్యాణిరాగం—అటతాళం.

౧ బ్రహ్మమెరుగదురా యిట్టని బ్రహ్మము యెరుగదురా। బ్రహ్మమునెరుగుదు భ్రాంతియునింతె బ్రహ్మాదులు పరబ్రహ్మము పొందగ॥ బ్ర॥

౨ అవ్యయమైనదిరా। మిక్కిలి దివ్యంబైనదిగా। అవ్యయమైనది ఆదికనాదై దివ్యతేజమై భవ్యము ననెటు॥ బ్ర॥

౩ వాచ్యముకానిదిరా పలుక నవాచ్యముకానిదిరా। వాచ్యముకాని దవాచ్యముకానిది వాచ్యవాచ్యముల కవ్వల నననెటు॥ బ్ర॥

౪ భావముకట్టదురా। పట్టున భావము కొట్టదురా। భావము కట్ట దభావముకొట్టదు భావభావముల పరిహారమననెటు॥ బ్ర॥

౫ దృక్కునకందదురా। కనగ నదృక్కునకందదురా। దృక్కునకంద దదృక్కునకందదు చక్కనిస్వప్రభ అక్కజమననెటు॥ బ్ర॥

౬ పాటిబండ్లాన్వయురా। కారణమేటి సుందరగురువురా। పాటిబండ్లాన్వయ మేటిసుందరగురుడౌటచలబ్రహ్మమరయుడి సుముఖులు॥ బ్ర॥

౭ కోనేటిపురియనరా నౌననపరిచనరా। కోనేటిపురిలో నౌననపరిచినిధానము చెన్నయభానుజ తెలియుడి॥ బ్ర॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪ తత్వము—కాంభోజిరాగం—అటతాళం

బ్రిహ్మము నాకు మెరుకాగలదా పలుకారయ్యా । బ్రిహ్మ మెరుకా మెట్టులౌనో పట్టారయ్యా॥ ౧ ధారుణే దు శూన్యమానా తగునటయ్యా । మారుత్పాదమందు ధారూణాన మార్గమయ్యా॥ ౨ వారిలుందు నిర్జలమానావప్పునయ్యా । వారిగలదా నిర్జలమందు వట్టిదయ్యా॥ ౩ జాతలేదూసందూచలువా చలగునయ్యా । శీతామందూ వహ్నిగలుగా చిత్రామయ్యా॥ ౪ గాలియందు నివాతామూ కలఁగునయ్యా । తూలఁలేనివాతము గాలిదోచునయ్యా॥ ౫ దివికిరూపా మొకటిగల్గి తెరలునయ్యా । అవిరళరూపామొప్పా దివియు నమరునయ్యా॥ ౬ సూర్యునాకు చీకాటున్నదె చూడరయ్యా । సూర్యుడుండునె చీకటందు చోద్యమయ్యా॥ ౭ ఆర్యుభావామిట్టిదనా నౌనటయ్యా । ఆర్యుడొక్కాభావామునకు నందునయ్యా॥ ౮ అచలమునకు చలనమొప్పానగునటయ్యా అచలమునాకు అచలమొప్పి అలరునయ్యా॥ ౯ సూచరిత్రికారణుడొకడె సుముఁఖుడయ్యా । నిచయామూగ తానే తానైనెగడునయ్యా॥ ౧౦ పాటిబండ్లాసుందరగురుడె బ్రిహ్మమయ్యా । మాటలేలా వెయ్యివేలు మరువారయ్యా॥ ౧౧ వసుధలో కోనేటిపుర నివాసుడయ్యా । రశికుడైన పరిచిచన్నారాయుడయ్యా॥ బ్రి॥ ౧౨

౫ తత్వము—బిళహరిరాగము—అటతాళం

ఇంద్రియవిషయాలె యింతయూ । సాంద్రిరుచిబ్రిహ్మాసరణిమె॥ ప॥ యింద్రియవిషయాలె యింతనెంతయునంత । సాంద్రిరుచి బ్రిహ్మానరణి సత్తననెట్లు॥ యిం॥ ౧ త్వక్కుకువిషయాము స్పర్శోష్ణశీతా । అక్కాజముగ బ్రిహ్మమని నరయుటదియెట్లు॥ యిం॥ ౨ దృక్కుకువిషయాము దృశ్యాముమైవుండు । దృక్కుబ్రిహ్మమని శ్రుతిని దొడరిపలుకదియెట్లు॥ యిం॥ ౩ వీనూలకును శబ్దవిషయామునగుచుండు మానూగా నాదామె మరి బ్రిహ్మమనుటెట్లు॥ యిం॥ ౪ జింహకువిషయాము చర్చింప షడ్రుచి । గహ్వరమె బ్రిహ్మనిగణుతించు టది

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మెట్లు॥ యిం॥ ౫ నాసికకును విషయవాసనమైనప్పుడ। చేసియు బ్రహ్మ మావాసనయనుటెట్లు॥ యిం॥ ౬ మనాసుకును మెరుక మఱివిషయమై వుడు పూనెసుకబ్రహ్మని బోధించుటదియెట్లు॥ యిం ॥౭ వర పాటిబండ్ల సుందరగూరుడె అచలు। నురుచూతిగొలచిన పరిపూర్ణుడౌటెట్లు॥ యిం॥ ౮ ధరణిలో కోనేటిపురవరమున పరిచి। శరదిందుచన్నార్య సమరాసముచలిట్లు॥ యిం॥ ౯॥

౬. బిళహరిరాగం—ఆదితాళం

తనుతారతమ్యాలతగలదు ।విను బ్రహ్మ మవ్వాలపేడదు॥ప॥ తను తారతమ్యాలతలువ నాలుగునయ్యా। చనవల అచలమె చాలా సత్తసనేమె॥ త॥ ౧ తెలిసితిననిమెంతో తెలివిచెగలస్థూలదేహము నదిగాదు దివ్యపాథంబౌన॥ త॥ ౨ కలలోన సుఖదుఃఖకరము లాను భవించి। మెలగుసూక్ష్మతనువు మేటిపదంబౌను॥ త॥ ౩ జాగ్రిత్సుషూప్తుల సంచరించుట నెరిగి। అగ్రికారణమైన దదియవ్యయంబౌన॥ త॥ ౪ అక్షిమానను వాక్కు కందరాదగు మహాలక్షరమా కారణాంగమెను నియాన॥ త॥ ౫ వసుధ పాటిబండ్లవార్ధిశశాంకుండు। రసికూడా సుంద రరాము డమలమూర్తి॥ త॥ ౬ పొసగించె కోనేటిపుర పరిచి చెన్నార్య ననహాయుడీరీతి నార్యాలుమోదింప॥ త॥౭॥

౭ తత్వము—బిలహరి రాగం

సద్బ్రహ్మమేనానియు । అచలమునైన నుద్బ్రహ్మమెట్లాను నో॥ సద్బ్రహ్మస్సశ్శివ స్సాహారియని శృతిబలుక దుర్భ్రమలెచైల న్యందొరుకూనె చెప్పడి॥ స॥ ౧ విభ్రాంతులైయిట్టి దభ్రాక్తులునమ్మి। శుభ్రమైన ఆత్మశోధింపనగు చెపుడు॥ స॥ ౨ ఆభ్రాలయముకైదు ఆవలించెటిపేలుఃవభ్రాజమో నిజమో పరికించి చెపుడి॥ స॥ ౩ సుదు చిరమగు పాటిబండ్ల సుందరగూరూ । వరమూతియగు కరుణవారాధి దేలాకా॥ స॥ ౪ నరసావ కోనేటిపుర పరిచి చెన్నార్య అరలేకగొలి చిన అదిమె అవ్యయపదవి॥ స॥ ౫॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౮ తత్వము—కాంభోజిరాగం

చూపుబ్రిహ్మమనుచు బలుక నౌనా । పాపాలకునూ। గ్రాపా మొకటి నమరియుండునే॥ చూపూ బ్రిహ్మమనుచూ లేద మాపో వుచున్నాదనగారూపు। మెట్లో పాపాలకునూరూఢిగలిగె నద్భుతముగా॥ చూపు॥ ౧ రేపూమావూ లేనిగురుని ప్రాపుదొరకా అచలమదిమె। దీపా మినుడిలోనాగలసి తేజమొకటి యనగానేలె॥ చూ॥ ౨ తీపూ లమృతామందు మెలగి తెలియరాకా మేలిమైన రూపణంబు సేయాగూఢ నిరూఢమౌ నవచ్చునెట్లు॥ చూ॥ ౩ తేపా తేపా పాటిబండ్ల దినమణియగు సుందరార్యు। యేపూమీర పాదయుగము లెపుడుగొలుచు టచలామ దియె॥చూ॥ ౪ వోపికాతోకోనేటి పురికాపురించె పరిచిచెప్నా। యీపా రాపారార్థమిటులు చూపిచెప్పె సుముఖులకునూ ॥చూ॥ ౫

౯ తత్వము—బిళహరి రాగం—అటతాళం

ప్రిజ్ఞానంబ్రిహ్మనియు। ప్రామినుకులను। విజ్ఞానమిట్లానియు। ప్రిజ్ఞానం బ్రిహ్మని ప్రామినుకులుబల్క సుజ్ఞానమొకటనుసూటె కార ణమునకు॥ ప్రి॥ ౧ తజ్ఞాలుగనుటెది తా తత్వజ్ఞాలు గన రిటుతా తజ్ఞాలు గననిటు తలప తత్వంబౌనె అజ్ఞానమిదిఅచల అవ్యయంబననేమి॥ ప్రి॥ ౨ విషయేంద్రియంబులన్నియు। నొక్కటాను। మృషలానుచునుయెన్ని యు విషయేంద్రియములన్ని మృషలానుచను ఝషభిష లేక పరమహో రుషి అచలమననేమి॥ ప్రి॥ ౩ నేమైనదహరాముగా వున్నదియేమో నాటి కనాటిదిగా నేమైనదహరాముమీటి అవాచ్యమై నాటికానాటికి పాటున్నదననేమి॥ ప్రి॥ ౪ పాటిబండ్లాబ్ధోదయూ చక్కనియిందు। మేటి సుందరగురువుయూ। పాటిబండ్లాబ్ధేందు మేటెసుందరగూరూ పాటావమునపాదాపద్మాలే భజియింపు॥ ప్రి॥ ౫ వసుధకోనేటిపురి యూ। నిజనివాసాముగా జేసియూ। వసుధకోనేటిపురి నివాసాముగా జేసిరసికుడౌ శ్రీచన్నారాయార్యుడననొప్పె॥ ప్రి॥ ౬

౧౦ తత్వము—బిలహరిరాగం—అటతాళం

అహంబ్రిహ్మాస్మ్యాని శ్రుతులాడగరవిరశ్మి॥ ప॥ అహం బ్రిహ్మాస్మని శ్రుతినొడువగ వోహోఅచలము వప్పునెచెప్పెడి॥ అ॥ ౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సోహము పలుకునుగా । హంసోహము పలుకునుగా । సోహముపలుకగ సోహము పలుకక వుహాయు దేనికివుండును చెపుడి॥ అ॥ ౨ దేహము పుట్టెనన । దానను దేహియు వుండెననా । దేహము దేహియు మోహమింతె । సోహంబనగను నౌనటె చెపుడి॥ అ॥ ౩ సుందరగురుమహిమా చక్కనినందముగనుగోనుమా । సుందరగురుమహిమందముగనుగొన । డెందవిహీనుల కందుచునుండును॥ అ॥ ౪ పొందుగ పరిచనరా । నాత్ముడునందున వెలుగునురా । పొందగు పరిచననందున నాత్ముని చెందిన చన్నయచంద్రుడె అరయగ॥ అ॥ ౫

౧౧ తత్వము—రేగుప్తిరాగం—ఆదితాళం

అయమాత్మ బ్రిహ్మముగా । ఆదిని శ్రుతినయముగ తాదెల్పగా । అయమాత్మ బ్రిహ్మము అని శ్రుతియును దెల్పు । నియమామై వున్నాదె నెరుక గలిగియపుడు॥ అ॥ ౧ సర్వం ఖల్విద మనాగా । పూర్వపుచదువు । నిర్వహించటు బల్కగా । సర్వం ఖల్విదమని సమరానమెరిగింప చౌరవగునె అచలాముచూడ చలన ముగాదె॥ అ॥ ౨ నివ్వారిముల్లానగా । వేదములందు మెవ్వేళ ప్రిభ వెల్లగా । నివ్వారిముల్లాన మెవ్వేళ ప్రిభవెల్గి అవ్వారియగు రూప మమరుటాదియునౌనె॥ అ॥ ౩ వెనకాముందును దానెగా । స్వయం వ్యక్తి । తనను తా గాంచానుగా । వెనకాముందును నడుము వివరింప తానాను పనియొకటి కలిపించా, పట్టుదలకుండానె॥ అ॥ ౪ పాటి బంధ్లాంబ్ధేందుగా । దేశికస్వామి । మేటి సుందరరాముగా । పాటి బంధ్లాంబ్ధేందు మేటి సుందరరాము కూటూవగలిగిన గుణరహితమది సుమ్మా॥ అ॥ ౫ ధరణి కోనేటిపురీసీ । పరిచివంశ । శరధిచంద్రిని చన్నని । ధరణి కోనెటిపురి పరిచిచన్నార్యుని అరసికొల్చియు పొందు దవ్యయానందము॥ అయ॥ ౬.

౧౨ తత్వము—బిలహరిరాగం—అటతాళం

తెలిసినదె బ్రిహ్మనిరి । కాదుకాదు । తెలియనిదె బ్రిహ్మనిరి । తెలిసినది తెలియనిది ఘోరియకున్నది బ్రిహ్మమిల నరులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పలికేటి పలుకెట్టులో కాని॥ తె॥ ౧ భావామె ఆత్మానిరి। పట్టిది మాయా। భావామె ఆత్మానిరి। భావాభావము విడిన భావామాత్మ నుజనులు భావామొక్కటి యేరుపడియుండుటెట్లానో॥ తె॥ ౨ దృక్కేతానని యానిరి। యెక్కడి దృక్కో। దృక్కేతానని యానిరి। దృక్కా దృశ్యము వదలి ఎక్కాటిగను దృక్కే చక్కాటి మర్త్యులకు సమకూర్చులేటి విషయం॥ తె॥ ౩ తుర్యామెసత్తానిరి। భ్రమయగునింత। తుర్యాదీపమె యానిరి। తుర్యాతుర్యము కవల ఆర్యుసుందరరాము చర్యాప్రాజ్ఞులకెట్లా మర్యాదగననౌనె॥ తె॥ ౪ పరిచిసాగరమానిరి। అమృతాంశుడె। తరచ చన్నడె యానిరి। పరిచిసాగరయమృతకరుడుచన్నడె యాని తరచ మనుజులు నాల్గుతనువులాదినవిగాక॥ తె॥ ౫.

౧౩ తత్వము - మధ్యమావతి

బైలేబ్రహ్మమురా యీవృత్తి బయలేబ్రహ్మమురా॥ బయలేబ్రహ్మము బయలేఆత్మయు బయలేఅచలము భ్రమయుడిగినకడు॥బ॥ ౧॥పుట్టదుగిట్టదురా। భువిలో పూజలజిక్కదురా। పుట్టదుగిట్టదు పూజలజిక్కదు అట్టిటుజూచితె అంతటనున్నది ॥బ॥ ౨॥ లక్ష్యముకమరదురా। ఆర్ లక్ష్యము కమరదురా। లక్ష్యముకమరదలక్ష్యము కమరదు నాక్ష్యముగాదది సర్వపూర్ణమా॥ బ॥ ౩॥ స్థూలముగాదునురా। చూచితె సూక్ష్మముగాదునురా। స్థూలము సూక్ష్మము సుడిశినమోక్షము జాలును భ్రాంతగు చదరదు కదలదు॥ బ॥ ౪॥ ఎరుకయుకావదిరా। యెప్పుడు మరుపునుకాదదిరా। యెరుకమరుపులు యెన్నడులేనిది తరుచుగయేమోతానేవున్నది॥ బ॥ ౫॥ దేహములేనిదిరా। అరయగ దేహియుగానిదిరా। దేహదేహములు తెలియగమృషలని దేహులుయెరిగితె దేహరహితమై॥ బ॥ ౬॥ శ్రవణముకానిదిరా మననము సేయగరానిదిరా। శ్రవణమననముల వివరణలేనిది అవిరళజ్ఞానము కందకయున్నది॥ బ॥ ౭॥ యోగముకందదురా। బహువిధభోగముకందదురా। యోగభోగముల యెప్పెడి చంచల వోగులుపోకుడి వొప్పుగపూర్ణమె॥ బ॥ ౮॥ మూలములేనిదిరా। యీగుత్తెరిగె। లీలశరీరంలేనిదిరా।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూలములేనిది జాలముకానిది కాలములన్నిట కలిగియున్నది॥ బ॥ ౯॥
బయలైవున్నదిరా। బట్ట బయలై వున్నదిరా। బయలైప్రత్యక్షంబై వున్న
బట్టబయలో సద్గురుప్రభువును జేరితే॥ బ॥ ౧౦॥ వైకుంఠముగనరా।
ఆది। అకుంఠితమైనదిరా। వైకుంఠము ఆకుంఠిత మొదువ వికుంఠుడై నిం
డుక గురువగుచుండెను॥ బ॥ ౧౧॥ కైలాసంబనరా। నిదెయిదె। కైలా
సంబనరా। కైలాసంబై కలిగియున్నదది కనగలవారికి కపటములేదిది
బ॥ ౧౨॥ పాటిబండ్లాన్వయురా। దేశికు మేటి సుందరరాములురా। పా
టిబండ్లాన్వయ మేటిసుందరరాము కూటువగలిగెను కోదువలులేక॥
బ॥ ౧౩॥ పరిచనువంశమురా। తెలియగ। పాలసాగరమురా। పరి
చనువంశము పాలసాగరము తరువచెన్న శశితారకమిటులనె॥ బ॥ ౧౪॥

౧౪ తత్త్వము—కళ్యాణిరాగం.

బైలెబైలెబైలెబ్రహ్మము బైలైయున్నాది బైలుదేరినడువా
బట్టబయలైవున్నాది॥ బైలుబైలెబైలెబ్రహ్మము బైలైవున్నాది।
బైలుకన్నావేరేఅచలము పాటింపదాది॥ బై॥ ౧॥ మూలంలేక గుర్తె
గేది మొదలశరీరంలేదాది మేలిమిరీతిని స్వప్రకాశనూ మెళకువ గన
రాదాది॥ బై॥ ౨॥ బట్టబయలునై పరిపూర్ణంబై మట్టుతెలియకను
వున్నాది। గుట్టుగాంచి మరపుట్టని గిట్టని గురువును గనుగొనయున్నాది॥
బై॥ ౩॥ కండ్లుముక్కు చెవులూజింహా పండ్లులేకాయున్నాది। వాండ్లు
వీండ్లులేక దేహము వట్టిదై వెలుగొన్నది॥ బై॥ ౪॥ కైలాసంవైకుంఠమన్న
దికానుపింపకయున్నది। తెలియగగోరిన దేశికునిదయ తేటతెల్లమిసైనా
ది॥బై॥ ౫॥ పాటిబండ్ల వారాసిసోముడు పరమసుందరగురువరు। సూటి
గాంచిన వారికిదిమరి సులభమునప్రాప్తించును॥ బై॥ ౬॥ మాటలేటికి
పరిచి చన్నయమార్గ మిదిగని మనుగుడీ। బాటకన్నను వాండులేదిక
బ్రహ్మభావన పరులకూ॥ బై॥ ౭॥

౧౫ రేగుప్తిరాగం—ఆదితాళం

ఏమోలయివున్నది । తెలివియులేక । యేమోలయివు
న్నది॥ యేమోలయివుండి మెరుగాకున్నది। నిండి। ధీమాశివెలుగొందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దివ్యపుంజమునయ్యె ॥యే॥ ౧ కలవాలెనెయున్నది । జాగ్రితజూడఁ కలగాక నెయున్నది । కలజాగ్రితగాని గాఢాసూషుప్తయ్యెనిలచె పరిపూర్ణమైవుండె దహరమురీతి ॥యే॥ ౨ అన్నికాలములందుని । న్నారశికను మన్నిదేశములందున । అన్నికాలములందున అన్నిదేశములందు అన్నిరూపములాను అచలమైనబయలె ॥యే॥ ౩ దహరమువలెనున్నది। యుక్తినిగాఁచు నహమేమియునులేనిది । దహరమువలెవొప్పి నహమేమియునులేక సహజమై । నిర్మలమై సరి యేమియునుగాక ॥యే॥ ౪ వినదు పల్కుదుసుమ్మీ వీక్షణగల్గి । కనదు ఘనమగుసుమ్మీ।వినదు పలుకదుసుమ్మీ వీక్షణగలిగియు కనదు ఘనమగునిండి కదలాదు చదరాదు ॥యే॥ ౫ మొదలుకొనయునులేనిది । నడుమునునంతె । నిదియాది యునశానిది । మొదలుకొనయును నాడుమది యేమియునులేక సదసత్తునూగాక సంపూర్ణమైయేమో ॥యే॥ ౬ కరతలామలకాముగావున్నదివుండి । పరమగుహ్యామునాదిగా । కరతలామలకాముగల బట్టబయలైన పరబ్రిహ్మమగు పాటిబండ్ల సుందరగురుడే ॥యే॥ ౭ వరశిష్యుడై పారిచి । వంశాఁబుధి । వరతనయుడు దయానిధి । వరశిష్యుడై పరిచి వంశసాగరచంద్రుడు రుమాతి చన్నయ్య విరచించెగనుగొనుడి ॥యే॥ ౮

౧౬ బిలహరిరాగం—ఆదితాళం

రాదొక్కచోనుండియూ చలనముగలిగి । పోదొక్కచోమెండియు॥ రాదుపోదు నిండి తాదానెమైవుండు । మోదఖేదములానెవాదులేమెరుగాదు ॥రా॥ బోధాకంచు నాదియు । సర్వమునిండి। పూర్ణమై వెలిగిందియు । బోధకందదు నిండి పూర్ణమై వెలిగింది తాదెలియకనువొప్పి తథ్యమైనదేమొ ॥రా॥ ౨ రూపురేఖయు లేనిది । యాపగిదాని । చూపిచెప్పగరానిది । రూపురేఖయులేక రూఢామై గాఢామాయేపగిదో చదు రెడగాకయున్నది॥ రా॥పట్టిముట్టగరానిది। పట్టిదినయ్యెఘట్టిగదొట్టున్నది । పట్టిముట్టగరాక ఘట్టిగదొట్టున్న దిట్టటయునరాకపుట్టిగిట్టుటలేక ॥రా॥ ౪ నక్కానారాయణాసె । మక్కువబట్టి।చక్కాజేసిన తీరునూ । నక్కానారాయణాసె మక్కువతీగిన వక్కాటవె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బయలెవ్వుం డచలబ్రహ్మము ॥రా॥ ౫॥ పాటిబం డ్లనువార్ధిని। సుదయము నైన మేటిసుందరచంద్రుని। పాటిబం డ్లనువార్ధి మేటిసుందరచంద్రుపా టించికొంచిన భద్రమైనబయలె॥ రా॥ ౬ పరిచి వననిధియందునా। ప్రభవించిన। శిరికనుజూడితడానినా। పరిచి వననిధియందు శిరికనుజూడగు యిందువిరచించె చన్నయ వివరింపరానిది॥ రాదొక్కచో నుండియూ॥ ౭॥

౧౭ తత్వము

శబ్దారహితమునైన దహరమె। ఆది। శబ్దారహితమునైన దహరమె॥ శబ్దారహితమైన శాంతరిక్షమాది। అబ్ధాలాచలమూలానంతటానున్నాది॥ శ॥ ౧ మొదలు చివరగనగ మూలములేనిది। సదసత్తుగా నిదికొదువ లేనిదాది॥ శ॥ ౨ ఆద్యాసంతము లరసి వెతకినాను అందాదు దేహములకదియు నెన్నిటాను॥ శ॥ ౩ కాలదేశ మూలకల రూపంబుల కలదు చదరకాను కలిగియున్నదాది॥ శ॥ ౪॥ సర్వత్రి అచలమె సంపూర్ణమై నిండి। నిర్వికారమగుచు నెరుగాకయున్నాది॥ శ॥ ౫॥ నీరంజనమయ్యు నిష్కళంకమయ్యు నిరాలంబమా నిరామయమాది॥ శ॥ ౬॥ నామరూపమూలు లేక నె వెలుగొందు। యేమెు అయివుండె నెల్లకాలములూను॥ శ॥ ౭॥ పాటిబండ్ల వంశపావాను సుందర రాట్గురుదేశికరామబ్రహ్మమూను॥ శ॥ ౮॥ తేటతెల్లమి నీమాటలె చన్నయ్య నూటిగదెల్పెను సుముఖులు తెలియుడి॥ శ॥ ౯॥

౧౮ తత్వము—బిళహరి రాగం

బట్టబయలై వున్నది। బ్రహ్మము నిండి। యిట్టట్టు యరుగానిది। బట్టాబయలై బ్రహ్మం పరిపూర్ణముగ నిండి పట్టిముట్టగలేక దొడ్డచలమగునాది॥ బ॥ ౧॥ పుట్టాకనెయున్నది। అది గిట్టూటలేకున్నది। పుట్టిగిట్టుటలేక మెట్టినదిగాక మెట్టి తన్నుదోచ దిహపరములననిది॥ బ॥ ౨॥ రట్టురవ్వాయు గానిది। నదియునుచూడ। గుట్టుగోష్యములేనిది। రట్టూరవ్వాయుగాక కట్టాడెంతయులేక। గుట్టు తెలియని నిదుర అట్టెట్టువున్నాది॥ బ॥ ౩॥ తిట్టుదీవెనలేనిది। వొండనరాక।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘట్టిగ కనరానిది । తిట్టు దీవెనలొంతు మట్టు గనుగొనలేదు । పట్టిదై సర్వతాని వకతీరువున్నాది॥ బ॥ ౪॥ మెట్టైన దెరుగానిది । యేమన గాదు । పుట్టిపడ్డదిగానిది । యిట్టె పాటిబండ్లాయేందు సుందరగూరు అట్టిగొల్చినగల్లు అమలమా బయలాది॥ బ॥ ౫॥ మట్టువై పరిచౌనాది మర్మము లేదు । మెట్టిచన్నయనేది । మట్టులై పరిచాను మెట్టుచన్నయ యాఖ్య నొట్టిది వరనీరభాసామే వున్నాది॥ బ॥ ౬॥

౧౯ తత్వం—మధ్యమావతిరాగం—ఆదితాళం.

మూలామై వున్నాదది । యీాగుర్తెరుకాదు । మూలాముగాని దాది॥ మూలాము తాగాక మోతుమేమియు లేక కాలదేశరూపకముల పన్నిటనాది॥ మూ॥ ౧॥ నిదురట్లుగాథామాది । నెదురును తన్ను । నదియేమి గనగా నిది । నిదురట్లునాయేమో నిండుకున్నది చివర మొదలు నడుము లేదు శిథిలముగానిది॥ మూ॥ ౨॥ కలయు జాగ్రిత గానిది । క్షుత్తును తృప్తి । గలుగుపెన్నడు లేనిది । కలజాగ్రిత రెండు లుగాక వికారమై చలనమేమియు లేక అచలామై వెల్గాది॥ మూ॥ ౩॥ జననమరణము లేనిది । దానికి తనువు । ఘనమైన దహారామాది । జన నామరణము లేని తనువు బైలై నాది । మును వెనుకలకు పరిపూర్ణమైన నాది॥ మూ॥ ౪॥ కదలాదు మెదలాదది । కనుగొనుటకు । నదియేమి ము లేనిది । కదలాదు మెదలాదు కనుగొనుటకులేదు । పదపాడిన స్థితి పరిణమించినాది॥ మూ॥ ౫॥ పాటిబండ్లసువార్ధిని నుదయము మైన మేటిసుందరచంద్రుని । పాటిబండ్లనువార్ధి మేటిసుందరచంద్రు కోటికూటువగల్లు బాట తెల్లమిసౌను॥ మూ॥ ౬॥ భాసురమగుపారిచి । వాసమునందు । వాసానయగుపారిచి । భాసితుచన్నయ్య వ్రిబలిసద్గురు కరుణ వాసానచే నీరభాసామె దెల్పెను॥ మూ॥ ౭॥

౨౦ తత్వము—నీలాంబరిరాగం - ఆదితాళం.

తెలియురయ్యా తెలివిమూలి । కలియురయ్యా కలిమిదేలి । తెలి యరయ్యా మీరు తెలివిరహితము జేసి దేహమెట్టిది అచలదివ్యవిభా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వమె॥ తె॥ ౧॥ పుట్టకున్నా గిట్టివున్నా । పుట్టకున్నప్పూడు గిట్టివున్న పూడు । పట్టుగానిండున్న పరబ్రహ్మముగుదాని॥ తె॥ ౨॥ ఘటము పుట్టె మఠముగట్టె । ఘటముపుట్టక మునుపు మఠముగట్టక మునుపు న్ని టకుంఠితముగాక పూర్ణమైనదాని॥ తె॥ ౩॥ కాలగనినా మేలుకొనినా కలగనుటజాగ్రత మేలుకొనుట రెండు । స్థూలసుషుప్తేంద్రు తొలగుచుం డెడిదాని॥ తె॥ ౪॥ పాటిబండా । మేటికొండా । పాటిబండవంశ మేటి కొండరాట్ సాఽఽసుందరగురూ సర్వాములో నౌకరు॥ తె॥ ౫॥ పరిచి చన్నా । విరచించన్నా । పరిచిచన్నడిటులు విరచించె దేశికు పరిపూర్ణ మగుకరుణ ప్రసరింప తనయుందు॥ తె॥ ౬॥

౨౧ తత్వము:—బిళహరిరాగం - ఆదితాళం.

కర్పూరశిఖవతుగా । గాత్రము జీవు డేర్పాటుకును లేవుగా కర్పూ రశిఖవతూ అర్పణమైయేమో । యేర్పాటుకునుగానిదేమొ అచ్చమె యుండె॥ క॥ ౧॥ అండాండపిండాండము ॥ లాదకశికాను నిండినబ్రహ్మం డము । అండాండపిండాండ మవలబ్రహ్మాండము లుండునన్నభ్రాంతె వుత్తదహరమెవుండు॥ క॥ ౨॥ కలవంటిదిసృష్ట్యాను । కలగనునపుడె । కలిగిలేకనుపోవును । కలవంటిదీసృష్టి కలిగిలేకనుపోను కాలదిశాయగ రాసి గురుబ్రహ్మమేయుండె॥ క॥ ౩॥ పాటిబండ్లనువార్ధిని । పుట్టినయిం దు । మేటిసుందరచంద్రుని । పాటిబండ్లనువార్ధి మేటిసుందరచంద్రు సాటియెందునులేక సర్వత్రతానుండె॥ క॥ ౪॥ పరిచిచన్నయనిటులూ । విరచించెను । పరిపూర్ణమగుమాటలు । పరిచిచన్నయయిట్లు విరచించు మాటాలు అరసిచవిగొనువారు అచలులై వెలిగేరు॥ క॥ ౫॥

౨౨ వ తత్వము—బిళహరిరాగం

శభాస్ శభాస్ సరెసరె । శభాస్‌శభాస్ సరెసరె శభాస్ నిన్న రయ తెలివేమియునులేదు మా బాగావున్నాది మరియింక నో శిష్య॥ శ॥ ౧॥ నదియిది యెరుగక నహమింతయునులేక । నిదురట్లుగానుండి నిలు చ్నుదో గురుడ॥ శ॥ ౨॥ సువ్వనిఇటునీవు సూచించితివి లెస్స అవ్వాల యేమియ్యె అమరున్నదో శిష్య॥ శ॥ ౩॥ బయలట్లసర్వత్ర పరిపూర్ణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముగనిండి | హా యీ లేమియును లేక మయమైన దోగురుడ॥ శ॥ ౪॥
హాహా నీమేధావంతాము కేమందు | ఆహా యి దవున్నా దైవున్న
శిష్య॥ శ॥ ౫ అంగాము లేక వెలుంగ నింగియుబోలె సంగాతి తెలియదు
స్వచ్ఛమాన గురుడ॥ శ॥ ౬॥ యంతవింతయుచాలు నహహాయని నవ్వి
మంతానమొనరించి మరియేమొ అనె శిష్య॥ శ॥ ౭॥ దంతికలలో దోచి
లేపోయినరీతి | నింతే దేహము దోచె నిక్కమగుచు గురుడ॥ శ॥ ౮॥
చిత్రమయ్యె నిది విచిత్రమయ్యెనునౌనె కర్తృత్వములుగాక కల
వంటివా శిష్య॥ శ॥ ౯॥ మోదఖేదములానె వాదమేమియు లేదు
రాదుపోదు యేమో కాదు చదరదు గురుడ॥ శ॥ ౧౦॥ ఆశ్చర్యమయ్యె
ను నిశ్చయమును లేక నిశ్చయమాటకు నెళవేదియో శిష్య॥ శ॥ ౧౧॥
చలనాముమాన అచలమునిండివున్నాది వెలిగిపరబ్రహ్మమెలగి కద
దుగురుడ॥ శ॥ ౧౨॥ దొడ్డవాడవు భళా గుడ్డిరీతినివుండి నడ్డామేమియు
లేక మెడ్డైతి వో శిష్య॥ శ॥ ౧౩॥ పుట్టాదుగిట్టాదు భువిపూజ నోం
రాదు అట్టిట్టుచనగాదు అమలమానుగురుడ॥ శ॥ ౧౪॥ సరిస రేసరిస రే
సా రెయని మెచ్చి | పరనిరాలంబాన పరుడెట్టులో శిష్య॥ శ॥ ౧౫॥
ర పాటిబండ్ల సుందర దేశికుడు సర్వ | పరిపూర్ణుడనిక నిన భద్రము
వది గురుడ॥ శ॥ ౧౬॥ గురుగోప్యమిది పరిచి కోవిదుచన్నార్య | విర
చించె తెలుసుకో విశదమానుశిష్య॥ శ॥ ౧౭॥

౨౩ తత్వము—రేగుప్తిరాగం—అటతాళము

బీజమేమియు లేనిది | అదియనుపూర్ణ | భూజాము నైవున్నది |
జా మేమియు లేక భూజాము నైనది నైజామేమొ శాఖలాను లేమియు
లేవు॥ బీ॥ ౧॥ పువులుకాయలు లేనిది | రుచిగనుటాను | చవులు యేమి
యు లేనిది | పువులుకాయలుచవులు నేవియు లేక నునుండి | ఆవల దహ
నమురీతి అయివున్నదదియేమో॥ బీ॥ ౨॥ మొదలుకొనయును లేనిది
అన్యము లేదు మూర్తిచూడగరానిది| మొదలుకొనయును లేక మూర్తి
చూడగరాక | కొదువలేక పరమగుహ్యామైన దేమొ॥ బీ॥ ౩॥ ఫలము
లేమియు లేనిది కాలములందు | భాసిల్లు వక తీరుది | ఫలము లేమియు లేక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బయలుతీరునవొప్పి । వెలిగిమలగళయున్న వివరమెరుగునగాక॥బీ॥౪॥ వరపాటిబండ్లాంబుధినిశాకరు పరిపూర్ణుడు దయానిధి । వరపాటిబండ్ల సాగరచంద్రుడుదయించె। పరమసుందర రామబ్రహ్మంబుయని కనుడి॥ బీ॥ ౫॥ సరసాతయగుపారిచి సారసమిత్రి । స్థిరమతిధృఢపారిచి సరస యగుపరిచి స్థిరమతిధృఢపరిచి వరచన్నయను పారనీరాలంబమెదెల్పె॥ బీ॥ ౬॥

౨౪ తత్వం—బిళహరిరాగం

సురలూమంత్రిములానుచూ గోప్యముగాను నరులుమెప్పడు నవులుచూ॥ సురలూమంత్రిములాని నరులునవులుచునుండి । పరమేమి గన్నారో భ్రమపొందుటేచూడ॥ సు॥ ౧॥ యేకాక్షరాదిగ యేను కోట్లమంత్రిము లోకానలొటింత ప్రాకృతమదిచూడ॥ సు॥ ౨॥ కర చరణములును కలిగిన తమవాలె అరశిశాయగదేవు । కవయవము లేవిచూడ॥ సు॥ ౩॥ నామభస్మమూలు పేరిమధరింపాగ నీమూకమై రూపా మామారినదోచూడ॥ సు॥ ౪॥ నరులెల్లశిలలాచె వరునిచేసి మెంతావసుమనరులజేయ ప్రాభావమెచూడ॥ సు॥ ౫॥ హరిహర అజ లాని ఆఖ్యాలుబిలువాగ స్థిరమయ్యా నీపేర్లు తెలియవున్నవెచూడ॥౬॥ ధరపాటిబండ్ల సుందరదేశికులె పరిచి । వరచన్నయను నీరాభాసా మొప్పెనుజూడ॥సు॥ ౭॥

౨౫ తత్వము—బిళహరిరాగం

మలమూత్రిములురెండు మయలాగు అట్టి మలమూత్రిముల కొంపె నిలుమాగు॥ మలమూత్రిములకొంప మసలిల్లుజేసుక ముదితా లాతాగోర మలమూత్రిమహిమాలే॥ మ॥ ౧॥ అలశిద్ధవరులై యు అలవాడితిరుగాగ బలమిచ్చివెలుగింప బలియుమలమూత్రామె॥ మ॥ ౨॥ పలుమాగు అవుషధులు తలపోసితినుటాకు తరియయ్యా బుట్టించు తెలియ మలమూత్రామె॥ మ॥ ౩॥ చెలువైన జరిమంచి చీనాంబర మూలు మిలమిలలయనికట్టగలుగా మలమూత్రామె॥ మ॥ ౪॥ బలు భూషణములాను పరిణమించిన పసిడిగల మణిగణములుగలుగ మల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూత్రిమె॥ మ॥ ౫॥ కొలిచి నూతింపాగదలచి దైవములాని మలచు పృచ్ఛిలపైడి వెలశె మలమూత్రామె॥ మ॥ ౬॥ మేలాయియాలామెరిగి పైనబయలయ్యె కాలదేశరూపకముల నిండెనుకనుడి॥ మ॥ ౭॥ వర పాటిబండ్ల సుందరదేశిక బ్రహ్మమిదనైన చన్నయ్యె పరిపూర్ణఅచలాము॥ మ॥ ౮॥

౨౬ తత్వము—కాంభోజిరాగం

వుత్తబట్టబయులే వుత్తబట్టబయులే వుత్తబయలై వుండునూ బ్రహ్మం॥ వుత్తబట్టబయలైయున్నదీ యనుటలు చిత్తులె మాటలుసిద్ధ మదిగుర్తెరిగె మెరుకనుకూడెటిబాటలె వేత్తలూ తలతాలూ పొత్తూ గామూయగ॥ వు॥ ౧॥ మయమైనిండుక మనలినదన నిరామయమది యనుటకు మార్గము తెనువెరయముఙన నాడగ బయలుకు తెలివియు మయముగ వొప్పునె నాల్గువేదముల॥ వు॥ ౨॥ ప్రజ్ఞానంబని మహాక తత్వమసి ప్రబలియున్నదన భావ్యమేనా సుజ్ఞానె తా సూచించెటి ఘటవిజ్ఞానంబెటు వివరించిరొకో॥ వు॥ ౩॥ స్వయమై వెలుగగ జాలిన దనమరి అయమాత్మనుటకు అహమస్మనుటకు నియమక దేహము నిర్ణయమెుదువగ బాయక మెటునది దాయగవచ్చున॥ వు॥ ౪॥ అం దముయేమో అయినదిమెుచనపొంది కలవియును పొలువుగ నివి యీ పొందిను లేకా కందువదెలియగ నందెటుదొరికెను చందముదెట్టులు॥ వు॥ ౫॥ పాటిబండ్లవనధీందుసుందరరాట్కూటునిబడి తత్కూటువ గలిగిన మేటిచన్నయనమిథ్యకునే బరుపాటనిక్క మదినరయుడి సుము టలు॥ వు॥ ౬॥

౨౭ తత్వము—కాంభోజిరాగం

ఈమూలము లేనిది। యీగుర్తెరిగేది। యీ శారీరమెకానిది। విమలామూ అచలాము అనాదువినాదుభ్రమయేమియును లేదు బ్రహ్మ మూటెరుగాదు ॥యీ॥ ౧॥ జననమరణములాను జెందు టెన్నడులేదు। అనయాము సర్వత్ర ఆకాశమటులాది ॥యీ॥ ౨॥ కాలరూపదేశక ములనన్నిటాను జాలి పరిపూర్ణమై పొలియుక యున్నది ॥యీ॥ ౩॥ ఆది మధ్యాంతము లనరాక కనరాక శిథిలామొందక స్వతస్సిద్ధమైనదాది

 CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

॥యి॥ ౮॥ వర పాటిబండ్ల సుందరదేశిక బ్రహ్మచరణయుగళార్చిత
చన్నడెకనేనాది ॥యి॥ ౫

౨౮ వ తత్వము—కళ్యాణిరాగం—ఆదితాళం

ఎరుకమరుపులులేక యున్నాది । బ్రహ్మమునిండి । యేమిలన
రాకనువున్నాది । మెరుకమరుపులకందకను మరియేమిను సరాకుండి
వున్నది। వరనిరంజన నిష్కళంకత బయలునై ప్రభ వెల్గుచుండగ॥మె॥౧
వాచ్యవాచ్యము లమరకున్నాది । నిరాభాసమయ్యె । రూచ్యమేమియు
నివ్వకున్నాది । వాచ్యవాచ్యము లమరకున్నది వాసిగా సర్వత్రి పూర్వ
వుదీచ్యాదిదిక్కుల దేశము దివిని భువిని రసాతలాదుల ॥మె॥ ౨॥ భావ
భావముగాకయున్నాది । స్వప్రకాశై భావ్యమై। గనుగొనకయున్నాది।
భావభావముగాకయున్నది పరమమై యనరాక స్వయమైమానపిల్లుచు
తెలివినొందక కేవలమునై వెల్గుచుండియు ॥మె॥ ౩॥ దృక్కదృక్కప
నందకున్నాది । అచలమూనయ్యె । పెక్కుబోధల చిక్కకున్నాది।
దృక్కదృక్కకునందకను కడు పెక్కుబోధల చిక్కకున్నది మిక్కుటం
బౌ గాఢనిద్దుర మెళుకువను పరిపూర్ణమగుచును ॥మె॥ ౪ పాటిబండ్లా
వంశమన్నాది । అందునూదాయె । భానుసుందరరాముడన్నాది । పాటి
బండ్లా వంశమందు భానుసుందరరామ గురువరు సూటితప్పక కొలుచు
వారును సులభమున పెన్బయలరూపులె ॥మె॥ ౫ పరిచి చన్నయ
యానియన్నాది। పరిపాలనకును। తరుచునేమియుదోచకున్నాది।పరిచిచ
న్నయయానియన్నది తరుచనేమియు దోచకనునిరకారమై నిరామయ
మెవొప్పుచును ఖంవిధంబున నిర్మలంబై॥ మెరుక॥౬॥

౨౯ వ తత్వము—రేగుప్తిరాగం.

హరిహరాదులె సత్యమంటారు । మెరుకదెచ్చుక నరకమునబడి
తన్నుకుంటారు॥ హరిహరాదులె సత్యమని మరి అఖమునస్కులున్మయ
నుబొందియు సరిగి నరకములోనగూలియు నంచుసానక యుంటుటకు
నై॥ హ॥ ౧॥ వేదములె ప్రమాణ్యమంటారు । చలనబుద్ధులు వాద
ములు వాదించుకుంటారు । వేదములు ప్రమాణ్యమంటూ వాద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములు వాదించుకుంటూ పోదు రల్లయధోగతిన్బడి పుబ్బుకుడుచు చు పూపిరుచ్చుక॥ హా॥ ౨॥ శాస్త్రదృష్టమె తెచ్చుకుంటారు। మత్సరము గల్గి। ఆశ్రమించుక నంటియుంటారు। శాస్త్రదృష్టమె తెచ్చుకుంటూ ఆశ్రమించుక నంటియుంటూ। శాస్త్రబోధలె చేసుకుంటూ శమను బారికి గోరి యలవుటకు॥ హా॥ ౩॥ భాష్యములను జెప్పుకుంటారు। తమతమకు నిండా। పోష్యములునూ జేసుకుంటారు। భాష్యములను జెప్పుకుంటూ పోష్యములును చేసుకుంటూ హేష్యమే మొగాన కీర్ష్యభావులు నయ్యే రెవ్వడు॥ హా॥ ౪॥ తర్కములునూ పలుకుకుంటారు। మిక్కిలిదుష్ట మర్కటములవలెను వుంటారు। తర్కములునూ పలుకుకుంటూ మర్కటములారీతినుంటూ కోర్కెలానె అంధకూపముగూలి వెడలకగుదులు కొంచును॥ హా॥ ౫॥ పాటిబండ్లావారిధీందుడు। సుందరరామా। రాట్టునోబ్రిహ్మాదిచందూడిడూ। పాటిబండ్లావారిధీందుని పరమ సుందరరామదేశికరాట్టు పూర్ణిమరాకకును ఘనుతోటియెవ్వరు సాటి బోలరు॥ హా॥ ౬॥ పరిచివంశపరిభాకరన్నాడు। చన్నయాయాఖ్యు। తరచిగురువరు కరుణగన్నాడు। పరిచివంశపరిభాకరుండగు పరమవరు డౌనట్టిపుణ్యుడు తరుచుగా విరచించుపదములు తలపనుముఖులు నచలు లగుదురు॥ హా॥ ౭॥

౩౦ తత్వము—కాంభోజిరాగం

బయలై యున్నదిరా। అనిమెటితెలివి మాయయగురా॥ బయలైవున్నది పరిపూర్ణంబై వెలుగుచు మాయకు నిలుస్థలమనగా॥ బై॥ ౧॥ బయలనమాయె నయముగవొప్పుచు పొలియుచు పుట్టుచు పూనినటించును॥ బై॥ ౨॥ బయలేమ్మెరుగదు రయముగ మాయేమ యమై బ్రిహ్మముమానక నేచును॥ బై॥ ౩॥ తురియమవాంతర దొర తన మయ్యెను అరయగ మూలము అగపడదొట్టిది॥ బై॥ ౪॥ యిట్టిదినైతను వొట్టిదినగుచును యెట్టుతెలియకను బట్టబయలునో॥ బై॥ ౫॥ అట్టిది పాటిబండ్లాంబుధి సుందరరాట్టగు పూర్ణిమరాక చన్నయగు॥ బై॥ ౬॥

౩౧ వ తత్వము—రేగుప్తిరాగం.

పాపపుణ్యుల యెడబాయుడీ। వారితోయేమి। వొపికతోపలు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కావద్దూడి॥ పాపపుణ్యులగాంచి పలుకావద్దనుటాకు యేపగిదనువారొ యెరిగింపుమనవినరు॥ పా॥ ౧॥ యతియాశ్రిమాదిగ యగునాలుగిట పొంది మతికొద్దిభుజియించి మరిబాసి చెడునట్టి॥ పా॥ ౨॥ యాగాదులని పశువాగాదులనుమూశి వేగిరవపతత్త్వమే గానియెడునట్టి॥ పా॥ ౩॥ తంత్రిలుయనకాను యంత్రిలువేసుక మంత్రిలుజపియించి మహిమజూపెడునట్టి॥ పా॥ ౪॥ యితరదైవములాను సతతామపూజించి మతముల బొరలియు పతితులై నచుట్టి॥ పా॥ ౫॥ దారుప్మృన్మయశిల తామ్రాదిప్రతిమల ఆరూఢిఅర్చించి అశనమిచ్చెడునట్టి॥ పా॥ ౬॥ తారాకాసాంఖ్యాదు లారసి యామనస ధీరులైపుటియించి గోరిచేసెడునట్టి॥ పా॥ ౭॥ భక్తినీ సంసారాసక్తులై మధుపానా సక్తులై శక్తిని యుక్తిగొలిచెడునట్టి॥ పా॥ ౮॥ పశులయ్యుశిలమంచి విశిడిపటుగుడ్డాను బసవేశుడని ముడచినశిగాగట్టెడునట్టి॥ పా॥ ౯॥ పరమూనినిరతాము హరియాని స్మరియించి తరమిగర్భములానే నరకాలబడునట్టి॥ పా॥ ౧౦॥ ధర పాటిబండ్ల సుందరదేశికునికరుణ పరిపూర్ణముగగలుగ బ్రహ్మమున్నదిగట్టి॥ పా॥ ౧౧॥ స్థిరమైన శ్రీపరచి వరచన్నయును నీరాకారమె అచలమైకనకాశ వెలుగట్టె॥ పా॥ ౧౨॥

౩౨ వ తత్త్వము—కాంభోజిరాగం.

మూలాములేనిదిరా । యెరుకనుమాయె । జూపినప్రభుపయెరా॥ మూలములేనిది ముఖ్యతప్రభులై జాలిగుణత్రియు జాడలతానయ్యె॥ మూ॥ ౧॥ హరిహరఅజులన ఆఖ్యలవొప్పాచు తరిమివృద్ధిస్తితిహారకర్తలూనయ్యె॥ మూ॥ ౨॥ జ్ఞానాజ్ఞానము లానుచూయెరిగె మానసవృత్తులు మహిమలుతానాయె॥ మూ॥ ౩॥ ధరశిఖమరుజల పరతత్త్వమునై హరిహాయుదివిభువి అహిలోకమూనాయె॥ మూ॥ ౪॥ భానుడు శశియై పగలురేయినై పూనినవగ్రిహ పుణ్యపాపమూయె॥ మూ॥ ౫॥ సురలనుభూసురలనుబుధస్పష్ట్యైపరమధర్మమైపరిపాలనమాయె॥ మూ॥ ౬॥ వేదశాస్త్రములు వెలయుగభాష్యము లాదగుతర్కము లన్నియుతానాయె॥ మూ॥ ౭॥ యోగంబులు నాయోగసిద్ధులునూ భోగమోక్షములునాగరగిరులయె॥ మూ॥ ౮॥ స్త్రీలునుపురుషులు చెలగుచురతిచే బాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

షలై ప్రభ భాసిల్లినదయె॥ మూ॥ ౯॥ కలజాగ్రతలును గలిగియుమయు మై సులభకఠినముల సుఖదుఃఖములయె॥ మూ॥ ౧౦॥ పట్టిది పట్టిది పట్టిదియిట్టిది పట్టినపట్టును పట్టిదెనింతయు॥ మూ॥ ౧౧॥ గాఢసుషుప్తై కనకనుపున్నది నాడనీడనిటు నచలమెనగుచును॥ మూ॥ ౧౨॥ మాయను జూచి మాయించినగురురాయుడు సుందరరాట్టైమూలము॥ మూ॥ ౧౩॥ పుట్టిగిట్టుటలు పొందక నన్నిట పట్టుగచన్నయ బైలయినిల చెను॥ మూ॥ ౧౪॥

33 తత్వము—మధ్యమావతి

పట్టిది పట్టిదీ పట్టిదీ । యిది । ఎట్టిది పట్టిది పట్టిదీ॥ పట్టిది పట్టిది గట్టిగ సృష్టించె మట్టూ తెలియకా పకలైన దైయుండె॥ ప॥ ౧॥ పేర్మి నెపుడూ షడూర్ములూగాలిగా ధర్మాలెచేయుచొ కర్మాలె గోరు చుండె॥ ప॥ ౨॥ పాంచభౌతిక ప్రపంచమై యింద్రియ సంచార మెప్పుడు సమకూర్చుకొనియుండె॥ ప॥ 3॥ వాసానత్రయముల జేసి ప్రకాశించి కాశికురుక్షేత్ర గయలాకరుగూచుండె॥ ప॥ ౪॥ ఆహామనెటి దొడ్డవ్యూహ పహించుక దేహి దేహము కేము పోహణజేయుచుండె॥ ప॥ ౫॥ యీషణముల మూటిపోషాణజేయుచూ నిషాద గేలివిశేషామి దనియుండె॥ ప॥ ౬॥ సారద పాటిబండ్ల సుందరదేశికుని వరశిష్యూడూ చన్నానిరాకారమె వుండె॥ ప॥ ౭॥

౩౪ వ తత్వము—శేగుప్తిరాగం

ఏమిలేని మాయెయింతయు । మెరుకగలిగి ప్రబలెనంతయు । యేమిలేని మాయమెరుకచె గలిగియు స్వామి జీవుడనుచు సంకేతమై నాది॥ యే॥ ౧॥ ప్రకృతి పురుషులనగ ప్రభవించి సృష్టించె వికృత స్వప్నభ్రాంతి విస్తరించినాది॥ యే॥ ౨॥ మూడుగుణములయ్యు మూర్తిత్రయమునగుచు రూఢిజననస్థితి వాడి లయమైనాది॥ యే॥ 3॥ అవనిజలము మారు తగ్ని ఆకాశము అవిరాళమగు మానమాద నాల్గ యినాది॥ యే॥ ౪॥ వేదశాస్త్ర శృతులు వెలయు వ్యాకరణాలు నాది తర్కభాష్యాల మరి తానైనాది॥ యే॥ ౫॥ చేసి గ్రంథమూలుచూసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చదివి చాలా వ్రాసి నిజమానిజము వర్ణించి నది నదే॥ యే॥ ౬॥ యిట్టిది వట్టిది ఘట్టిగ తెలియుడి బట్టాబయలా అచలా పరిపూర్ణ మనెనాదె॥ యే॥ ౭॥ నిరంజనగురుడు నెగడె పాటిబండ్ల నీరధి సుందర రామావరతారాపతి వ్రాప్పె॥ యే॥ ౮॥ అట్టి దేశికుదయా అరసి సదాగాంచినట్టి శ్రీచన్నయ్యా పుట్టకనేయుండె॥ యే॥ ౯॥

౩౫ వ తత్వము—బిళహరిరాగం

దేహమేమిలేని తెలివి విడువకుడీ। మోహభ్రాంతులచేత మోస పోవకుడీ॥ బట్టాబయలా అచలబ్రిహ్మ మరచేతులో ఘట్టీగ వున్నాది కదలాక మెదలాకా॥ దే॥ ౧॥ యీ బట్టాబయలె యీశ్వరరూపము మాబాగా వెల్గొందె మరియేమి ఆనాడు॥ దే॥ ౨॥ అశరీరై సర్వా మంతాట యడలేక దశదిశలనునిండి విసువాకయున్నాది॥ దే॥ ౩॥ రాకడ పోకడాలేక పరిపూర్ణమై ఆకాశామటు వ్రాప్పి యేకప్రికారమే॥ దే॥ ౪॥ జననమరణములేక జగమూలాభరియించె కనుగొనుటకుగాదు కర్మ మేమెరుగాదు॥ దే॥ ౫॥ వినదు పలుకదు యేమి వికారములులేవు। మునువెనుకలూలేక తనుదా ప్రికాశించు॥ దే॥ ౬॥ భోంచేయదును తృప్తిపొందాదు క్షుత్తనదు కొంచమైనగాదు గుణమేమియునులేదు॥ దే॥ ౭॥ కలజాగ్రితగాని గాఢాసుషిప్తయ్యి పొలిశి నట్టి యేమో బోధాకునంబాదు॥ దే॥ ౮॥ యిల పాటిబండ్లాబ్ధి యిందు సుందరరాము దెలిసినవారికి దేహరహితమగును॥ దే॥ ౯॥ సలలిత మగు పరిచిచన్నయ్యా గురుకరుణకలిగి నిరంజన ఖంవిధి భాసిల్లె॥ దే॥ ౧౦॥

౩౬ తత్వము—బిళహరిరాగం

అచలమైవున్నదిరా అశరీరయ్యాను నిచయామనానీదురా॥ అచలామైవున్నాది అశరీరయ్యాను నిచయమానియునాది వచియింపరాకున్న ॥అ॥ ౧॥ కర్మాలులేనిదిరా । పరావరమాను । ధర్మాలులేనిదిరా । కర్మాలుపరమానుధర్మాములనరాక । నిర్మలమై తనామర్మ మెరుగకున్న ॥అ॥ ౨॥ పుట్టూకలేనిదిరా । వక్కటయినా । పుట్టించు టయులేదురా। పుట్టూకనొక్కటి పుట్టించకయునొప్పె మట్టుతెలియకా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ష్టైనదైయున్న ॥అ॥ ౩॥ గాత్రిము లేనిదిరా । గురిమెరకులా।గోత్రి ములేనిదిరా । గాత్రిముగురిమేర గోత్రినామము లేదు పాత్రిపాత్రిము గాని పరిపూర్ణమగుచున్న ॥అ॥ ౪॥ తెలివేమియును లేదురా । దేదీప్యమై । తెలియరాకున్నాదిరా । తెలివేమియును లేదు దేదీప్యమై వెల్గు మలగాదు సర్వత్రిగలిగున్నదదియున్న ॥అ॥ ౫॥ ప్రితిమేమియునుగాదురా । బహుతనలోన । ప్రితిమాలు బలకుండురా । ప్రితిమేమియును గాదు బహువిధములునైన। ప్రితిమాలుతనలోన బలసివ్యాపించునున్న ॥అ॥ ౬॥ మునుయనరానిదిరా । అట్టెచూడ । వెనుకనకానిదిరా।మును వెనుకలు లేక ఘనమైప్రికాశించు వినదుపలుకదు యేమోవివరింపరాకున్న ॥అ॥ ౭॥ పాటిబండ్లనువార్ధిరా । కనినట్టియిందు । మేటి సుందర మూర్తిరా । పాటిబండ్లనువార్ధి మేటి సుందరమూర్తి । పాటించికను వారు బయులపుడెనౌనన్న ॥అ॥ ౮॥ పరిచి చన్నయ యానరా । నిరాకారు । తరువసాధ్యము కాదురా। పరిచి చెన్నయనెరుక తరుచసాధ్యము కాదు పరమగుహ్యము రాజాబాటాబట్టియుకన్న ॥అ॥ ౯

౩౭ వ తత్వము

స్వతసిద్ధామైవున్నాది । అచలమునిండి । స్వారూపమును లేనిదీ॥ స్వతసిద్ధమైయుపుడు స్వారూపమును లేక అతినిర్మలంబయ్యు అరయూటకునుగాక ॥స్వ॥ ౧॥ ముక్కు ముఖమును లేనిది । దృక్కును శెవులు ప్రుక్కిలింతయు లేనిది । ముక్కు ముఖము దృక్కుప్రుక్కి లెంతయు లేక యక్కాడజూచిన యేకప్రికారమె॥స్వ॥ ౨॥ రానిదిపోనిదాది ।రాజమునయ్యు । లోనుచాయలుగానిది । రానిది పోనిది రాజమునైనాది తానెకాని మిగులపోల్పు । నొక్కటిలేక॥ ౩॥ చదువూలకందానిది।సంతతమూను । ముదము ఖేదము లేనిది । చదువు లేమెరుగాక సతమై పరిపూర్ణమై దహరామురీతి మయమయినదాకుంచు ॥స్వ॥ ౪॥ జీవుడానగ లేనిది । దేహమః నున్న దేవుడనగరానిది। దేవూడు జీవూడు । దేహమేమియు లేక నొతరించకసర్వమంతటయడలేక ॥స్వ॥ ౫॥ కోటిమాట్లకు వెతకినా। భూమండలిలో । పాటించుటకు లేదనా । కోటిమాట్లకు వెతకా పాటిబండ్లయాదు సూటిలేదుఆత్మసుందరరామమె ॥స్వ॥ ౬॥ ధరను పరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చాంబుధినిప్రబలినశీతకరుడుచన్నయనుంత్రిని| ధరనుపరిశాంబుధివరశీత చన్నడరయ నిరాకారమైవెలిగె| కనుగొనుడి ॥స్వా॥ ౭॥

౩౭ తత్వము—బిళహరిరాగం.

పాహిశ్రీగురురాయా | పాహిశ్రీగురురాయ | పాహిసుందర రామ భానుగురురాయా॥ పాహిశ్రీపాటిబండ్ల భానుసుందరరామ పాహినచలమెవుండె వాసిగురురాయా॥ ౧॥ మూలమూలేని యీజాలె రుగుదేహము జాలుతెలియుకన్న చాలుగురురాయ॥ ౨॥ ముందుగ నిరమాయ మురియుచూ గోరియు పొందుగతనులేక వుందుగురు రాయా॥ ౩॥ బట్టబయలౌ ఆత్మబలసి అరచేతులో ఘట్టిగ దెల్పిన ఘను డాగురురాయా॥ ౪॥ యీవుత్తనిరాకారమిక వొండులేదని దేవుడను చుబల్కు దివ్యగురురాయా॥ ౫॥ ఆశభ్రాంతులులేక ఆకాశవతునైన| యీశురూపము యా నెలమిగురురాయా॥ ౬॥ మెరుకామరుపులు రెడుమెరుగానిదహరము పరిపూర్ణమున్నాది బలసిగురురాయా॥ ౭॥ తిరు పుతెరువులుమాను తెలివియుని వన్నితెరువుమాన్పినట్టి తెరువుగురు రాయా ॥౮॥ సూచెనచేయమె తోచక వకతీరె వాచాతీతమునైన వరగురురాయా॥ ౯॥ ఆవరణములునెల్ల అటురహితముచేసి శివకార మైవున్న సిద్ధగురురాయా॥ ౧౦॥ ఆఖండమై సర్వ మంతాట నిండూశ శిఖయు కర్పూరమటుచెలగు గురురాయా॥ ౧౧॥ గాలిపూరక కుంభ కము జేసి రేచించి సోలుగాశియు మాన్పెనూటిగురురాయా॥ ౧౨॥ తీర్థ యాత్రిలాను తిప్పాటలొదలంచి సార్థకమతియిచ్చు సద్గురురాయా| మూడారు దెల్పగ మొనశినమతమూలు ముడివదలంచిన మూర్తిగురు రాయా॥ ౧౪॥ కలవంటిదీభూమి గట్టిగా పోగొట్టి కైలాసమంతౌని ఘనతగురురాయా॥ ౧౫॥ యిహపారములానె యింపుగలుగ బాపినహ జమిట్టనయేమో శాంతిగురురాయా॥ ౧౬॥ వన్నెకోనెటిపురిని పుస్తటి శ్రీపరిచి చన్నయ్యకును మీరె శరణుగురురాయా॥ ౧౭॥

౩౯ వ తత్వము—మధ్యమావతి

మాయలో లేనది ముదురిధి రెండుమార్గముపై యుండె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఱయుతసఃయ్యును యెప్పుడు బాయక అద్భుతమొందగ నయ్యుండె॥ మాయలో లేతది మరిస్వప్నంబై మరలియురాదదిమరచుండె। నియతి జేసి నిరంతరజాగ్రితనయ్యును ముదురుడి నమరుండె॥ మా॥ ౧॥ గాగనుకలజాగ్రితలని కలుగుట కలకల భ్రాంతెకలిగుండె। బాగుగనం కలలేనుక పైనొకబండయునెత్తుక పడియుండె॥ మా॥ ౨॥ పుట్టెను సృష్టియు పుట్టించెను లయమట్టె వరంబనుచట్టుండె। అట్లును తరుగగ దొట్టును మోక్షము రట్టనజగములు యిట్టుండె॥ ౩॥ దేహమునిజమను మోహము దెచ్చుక నాహంబనియును సనుచుండె పాహియు శ్రీగురు పథ మచలమునయనఊహను పొందక వుండుండె॥ ౪॥ మధ్యనువచ్చి మ హత్తును-చూపుచ భేద్యము నై నది అవుచుండె। సాధ్యముకాకను సర్వము తానై చనుకొన కేమియు లేకుండె॥ ౫॥ యేమియు లేనిది యెరుకశరీరము యేర్పడి మోహ మయగుచుండె। స్వామియుజీవుకు సంకేతమునై పామ రబాటను బట్టుండె॥ ౬॥ మేదినిలోపల పాటిబండ్లకుల మిత్రుడు సుందర రాముండె। నాదియు నడుమును నంతములేకన నాదగుబ్రహ్మమె అయివుండె॥ మా॥ ౭॥ పరిచివంశాబుధివరశశి చన్నయబరిపూర్ణమె యని కనుచుండె। అరుదగునిష్కళనిర్వికారమై అతినిర్మల నీరంజన ముండె॥ మాయలో॥ ౮॥

౪౦ వ తత్వము—ఆనందభైరవి

మోహమె యెంత మోహము మోహమే యంత మోహమె॥ మోహమెయింత మూలము లేనిది దేహమనేభ్రాంతి తెచ్చుకనె యెరు క॥ మో॥ ౧॥ వూహచేత పంచభూతాములయ్యెండి ఆహాజంగామ అచలాదులయ్యెను॥ మో॥ ౨॥ సాహసియైతానె సర్వంఖల్విదమనుటె సోహమాను దొడ్డచోద్యమైనదింత॥ మో॥ ౩॥ యీహమెట్లిది మాయ నాహమిడిచి పరమెవాహినిగానొప్పి వాశంతోనయినాది॥ మో॥ ౪॥ దేహియయ్యెఘటము స్తిగముచేసుకవుండి దేహఘటముకొనకు తేర వేమి లేదయ్యె॥ మో॥ ౫॥ పాహి పాటిబండ్ల పరమసుందరగురూ డిహ పరములు రెండు యెరుగని అచలమె॥ మో॥ ౬॥ పోహానేమియు లేని పుణ్యు చన్నార్యుడె వోహెూనిరభాసమై వొప్పుచున్నాది॥ మోహ॥ ౭॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪౧ వ తత్వము—ఆనంద భైరవిరాగం

మాయాభ్రాంతుల వీడి మరి యేమోకనుమీ । బాయకుండను అచల పరిపూర్ణమనుమీ॥ మాయాభ్రాంతిని నొక్కడామె ప్రకృతి పురుషుడోయన సర్వాములై యాడకలగాంచె॥ మా॥ ౧॥ కలలోనె కలగాంచ కలలోనె కలగాంచ । కలలోనె కలగాంచా । కలమెలుక వలెని॥ మా॥ ౨॥ కలవచ్చి కలలోనె కలవచ్చి నదియనక కలయుదియు జాగ్రితకలదు నిజమీదాను॥ మా॥ ౩॥ కలలోన మదదంతికని మేలుకొనలేక కలయాను కలగాంచి తెలియజూచుట కలయె॥ మా॥ ౪॥ కలకాలలోగాంచు కల లీయిలుయాలు తలిదండ్రులర్థాము తనయాలిహాపరమూను॥ మా॥ ౫॥ వరపాటిబండ్ల సుందర దేశిక బ్రిహ్మా మరచేత వైకుంఠమైవుడె కనుగొనుడి॥ మా॥ ౬॥ స్థిరమైన కోనేటి పురపరిచి చన్నార్యుడరయ నిరంజాను తెరువాదె నరయుడి॥ మా॥ ౭॥

౪౨ వ తత్వము—కాంభోజిరాగం

అచలమె వున్నదచలమె । అచలమె వున్నదచలమె॥ ప॥ అచలమె వున్నది అంతట నిండుక వచియింపరాకను నిచయమునైనది॥ అ॥ ౧॥ ప్రచురముగాకను రచనయులేకను క్వచితిషు యనికన దచలమెనైనది॥ అ॥ ౨॥ రూచియు భుక్తిరోచియు నెరుగదు మేచిన క్షుత్తును యెన్నడులేనిది॥ అ॥ ౩॥ లోచనకమరాక తోచకయున్నది భూచక్రాదిగ భువనముల నమరనిది॥ అ॥ ౪॥ ఖేచరిభూచరిమై చనదెందుల నీచఘనంబులు నేమియులేనిది॥ అ॥ ౫॥ సూచన సద్గురు సుందరరామ మగోచరుచన్నయ నరయ నిరంజను॥ అ॥ ౬॥

౪౩ వ తత్వము

మూలాము లేనిదియూ । బయలా అచలాము । మూలము గానిదియూ॥ మూలాములేనిది మును వెనుకల బయలు పాలయాకను యేమో పూర్ణాముసైనాది॥ మూ॥ ౧॥ గురుపారంపరవినుతీ । గావించెద సద్గురుపారంపరవినుతీ । గురుపారంపరవినుతి గోరిచేసెద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేగతరిమి స్వప్నభ్రాంతిదాటి బయలౌటకు॥ మూ॥ ౨॥ మొదటవే మనదలచీ। చాలా దాను ముదముమీరగ గొలచీ। మొదలవేమన దలచి ముదము మీరగగొలచి కుదురా తిరువేంగళగురుని భజింపగ॥ మూ॥ ౩॥ శివరామదీక్షితులా। పాదాంఘ్రులు। శిరమునసిడియవ్వేలా! అవలీల కంభాల అప్పయ్య పదతమ్ము లవమాత్రి మెడమీక తవిలి నుతింపాగ॥ మూ॥ ౪॥ పరశురాములవంశికూ। నరసయ్యానె। పరనిరంజనదేశికు। తరుచు సన్నుతిజేసి వరవత్యమప్పయ్య గరిమ చరణయుగముగని మొక్కుటకునయ్య॥ మూ॥ ౫॥ పాటిబం డ్లనువార్థిని। గలిగిన యిందు। మేటి సుందరమూర్తిని। పాటిబండ్లనువార్థి మేటి సుందరమూర్తితోటి కూటువగల్గె పూటేమిలేదిక॥ మూ॥ ౬॥ మాటలేటికి పారిచీ। చన్నార్యకాని। దీటులేదను పారిచి। మాటలేటికి పరిచివాటిక చన్నయ్య తేటతెల్లమి యేసూటా తెలియగరాదు॥ మూ॥ ౭॥

౪౪ వ తత్వము

ఎరుకయె। మూయ। మెరుకయె। మెరుకమెలేని మెరుకయె॥ మెరుక దేహదేహ మేపాటుచేసుక తరుచూగ బ్రహ్మము తానాని పల్కెను॥ మె॥ ౧॥ మెరుకనె భ్రాంతిచే మెరుకైన కలలోన అరుదైన విశ్వాసమై అరసి తనుదా గాంచె॥ మె॥ ౨॥ మెరుకైన యోగాలమరగియు భ్రమపొంది తెరియించుటకు యిది తారాక పధమాను॥ మె॥ ౩॥ మెరుకాలో మరుపూన మెరుగాకమైతానె మెరిగించు ముక్తికి తెరువడియును నాది॥ మె॥ ౪॥ మెరుక చేతబుట్టి మెరుకచేతబెరిగి మెరుకచేతచచ్చి యీశ్వరాజ్ఞనుకొనుట॥ మె॥ ౫॥ వరపాటిబండ్ల సుందరగురూడౌ అచలా మరసి అశరీరయ్య మటు మాయమయె మెరుక॥ మె॥ ౬॥ ధర పరిచి చన్నార్య నిరమాయ దహరమె పరిపూర్ణ నిరభాసమై వెల్గె కనరాక॥ మె॥ ౭॥

౪౫ తత్వము.

వైకుంఠమెవున్నది। యిక యేమిలేదు। వైకుంఠమెవున్నది॥ వైకుంఠమెవుండౌ వర్ణింపగనురాక వికుంఠమది మెఅలోకానమైవుండౌ॥ వై॥ ౧॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వైకుంఠమర చేత వరలిప్రకాశించె దీకొన్న విధీశురూప మేకప్రకార ముండె॥ వై॥ ౨॥ వైకుంఠ మొక చోట వైపానివుండ లేదు ఆనందితము నయ్యు అమరినంతటనుండె॥ వై॥ ౩॥ వైకుంఠమున సర్వవస్తుప్రపం చా మనేకంబుగావచ్చి నిలచినిలువక యుండె॥ వై॥ ౪॥ వైకుంఠమున సకల వైభవముల చేత ప్రకున్న ప్రతిమాలు వికసించిచనుచుండె॥ వై॥౫॥ వైకుంఠ కైలాస మొక్క మెలో కాల తాకాకభరియించి తాను తెలియ కుండె॥ వై॥ ౬॥ వైకుంఠ మమలామె వర పాటబండ్లందు సోకందునుంద య్యా సుముఖూసద్గురువుండె॥ వై॥ ౭॥ వైకుంఠ మెపరిచి పాటిక చన్నయ్యా గైకొన్న నిరభాసమైకాని అనకుండె॥ వై॥ ౮॥

౮౬ వ తత్వము.

ఏమిలేనిమాయగలిగితి। నా కేమిమూలము లేక ప్రబలితి॥ యేమిలేని నే యెరుక శరీరమై సామి నై జీవసముదాయమును నైతి॥ ౧॥ నామహి మొకరికి యేమి తెలియనీక కామించితను గొలువ గతియానినొడి విలి॥ యే॥ ౨॥ ప్రామినుకులు చేసి బ్రహ్మమే ననియని యేమారకను వుండి యేర్పాడ తెలిపితి॥ యే॥ ౩॥ శృతులుభాష్యములూ హిత వైనశాస్త్రాలు మితిలేనివనిచెప్పి సతమూనుపించితి॥ యే॥ ౪॥ మత ములారుమూడు మరియూనుకలిపించి మతము మాదేమతము మా దొడ్డదనిపిస్తి॥ యే॥ ౫॥ కొందరికీ విభూతి కొనరాక పూసితి కొందరికిని గోపీ చందాసమిడితిని॥ యే॥ ౬॥ తిరుమణితిరుచూర్ణాము తిన్నాగకొం దరికి బరువడీముఖమునా భాసిల్లదిద్దితి॥ యే॥ ౭॥ కొందరికిముద్రలు సందీట పొడిచితి కొందారికిని అడ్డ గంధా మెపెట్టితి॥ యే॥ ౮॥ కొంద రికీకుంకుమ కుదురూగనుంచితి కొందారికిని పాడు గోరనుదురొసగితి॥ యే॥ ౯॥ కొందారిగృహస్తు లందామరించితి కొందరిసన్యాసుల గురు తేరుపరచితి॥ యే॥ ౧౦॥ కొందరబ్రహ్మచార్ల పొందూగజేసితి కొం దరు దిగంబరుల సందగనిలిపితి॥ యే॥ ౧౧॥ కొందరచోరవాండ్ల కొం దరమ్లేచ్ఛాలను కొందాలమందక గోరిగావించితి॥ యే॥ ౧౨॥ అందా రుతమమతగ్రంథాలు చదివిఆనందాము నొందం దెబాధింప జేసితి॥ యే॥ ౧౩॥ అచలాను గనకుండ అటుకారుపడ జేసి నిచయమూ సద్బ్రహ్మమేనాని

పలికితి॥ యే॥ ౧౪॥ వచియింపరానట్టి వర పాటిబండ్లందు ప్రచురమానుం దయ్యె ప్రభయే మోకనగాదు॥ యే॥ ౧౫॥ సుచరితుప్రజా పరిచి సుము ఖూసుచన్నయ్యె రిచియించెనిది తెలియ క్వచతీషుయనసీది॥ యే॥ ౧౬॥

౪౭వ తత్వము

సూచన చాయవలె । సద్గురుమూర్తి । సూచనాచాయవలె॥ సూచనచాయగ యోచనయేమియు తోచకయుండి అవాచకమైనది॥ సూ॥ ౧॥ కలవలె జగములు మెలగగలేకయు తలపగ కర్పూరఅల శిఖవతునది॥ సూ॥ ౨॥ తనువను సంశయమును విడియేమొ అనిశము శిరమయమై వెలుగొనునది॥ సూ॥ ౩॥ భ్రాంతిమొకలయా భ్రమశూన్యంబై అంతవికుంఠమె ఆనుకవున్నది॥ సూ॥ ౪॥ జననము రహితమె సతమై వున్నది అని అటుమిక్కిలి ఆసక్తైనది॥ సూ॥ ౫॥ యిహములో పరములో యేదైన వకటూహానెరుగకను వొప్పుచువున్నది॥ సూ॥ ౬॥ యీమూలములేని యీగుర్తెరిగే యీశరీరము యేమియులేనిది॥ సూ॥ ౭॥ పాటిబండ్లావంశాపావనుమేటగు సుందరరాటగు బ్రహ్మము॥ సూ॥ ౮॥ వరనిరంజను పరిచినిచన్నయ సరిసరి అశరీరి శాభాస్ శాభాస్॥ సూ॥ ౯॥

౪౮వ తత్వము

చెప్పరాదూ బట్టబయలూ । తప్పలేదూ పుట్టనచలూ॥ చెప్పరాదు శివుని చక్రియుధు దలచివొప్పి ప్రార్థనజేసి వరలీనవారికి॥ చె॥ ౧॥ పరదైవతోపాస్తి తరమిసేసెదమాని పరమంత్రములునవుల దొరకొను వారికి॥ చె॥ ౨॥ సగుణామనుచును కొంద రగణితవేల్పుల తగగొలిచి నిలువాక తల్లేటివారికి॥ చె॥ ౩॥ నిర్గుణమనియిచ్చనిలిపి పరమేకొరు దుర్గుణులై భువిని తూలేటివారికి॥ చె॥ ౪॥ దారుమృన్మయశిలా తామ్రాదిప్రతిమల ఆరూఢిఅర్చించి అలరినవారికి॥ చె॥ ౫॥ యితర సైవములాను సతతాము పూజించి మతిపీనులై పోయి మసలినవారికి॥ చె॥ ౬॥ వేదశాస్త్రములు విధియసికర్మాలు యీదినట్టిదుష్టవాదులౌ వారికి॥ చె॥ ౭॥ యజ్ఞాలుఅని పశు వజ్ఞులై బొరిగొని యజ్ఞేశుచేవేల్చి యీదితినువారికి॥ చె॥ ౮॥ అవుపాసనలు బ్రహ్మయజ్ఞ బలిహారణాలు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కవులుదప్పక జేసి కదలేటివారికి॥ చె॥ ౯॥ భాస్కరునకూ నమస్కార ములుసాగి విసువక చేయుచు విడిబడ్డవారికి॥ చె॥ ౧౦॥ అశ్వద్ధములచు ట్టులలయాక తిరిగియుఅశ్వద్ధమే దైవమనుకొనఁవారికి॥ చె॥౧౧॥అవనిచాం ద్రాయణమటు పూనిగమనింప అవిరాళఫలమబ్బు ననుకునేవారికి॥చె॥ ౧౨॥వ్రితములంచునుయే మోపవ్రితినాలుబట్టుక పతితకల్మషులయ్యు వరిగె త్తువారికి॥ చె॥౧౩॥దానధర్మములందుతగిలుండుపరుడాని మానాక చేసియు మణగేటివారికి॥ చె॥ ౧౪॥ తర్కభాష్యములు తలపోసి కోర్కెచె తర్కిం చియెదురించతలపడ్డవారికి॥౧౫॥ ఆరుమూటి నెపుడు జేరినమ్మక శాంతి తె రువెరుగక కూలితిరిగేటివారికి॥ చె॥ ౧౬॥ యతియాశ్రిమాదిగ యగునాలు గిటపొంది సతమాయిదె యని చలపట్టువారికి ॥చె॥ ౧౭॥ వైరాగ్య మని యిల్లువాకిలివిడనాడి గిరులనిరహారులై దొరబడ్డవారికి ॥చె॥ ౧౮॥ దారాసుతాదుల దగ్గిరరానీక యేరియువరికి యవరు అనుకున్నవారికి॥చె॥ ౧౯॥ పుట్టితి పెరిగితి గిట్టుతానని యెపుడు ఘట్టిగ దొట్టియుగనలేనివా రికి ॥చె॥ ౨౦॥ దేహములో దేవుడు తేజరిల్లునాని దేహతత్వముల దేవులాడువారికి॥ చె॥ ౨౧॥మానసార్చనధ్యానమన నిరధ్యానమెనూ నిచేసియు మెలగెటివారికి॥చె॥౨౨॥ సాలోక్య సామీప్య సారూప్య సా యుజ్య మాలోకనము జేయజాలినవారికి ॥చె॥ ౨౩॥ తారాక సాంఖ్యా దులారసీ యేపొద్దు పూరాక కుంభాకధారులౌవారికి ॥చె॥ ౨౪॥ ము ద్రిభావంబుల చిన్నిత్తగని యిహము ముద్రించితిరిగే మూర్ఖులౌవారికి ॥చె॥ ౨౫॥ ఆసనములఁకొన్ని హటియించి వేసూక నాసికామూలాన జూశేటివారికి ॥చె॥ ౨౬॥ సిద్ధక్రియలు ఘటిక సేవజేసి స్వర్గపథ మాసపడి యాదె ఫలమనువారికి ॥చె॥ ౨౭॥ తీర్థయాత్రిలాని తిరుగాని మోహాన సాధకమని తర్లిసాగేటివారికి ॥చె॥ ౨౮॥ పొంది బిందువ సేవ పూనిసేయుచు లోకమందు సంచరించె మందులౌవారికి ॥చె॥ ౨౯॥ సోహము సోహము సోహమనుచుబల్కు నుహిమతో బ్రిహ్మమే నని యేటివారికి ॥చె॥ ౩౦॥ ధర పాటిబండ్ల సుందరగురూడౌ అచలు నురు మతిగనలేని కొరమాలెవానికి ॥చె॥౩౧॥ నిరమాయదహరమె వరపరిచి చన్నార్యు పరిపూర్ణమై తెలియబడలేనివారికి ॥చెప్పరాదు॥ ౩౨॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౪౯ వ—తత్త్వము

దర్వాజాతియ్యవలె । సద్గురువచ్చి। దర్వాజాతియ్యవలె॥దర్వా జాకును భువినితలకొని గురువులూ సర్వభాష్యపు తాళాలిరువని వేసిరి ॥ద॥ ౧॥ దర్వాజాతీయాగ తామది మెరుగారు పుర్వీజనులకూడ వుంచిరి ముంచిరి ॥ద॥ ౨॥ జననమరణములాను జలగినదర్వాజకును వున్న తాళాలు గొబ్బునవిడగొట్టి ॥ద॥ ౩॥ దర్వాజాతీసె ధన్యుడుదొరికితె నిర్వికారమయ్యు నెగడుత్తబయాలె ॥ద॥ ౪॥ రెండురెక్కలుతీసి వొండికలేకుండా దండిగ దహరమై తను రహితమానట్టి ॥ద॥ ౫॥ మయమై నిండుక మసలి వైకుంఠాము స్వయమై షరిపూర్ణ అయ మచలముగు నట్టి ॥దర్వా॥ ౬॥ తెలియరాక యేమో పొలియకసతమై .సలిలమదుం వున్న చాపబాండటుగాగ ॥ద॥ ౭॥ అన్నితాళవుచేతు లశరీరి సుందయ్యకున్నావి షయ్యాగ తిన్నాగానతియ్య ॥ద॥ ౮॥ చయ్యాన శ్రీ పరిచి యియ్యాడ చన్నయ్య నెయ్యామె అచలామా వెయ్యాల ఘనులాకు ॥ద॥ ౯॥

౫౦ తత్వము.

ఆనరాకాకానలోకా వినాగాక తానులేక॥ ఆనవీనకానతానాను నదిలేక కొనా మొదలులేని గురుమూర్తిఅయివుండె॥ ఆ॥ ౧॥ జననియాడా జనకుడేడా జననమేడా తనువదేడా । జననిజనకులేడ జనన మెట్లుండెను తనుదహరమురీతి ఘనమాగుచునుచ్చుండె॥ ఆ॥ ౨॥ జీవుడేడా దేవుడేడా శావదేడా దేవులాడా।జీవుడేదేవుడభావమై వెల్గొందు శావులేదు పుట్టుచావూనులేకుండె॥ ఆ॥ ౩॥ నామరూపాభ్రిమజూప। లేమిరేపా । యేమిదోపా । నామరూపమేమి యేమైనదీగాని దామాలమవ్యక్తమైవున్నదైయుండె॥ ఆ॥ ౪॥ యంతభ్రాంతె । చింతభ్రాంతె వింతభ్రాంతె । అంతభ్రాంతె । అంతభ్రాంతె శరీరిచెంతజేరిన యంత సంతాతమచలామె సంపూర్ణమైవుండె॥ ఆ॥ ౫॥ పాటిబండా । మేటికొండా । నాటివుండా । దీటువొండా । షాటిబండవంశ మేటి సుందర రాముతోటి॥ భువనములొకరు సాటిచెప్పకనుండె॥ ఆ॥ ౬॥ పరిచిచన్నా ద్వరిచికన్నా । ద్విరచించన్నా । తరుచుడన్నా । షరిచిచన్నడిటులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విరచించినదియేమో । మరచిమరువకయున్న పరిచితిమీాఘండె॥ అన
రాక॥ ౭॥

౫౧ తత్వము

చక్కికొద్ది వ్యాపారాముా జరుగుచున్నాది । నిక్కమగుచువట్టి మాాయనిలూావాకున్నాది॥ చక్కికొద్ది వ్యాపారాము జరుగునింతలేని మాామెవక్కటొప్పి అచలామెదక్కి తానూతెలియుఘండె॥ చ॥ ౧॥ యెక్కడాచూచీనా యెరుకామిక్కటముగాపొక్కి పాడిచిక్కిపోవు వృత్తబయులె శిధిలాముగాకానువుండె॥ చ॥ ౨॥ పక్కువచె యీావణము లసొక్కిసొక్కినిక్కినీల్గి విక్కివిక్కటిల్లి దహరముక్కుమీారి చక్కాగుండె॥ చ॥ ౩॥ అక్కజముగా వేదాశాస్త్రాి లెక్కువూగా వ్రిబలెనిట్టి చిక్కువీడ నీరామయమె తక్కుపిక్కులేకాయుండె ॥ చ॥ ౪॥ చొక్కామైనా పాటబుండ్లిం పెక్కివెల్లు సుందరగూరూ । రిక్కలరేని కరుణా గలుగ గ్రిక్కున అశరీరెవుండె॥ చ॥ ౫॥ పెక్కులేలా మాాటాలిక నక్కరలేదూ పరిచిచన్న యుక్కువిడవిసూచన అయితే చిక్కుయేమీా లేకాయుండె॥ చక్కి॥ ౬॥

౫౨వ తత్వము.

అశరీరైవున్నది । అచలమునిండి । దిశలెల్లవెలుగొన్నది॥ అశరీరికి తనువరయాాలేకపోయె విశదమైనా నోరువివరింపనెట్లుండె॥ అ॥ ౧॥ అంగామెలేకుండె అంగాంగములుగలవె సంగాతిమున నేడ సమకూడె నెట్లుండె॥ అ॥ ౨॥ దేహమేమిలేదు ఆహామాది నేలాగు బహువిధామాాలబడయూాటనెట్లుండె॥ అ॥ ౩॥ ఘటమూాలేదుదృక్కుగలుగూనె దృశ్యాము నెటువాాలెగననగును నేర్పాటునెట్లుండె॥ అ॥ ౪॥ గాత్రామేమియులేదు కలవెకర్ణాంబులు పాత్రాిపాత్రిముపల్కుపరిశీలనెట్లుండె॥ అ॥ ౫॥ కాయమూానులేదె కలదె క్షుత్పిపాసాలా యీాడదేనికి నాయాాసమెట్లుండె॥ అ॥ ౬॥ మేనులేకయుండె పూనిభుజింపాగనానె దేని చేత నమరుటనెట్లుండె॥ అ॥ ౭॥ ముక్కులేదు గంధమూాను దేననాశించె త్వక్కులేదుస్పర్శ దానికినెట్లుండె॥ అ॥ ౮॥ యిట్టిస్వప్నభ్రాింతి యిహపరామనిపొందినట్టి అడవితగలబెట్టినదొట్టుండె॥ అ॥ ౯॥ ధరపాటిబండ్ల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సుందరగురూకరుణాను వరలీన నావచె వడ్డెక్కినట్లుండె॥ అ॥ ౧౦॥ సరి సారి శ్రీ పరిచిచన్నయ్య గనెనేమొ అరుదైన నిరకారగమై వెల్గి నట్లుండె॥ అ॥ ౧౧॥

౫౩ వ తత్వము.

ఏమిచెప్పుదునే చెలి। సద్గురూవారు। నేమిచెప్పుదునే చెలి॥ యేమి చెప్పుదుచెలి యేమారకున్నట్టి ఆమహాగురుకన్న అన్యమేమిలేదు॥ యే॥ ౧॥ జననమరణములాను జెందుటెన్నడులేక కనరాకనేయుండెనూ। తను వునులేక। తానానలేకుండెను। తినువుబైలయివుండి తనను తానెరుగక కనలేక వినరాక అనదోపకుండెను॥ యే॥ ౨॥ వేదశాస్త్రవ్యాకరణాదివి ద్యల వాదాములేకుండెను। మోదములేక। సాదారమైవుండెను వేద పారమను నాదేమియునుగాక ఖేదమెన్నడులేక తాదానెయుండెను॥ యే॥ ౩॥ మేటిస్వప్నభ్రాంతి మీటిఅహమ్మను ధాటిమాటున మనుకుండెను। సాటియులేక వాటాముగాకుండెను। దీటులేదుయేమొ దివ్యపుంజము నయ్యె నాటికనాటికి నాటుగాడెయుండెను॥ యే॥ ౪॥ కోటిమాట్లకు ఆర్తి కోటిసద్గురుగొలువ పాటించిబయలుండెను। సాటనరాక। కూటూవ లేకుండెను। పాటిబండ్లవంశ భాస్కారుసుందయ్య సాటెదానకోటి సమ గొనియుండెను॥ యే॥ ౫॥ ధారుణిశ్రీపరిచి మారాకపురిచన్న డారాశి గనివుండెను। కారణగురు। డీరీతిఅనకుండెను। మెరూకయును మరుపూ లెరుగాకస్వయమై మారులేక వెల్గి మల్గాకయుండెను॥ యే॥ ౬॥

౫౪ వ తత్వము

తల్లిదండ్రిలులేక యున్నాది। అచలమునయ్యా। తలప పుట్టియు గిట్టకున్నాది। తల్లిదండ్రిలు ప్రకృతి పురుషులు తలపనెరుకచె సంభవించెను మెల్లజగములు స్వప్నభ్రాంతని యేరుపడ్డది యింతెపట్టిది॥ త॥ ౧॥ తల్లిలేదు తండ్రిలేదు తానుజననము నొందలేదు। తల్లిదండ్రిలు వున్నరనగను తగిలెపాపము మరలపోదిక॥ త॥ ౨॥ తల్లిదండ్రిలు వుండి వుండగ తధ్యముగ మరి తానుపుట్టెను। తల్లిదండ్రిలు చనిన తనకును మరుణమేమొ తరలకుండగ॥ త॥ ౩॥ తల్లిదండ్రిలు కర్తలైతే తమరు స్థిరముగ వుండవలెగద। తల్లిదండ్రిలు వున్నదెక్కడ తాను వుండగ గావనేమియు॥ త॥ ౪॥ బ్రహ్మసృష్టియు జేయువిశ్వము బలసివర్ధిల్లి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బొమ్మసిలెననె బ్రిహ్మముందుగ బోవరాదటె బహువిధంబుల సృష్టి వుండగ॥ త॥ ౫॥ కాన యిట్టిది స్వప్నభ్రిమయని ఘట్టిగా దృఢమైన వాడును । పూని జాతము మృతినిబొరయని పూర్ణమా అశరీరె అర యగ॥ త॥ ౬॥ పాటిబండ్లావార్ధిచంద్రుడు పరమసుందర దేశికః ప్రిభు సూటిగాంచిన పరిచిచన్నయు సులభమ న లెస్సయని తెలి యుడి॥ తల్లి॥ ౭॥

౫౫ వ తత్వము

ఏమిచెప్పదునే సఖి । యీవృత్తబయలూ । కేమిచెప్పదునే సఖి॥ యేమిచెప్పటకూను యెరుకలేకున్నాది సామిజీవుడు కాని సానా తనంబాది॥ యే॥ ౧॥ యేమిచెప్పదు సఖీ యీవృత్తబాయాలె యేమా రకను వున్నది । అమలమునయ్యా । విమలాము నై యున్నది । అమరి పరిపూర్ణమై అచలాము నై నాది భ్రిమయేమియును లేక భాషింప కున్నాది॥ యే॥ ౨॥ తక్కువెక్కువగాక దిక్కులనన్నిట పిక్కటిల్లు చువున్నది । యక్కడ తానై । వుక్కుమీరియు వున్నది । నిక్కు సొక్కులాను చిక్కులేమియులేక దక్కి అరచేతిలో తరలాకయున్నది॥ యే॥ ౩॥ వొక్కటియైవుండి వొండానరాకాను నిక్కమై వెల్గొన్నది। చెక్కనయయ్యు । ధిక్కరించగ యున్నది । ముక్కుమూలము నొట్టి మక్కువ గలిగించె చక్కి యేమిలేక సతమైయున్నాది॥ యే॥ ౪॥ సత్తుచిత్తులాను సాంకేతికముగాక సత్తానకనువున్నది । వుత్తమ మయ్యు । మత్తాతలేకున్నది । విత్తానములేక వెలసియు భూజామై అత్తారియనుచెట్టు అనగాక యున్నాది॥ యే॥ ౫॥ అత్తారి యిత్తారి యెత్తారి యెడమీక వుత్తా బట్టబయలె వున్నది। తత్తరములేక । వెత్తా నగాకున్నది । పొత్తున్నదనరాకా । పుట్టిగిట్టుటలేక రిత్తయగుచు దీయ త్తైవున్నాది॥ యే॥ ౬॥ అళుకు ఝళకు లేక మెళుకువేమియులేని తళుకులో తళ్కనినిది । తళుకవ్వలనీ । త్రళుకానకూడానిది । కళ యేమియూగాని నిళవానుచును వున్నపొళుకువేమొ యేబోధలేకున్నాది ॥ యే॥ ౭॥ మాటలేల శరీరిబాట యిట్టని తెలియ వాటాముగా కున్నది । ఘట్టిగవొప్పి । కోటిమాట్లకు వున్నది । పాటిబండ్లనువార్ధి ప్రిబలు సుధాంశుడౌ రాటగు సుందరరామబ్రిహ్మమాది॥ యే॥ ౮॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

.టి తెలియనొకరి సాటిచెప్పగరాదు దీటులేక నె వున్నాది। నాటిక
డై। నాటున్నదనరానిది। తేటతెల్లమి కోనేటి పూర పరిచి మేటి
ప్నయ కొనగోటి చందమాది॥ యే॥ ౯॥

౫౬ వ తత్వము

పంచదేవళ్లాని కొలచిరి। చంచాలమతులిట్లు చెలగిరి॥ పంచ
ళ్ళాని వంచనలేకాను చెంచాలమతులిట్లు చలగికొలుచుచుండిరి॥ పం॥
రోయాక శిలదెచ్చి అయాడాభవుడాని బాయాకపూజింప భవులు
ప్పాడు॥ పం॥ ౨॥ వుదకామెదేవుడు వొప్పుచున్నాడని పదపాడి
జింప పరమవైష్ణవులెల్ల॥ పం॥ ౩॥ నిప్పాదైవంబాని వొప్పాచు
రిలా మెప్పాడు పూజింతురి యేర్పాటుజేసూక॥ పం॥ ౪॥ ఘాలి
ుయానిగాంచి మార్థులుయేమోచాలా పూజించేరు సత్పథమిది
॥ పం॥ ౫॥ జోకతో ఖంబరిహ్మా మేకపరికారమె చేకొని పూజింతురి
గి యాపనులెల్ల॥ పం॥ ౬॥ యిట్టిదేవులగొలువ యిహామింతవీడునే
స్వప్న భారింతి వర్ధిల్లుటదియింతె॥ పం॥ ౭॥ ధరపాటిబండ్ల సుందర
వరశిష్యునరయాడి చన్నయ్యఅశరీరి అయివుండె॥ పం॥ ౮॥

౫౭ వ తత్వము

కలమెలుకువలేనియపుడె। యిట్టి। కలమేలుకొనవాలె నవు
కలమెలుకువలేక కలమేలుకొనవలె కలరహితమునొంద కలుగూ
అచలమై॥ క॥ ౧॥ కలవుండి కలయాని కలుగాక మెలగాక అల
ాకాశామునటు అయివుండాగ॥ క॥ ౨॥ కలరాకయును మును కల
నపుడూను కలలోనవున్నట్టి ఘనబట్టబాయలై॥ క॥ ౩॥ కలవుండె
వాలె కలయేమిలేకుండ। పలుకుభావముదృక్కు పొలశియుపూర్ణ
క॥ ౪॥ యిలపాటిబంఢ్లాబ్ధి యిందు సుందరరాము కలిమితొగొల
కలలేమిలేవిక॥ క॥ ౫॥ యెలమి కోనేటిపురి స్థలరాజధానిగ చెలు
ందె శీరిపరిచి చన్నయ్య అశరీరి॥ క॥ ౬॥

౫౮ వ తత్వము.

తిరిధారుడు సృష్టిచేసెనా। తా। సూతారిన నాడింపుచుండెనా॥
తిరిధారుడువుండి సూతారినాడింప సూటియెవ్వరుచెప్పి చూపిపో
ో మున్న॥ సూ। ౧॥ సూతిరిధారునివల్ల సారదిబుట్టినదెల్ల సూతిరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధారుడెకాక సూచింపలేకానె॥ సూ॥ ౨॥ శతృులున్నారాని సాధించు యెవరిని మితృులనుచు నెల్లు మెళుకువ గననేరి॥ సూ॥ ౩॥ పాత్రిపాత్రి ములాగు పాపపుణ్యములన తత్రిసాక్షిగములచె తలపోయనెవరివా॥ సూ॥ ౪ ॥ చిత్రిమయ్యె విత్తెచెట్టు విత్తైయుండె గోత్రినామము లాను కులములెక్కడవచ్చె॥ సూ॥ ౫॥ సూత్రిధారుడు సృష్టిచూడ స్వప్న భ్రాంతి రాత్రిపగలనలేక రాణించునచలామె॥ సూ॥ ౬॥ క్షేత్రిపాటి బండ్ల క్షీరసాగరచంద్రు గాత్రిమేమిలేని కారాణుసుందరయ్యె॥ సూ॥ ౭॥ అత్రిగోత్రిజు పరిచి అవనీసురుడు చన్న యత్రియాత్రి మనోయాం తేనని యశరీరె॥సూ॥ ౮॥

౫౯ తత్వము.

ఇన్ని వింతలు నేనెచేసితీ । యిన్ని శాస్త్రములేనె జెప్పితీ॥ యిన్ని వింతలుజేసి యిన్ని శాస్త్రాల్ చెప్పి యిన్ని అవుతారములు పన్నాగ మెత్తితి॥ జలధిలో చేపవలెవుండితీ । తెలియ । మూలము లేకనిండితీ। జలధిచేపరీతి చెలగిమెలగుచుండి । కలకలలోకలగాంచి సృష్టించితి॥ యి॥ ౨॥ రాతిదేవునిజేసిపెట్టితి। ప్రీతితీర్థముసాగించితి । రాతిదేవు నిజేసి ప్రీతిజనములగూర్చి సాతతమునుతీర్థం సాగింపుచుండితి॥ యి॥ ౩॥ కట్టెను దైవమనుపించితి । అట్టెలోకులా రప్పించితి । కట్టెదైవముజేసి అట్టెలోకులదెచ్చి । వట్టిసకలోత్సవము వనగూర్చుచుండితి॥ యి॥ ౪॥ అన్నగోవిందప్ప జేసితి ఆలుఅలివేల్మంగ జేసితి। అన్నగోవిందప్ప నమరగనైతా వన్నెగ అలివేలుభార్యాను నేనైతి॥ యి॥ ౫॥ తన్నెతానెవ్వాడు పొగడితి । తనయూడనంగూని జేసితి । తన్నెతానెవ్వాడు తలచిపొగడు చుండి తిన్నాగజిత్తాజుడన్నినేనైతిసి॥ యి॥ ౬॥ నన్ను నేనే మెరుగకుండితి నాకు నేనే వచ్చివుండితి । నన్ను నేనెరుగాక నాకు నేనేవచ్చి యున్న యేమిలేకయున్నట్టువుండితి॥ యి॥ ౭॥ ధర పాటిబండ్లానకుండితి । వర గురుడు సుందయ్యానకుండితి । ధర పాటిబండ్ల సుందరరాముడనకుండి పరులు తెలియగ పరమపథము నేనైతి॥ యి॥ ౮॥ పరిచిచన్న శరీరిమరచితి । పరతత్వ మేనానిపలికితి। పరిచిచన్నశరీరి మరపొదవి భువిజనుల పరికించియును కారుపడవేశినిలసితి॥ యి॥ ౯॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౬౦ వ సువ్విపాట.

సువ్వీసువ్వాలలె॥ వింతవింతరూపములాల వంతుకెక్కితా। వంత సృష్టి వేరు లేక అమరినిండితి। బొంతకాకివక్కతీరు బొల్లిగద్దవక్కతీరు వింతగొల్లపిట్ట నొక్కవిధము జేసితి॥ సు॥ ౧॥ పిల్లినొక్కతీరు జేసి బల్లినొక్కతీరు జేసి నల్లంచి వక్కతీరు నమర జేసితి॥ సు॥ ౨॥ తేలు నొక్కతీరు సాలీడునొక్కతీరు జేసి పాలనొక్కతీరు జేసి పరిణ మించితి॥ సు॥౩॥ పామునొక్కతీరు సుప్తాగ్రిమునొక్కతీరుజేసి చీమ నొక్కతీరు జేసి చెలగుచుండితి॥ సు॥ ౪॥ వెలుగువక్కతీరు పెద్దపులియు నొక్కతీరు జేసిపులుగునొక్కతీరు జేసిపొసగియుండితి॥ సు॥౫॥గుఱ్ఱమొక్క తీరు జేసి యిర్రినొక్కతీరు జేసి గొర్రెనొక్కతీరు జేసి కూడివుండితి॥ సు॥ ౬॥కోడినొక్కతీరు జేసికొంగనొక్కతీరు జేసితోడేటినొక్కతీరు జేసి తూగు చుండితి॥ సు॥ ౭॥ పందినొక్కతీరు జేసి కుందేలునొక్కతీరు జేసి వుంచుమె నందు లోకముండ జేసితి॥ సు॥ ౮॥ పోతుపెంటిచేసిరతియు పూనిజేయు చుండ జేసి యితరజాతితోడగూడి యెనయజేసితి॥ సు॥ ౯॥ యిట్టినా మహత్తుయెవరు యెరుగకుండ వెలుగుచుండి పుట్టుచావులేనిదేమొ పట్ట కుండితి॥ సు॥ ౧౦॥ అట్టి పాటిబిడ్డ వార్ధిపుట్టినట్టి సుందరార్యురట్టు జేసె అచలమనుచు రాజునైనది॥ సు॥ ౧౧॥ గుట్టుగొప్పమేమిలేని గుణ విహీను పరిచిచన్న డుట్టిపడియె నేను యేమి వుండనైతిని॥ సు॥ ౧౨॥

౬౧ వది — మంగళహారతి

శ్రీగురుండునువుండె సిద్ధమైయల్లపుడు కాగుగా బ్రిహ్మాండ భాం డములనూ। యోగంబు లిహపరాభోగంబులును లేక తాగనక కస లేక తలపరాక॥ జయాజయా మంగళం॥ ౧॥ పుట్టకను తానొకటి పుట్టిం చగారాక పుట్టినసృష్టికిబోధగాకా। రట్టురవ్వయులేక రాణించగారాక వట్టిదైవెల్గొందు వూహాలేకా ॥జ॥ ౨॥ వినక చూడక పలుక వివరింపు టెరుగకను చనరాకను యేకసరణినుండి। ఘనము నీచముగాక కదల కా మెదలకా తను బట్టబయలెకా తరలబోకా ॥జ॥ ౩॥ భోంచెయ్యక ను తృప్తిపొందకను క్షుత్తనక వాంఛలేమియులేక వొప్పియుండె। పంచ పంచక మవలభాసిల్లినదియేము సంచితాకారుఁడు సరవిలేక ॥జ॥ ౪॥ కలలేక జాగ్రత్తాకలుగకా సుషుప్తివలె అచలమైవుండి తెలియరాకా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధారుడెకాక సూచింపలేకానె॥ సూ॥ ౨॥ శత్రులున్నారాని సాధించు నెవరిని మిత్రులనుచు నెల్ల మెళుకువ గననేరి॥ సూ॥ ౩॥ పాత్రపాత్ర ములాగు పాపపుణ్యములన తత్రసాక్షిగములచె తలపోయ నెవరివా॥ సూ॥ ౪॥ చిత్రమయ్యె విత్తెచెట్టు విత్తెయుండె గోత్రనామము లాను కులములెక్కడవచ్చె॥ సూ॥ ౫॥ సూత్రధారుడు సృష్టిచూడ స్వప్న భ్రాంతి రాత్రిపగలనలేక రాణించునచలామె॥ సూ॥ ౬॥ క్షేత్రపాటి బండ్ల క్షీరసాగరచంద్రు గాత్రమేమిలేని కారాణుసుందరయ్యె॥ సూ॥ ౭॥ అత్రిగోత్రజు పరిచి అవనీసురుడు చన్న యత్రియాత్ర మనోయాం తేనని యశరీరె॥ సూ॥ ౮॥

౫౯ తత్వము.

ఇన్నివింతలు నేనచేసితి। యిన్నిశాస్త్రములేన జెప్పితి॥ యిన్ని వింతలుజేసి యిన్నిశాస్త్రాల్ చెప్పి యిన్ని అవుతారములు పన్నాగ మెత్తితి॥ జలధిలో చేపవలెవుండితి। తెలియ। మూలములేకనిండితి। జలధిచేపరీతి చెలగిమెలగుచుండి। కలకలలోకలగాంచి సృష్టించితి॥ యి॥ ౨॥ రాతిదేవునిజేసిపెట్టితి। ప్రీతితీర్థముసాగించితి। రాతిదేవు నిజేసి ప్రీతిజనములగూర్చి సాతతమునుతీర్థం సాగింపుచుండితి॥ యి॥ ౩॥ కట్టెను దైవమనుపించితి। అట్టిలోకులా రప్పించితి। కట్టెదైవముజేసి అట్టిలోకులదెచ్చి। వట్టిసకలోత్సవము వనగూర్చుచుండితి॥ యి॥ ౪॥ అన్నగోవిందప్పజేసితి ఆలుఅలివేల్మంగజేసితి। అన్నగోవిందప్ప నమరగనై తా వన్నెగ అలివేలుభార్యాను నేనైతి॥ యి॥ ౫॥ తన్నెతానెప్పుడు పొగడితి। తనయూడనంగూనిజేసితి। తన్నెతానెప్పుడు తలచిపొగడు చుండి తిన్నాగజిత్తాజుడన్నినేనైతిని॥ యి॥ ౬॥ నన్ను నేనే మెరుగకుండితి నాకు నేనే వచ్చివుండితి। నన్ను నేనెరుగాక నాకు నేనేవచ్చి యున్న యేమిలేక యున్నట్టువుండితి॥ యి॥ ౭॥ ధర పాటిబండ్లానకుండితి। పర గురుడు సుందయ్యనకుండితి। ధర పాటిబండ్ల సుందరరాముడనకుండి పరులు తెలియగ పరమపథము నేనైతి॥ యి॥ ౮॥ పరిచిచన్న శరీరిమర చితి। పరతత్వ మేనానిపలికితి। పరిచిచన్నశరీరి మరపొదవి భువిజనుల పరికించియును కారుపడ వేశినిల్పితి॥ యి॥ ౯॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౭౦ వ సువ్విపాట.

సువ్వీసువ్వాలలె॥ వింతవింతరూపములు వంతు కెక్కితా। వంత
సృష్టి వేరు లేక అమరినిండితి। బొంతకాకివక్కతీరు బొల్లిగద్దవక్కతీరు
బంతగొల్లపిట్ట నొక్కవిధము జేసితి॥ సు॥ ౧॥ పిల్లినొక్కతీరుజేసి
ఎల్లినొక్కతీరుజేసి నల్లంచి వక్కతీరు సమర జేసితి॥ సు॥ ౨॥ తేలు
నొక్కతీరు సాలీడునొక్కతీరుజేసి పాలనొక్కతీరుజేసి పరిణ
మించితి॥ సు॥౩॥ పామునొక్కతీరు నుష్ట్రమునొక్కతీరుజేసి చీమ
నొక్కతీరుజేసి చెలగుచుండితి॥ సు॥ ౪॥ వెలుగువక్కతీరు పెద్దపులియు
నొక్కతీరుజేసిపులుగునొక్కతీరు జేసిపొసగియుండితి॥ సు॥౫॥గుఱ్ఱమొక్క
తీరు జేసి యిఱ్ఱినొక్కతీరుజేసి గొఱ్ఱెనొక్కతీరుజేసి కూడివుండితి॥ సు॥
౬॥కోడినొక్కతీరుజేసికొంగనొక్కతీరుజేసితోడేటినొక్కతీరుజేసి తూగు
చుండితి॥ సు॥ ౭॥ పందినొక్కతీరుజేసి కుందేలునొక్కతీరుజేసి వుందుమె
నందు లోకముండ జేసితి॥ సు॥ ౮॥ పోతు పెంటిచేసిరతియు పూనిజేయు
చుండ జేసి యితరజాతితోడగూడి మెనయ జేసితి॥ సు॥ ౯॥ యిట్టినా
మహాత్తుమెవరు మెరుగకుండ వెలుగుచుండి పుట్టుచావులేనిదేమొ పట్ట
నుండితి॥ సు॥ ౧౦॥ అట్టె పాటిబిడ్డ వార్ధిపుట్టినట్టి సుందరార్యరట్టు
జేసె అచలమనుచు రాజునైనది॥ సు॥ ౧౧॥ గుట్టుగొప్పమేమిలేని గుణ
హీను పరిచిచన్న డుట్టిపడియె నేను యేమి వుండనైతిని॥ సు॥ ౧౨॥

౭౧ వది—మంగళహారతి

శ్రీగురుండునువుండె సిద్ధమైయుల్లపుడు బాగుగా బ్రహ్మాండ భాం
డములనూ। యోగంబు లిహపరాభోగంబులును లేక తాగనక కన
లేక తలపరాక॥ జయాజయా మంగళం॥ ౧॥ పుట్టకను తానొకటి పుట్టిం
పగారాక పుట్టినసృష్టికిబోధగాకా। రట్టురవ్వయు లేక రాణించగారాక
పట్టిదైవెల్గొందు వూహాలేకా ॥జ॥ ౨॥ వినక చూడక పలుక వివరింపు
మెరుగకను చనరాకను యేకసరణినుండి। ఘనము నీచముగాక కదల
కా మెదలకా తను బట్టబయలెకా తరలబోకా ॥జ॥ ౩॥ భోంచెయ్యక
ను తృప్తిపొందకను క్షుత్తనక వాంఛలేమియులేక వొప్పియుండె। పంచ
పంచక మవలభాసిల్లినదియేము సంచితాకారుడకు సరవిలేక ॥జ॥ ౪॥
కలలేక జాగ్రత్తాకలుగకా సూష్షుప్తివలె అచలమైవుండి తెలియరాకా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సలలితంబుగ చదివి చర్చింపుటయు లేక పొలియుకను సంపూర్ణముగను వుండె ॥జ॥ ౫॥ నిరుపద్రవంబయ్యు నిష్ప్రపంచంబయ్యు నిర్వికల్పంబయ్యు నిత్యమయ్యు । నిరభాసమునునయ్యు నిష్కళంకంబయ్యు నీరంజనమునునై నెరుక లేక ॥జ॥ ౬॥ అమలమై విమలమై అవ్యక్తమయ్యును భ్రమయేమియునుగాక భాషింపగా । తిమిరమును వెలుగనెటి తెరవు లేమియు లేక అమరి అరచేతుల సమతనుండె ॥జ॥ ౭॥ పర పాటిబండ్ల సుందర గూరుకరుణ తా నరసి కోనేటిపురి పరిచివంశ । కరుడు చన్నయయాఖ్య ధరమీద నెలకొనియు స్థిరమై ఖంవలె బరుననిపుడు॥ జయా జయా మంగళం నిత్య శుభమంగళం॥ ౮॥

౬౨ పది——మంగళహారతి

మంగాళమని పాడరె। సద్గురునాకు। మంగళమని పాడరె॥ మంగాళమసంగునాకు। నింగీ అతీతునాకు। అంగాంగరహితునాకు। పొంగూచు అశరీరులు ॥మం॥ ౧॥ నిరుపద్రవానునాకు। నిగమాగోచరమునాకు నిరమాయదహరమునకూ నెలతా లేమియు లేక ॥మం॥ ౨॥ చదువులేమెరుగాని । ముదము ఖేదము లేని । సదసత్తూగాని దానికి ముదిత లేమియు లేక ॥మం॥ ౩॥ నియమామేమియు లేని బయలులో బయలు నిర్బయలానె దానికి భామిను లేమి లేక ॥మం॥ ౪॥ మెరుకా మరుపులు రెండు మెరుగూటయును లేక మరి నిర్వికారమైన మగువ లేమియు లేక ॥మం॥ ౫॥ ప్రపంచమును లేక బలశీయు బట్టాబయలై రూపింప రూపు లేని రూపికి చేడెలు లేక॥ మం॥ ౬॥ పుట్టేగిట్టూట లేక పూర్ణమై వకతీరు ఘట్టిగ నెలకొన్న ఘనతాకు పరిణతులు లేక ॥మం॥ ౭॥ పాటిబండ్లానువంశ భాస్కరుసుందరగురుడే సూక్షైన అచలామనియు సుదతూ లేమియు లేక॥మం॥ ౮॥ తేటతెల్లమికోనేటీపురా పరిచి మేటి చన్నయ్యగూడి మెలతా లేమియు లేక॥ మంగాళమనరే ॥౯॥ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ పరిచి చన్నయ్యగారు చెప్పిన శతకములు

తత్వములు సంపూర్ణము.

శ్రీ అచల గురుపరబ్రహ్మార్పణమస్తు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీగురుభ్యోనమః

—♦ చల్లా సుబ్రహ్మణ్యముగారుచెప్పిన మేలుకొలుపులు ♦—

లేర శ్రీగురురాయా కారుణికోత్తమా మారాకపురి చన్న లేరా॥ ధారుణిశిష్యులకు దయచేసిబోధాను దారిదెల్పుదుగాని లేరా॥ ౧॥ తెల్ల వారవచ్చె తేటైనభావాము యెల్లవారికిదెల్ప లేరా॥ కలియుగమందున బడ తేరే మార్గముకనిపెట్టి చెప్పానులేరా॥ తె॥ ౨॥ వన్నెలయిమగల చిన్నాది చిదూపి యెన్నో వింతలు జేసెలేరా॥ సున్నాబెట్టిదాని యన్నా ములేకుండా వన్నెమీరుందువు లేరా॥ తె॥ 3॥ కలలోన కాంతాల పురుషూల కల్పించి యిలకార్యపడవేసి లేరా॥ తలిదండ్రులర్థాము తనయు లిహాపరమూను కులగోత్రములాయ లేరా॥ తె॥ ౪॥ బలదానముశీలా ములకె భవాబ్ధికి నిలిచెదేమియు లేదు లేరా॥ చలనాము లేనిది కలయాక యున్నాది సులభాసూచనకాయా లేరా॥ తె॥ ౫॥ తెలివితెల్లావారె లిమిలేములు లేక కలజాగ్రితగాక లేరా॥ అలశిఖ కర్పూరఅనలాము తెరవూన ఫలితమై వున్నాదిలేరా॥ తె॥ ౬॥ పరిపూర్ణభావాము పరిచి నినుజూడ పారాము లేకుండెలేరా॥ పరిచి చన్నయ్యగురుడశరీరి సర్వాత్మపరిపూర్ణుడవీవె లేరా॥ తె॥ ౭॥ చల్లాసుబ్రహ్మణ్యతోలుగాక పెర-బయలు నలవందుచున్నాడు లేరా॥ కలకల్లాయనిగన్న కలజాగ్రిత మీరి చలనాముగాకుండె లేరా॥ తెల్ల॥ ౮॥

—♦ ౨ వ మేలుకొలుపు ♦—

తెల్లవారవచ్చె కారణాగురురాయా తెలతెల్లవారెను లేరా॥ కల్ల గాదు నాదుబిందుకళ లమరె ఘనమూగవెగ్యాలలేరా॥ తె॥ ౧॥ ముగ్గురు ముగ్గురు ముగ్గురు సొబసిరి ముగ్గురిముఖమోడెలేరా॥ ముగ్గూ రుతలవంచి ముగ్గూరుతనుగాక ముగ్గురు తానయ్యె లేరా॥ తె॥ ౨॥ నా లూగువర్ణాల నాలాయములుమాని మూలకోనకునేగెలేరా॥ సాలా నైదువులుచలజంపి నొక్కటిమేక లీలతో నిలిచిందిలేరా॥ తె॥3॥ జాలూను షట్పాద జాతిపట్టుక అంగిమేలాగునదికోతిలేరా॥ ఆలోన అండాండజాలాములనుగోని తొలత నాడింపను లేరా॥ తె॥ ౪॥ అష్టలోకములూను అలగినారిటనేకు శిష్టాతోగనుగోనలేరా॥ అష్టమూర్తివగుచు నిష్టతో విహరించు సృష్టిదూరతదేవా॥ లేరా॥ తె॥ ౫॥ అవనివేంకటరుగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాకృతివెలసిన శివోహమనుబ్రహ్మశేరా॥ శివకారమగుపుడమి శ్రీ-
పరిచి చెన్నార్య నవలీలరచియించెలేరా॥ తె॥ ౬॥

౩వ మేలుకొలుపు

తెల్లవారా పొద్దుగూక జేసినాడే దేవుడా॥ యెల్లవారలభవము కోరకై యేర్పరచినాడే దేవుడా॥ యిల్లువాకిలి యాలుబిడ్డల యింపొదజేసెనె దేవుడా॥ మళ్ళిపోనిమదిస్పృజించియుమనుటకొల్పెనె దేవుడా॥ కులముగోత్రము బలముశీలము కుదురుపరచెనె దేవుడా॥ కలయుః గ్రిత సుషుప్తులేర్పడ తెలిపినొందిన దేవుడా॥ సూర్యచంద్రుల సురుచి రాంశులనూటిజూపిన దేవుడా॥ కార్యకారణకర్తయగుచును యార్యుడయ్యెనె దేవుడా॥ వ్యోమపంచక భ్రమనువిడిచిన వాప్పుచుండిన దేవుడా। నామరూపములన్నిటాను నటనచేసిన దేవుడా॥ యిన్నిటీని సున్న బెట్టి యున్నవాడే దేముడా। యెన్నరాకను చెన్నగురుడై యెరుక మీరిన దేవుడా। తక్రిసుబ్రహ్మణ్యవాక్కున తాండవించిన దేవుడా। తక్కువెక్కువలేక దిక్కుల పిక్కటిల్లెను దేవుడా॥ తెల్ల॥ ౭॥

సంపూర్ణము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. ~~5461~~ 7376

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Math Collection. Digitized by